ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 65, పేజీలు : 12 వెల : 6.50

పెగాసస్‌కు పోటీగా కాగ్నైట్ సాఫ్ట్‌వేర్!
9లో
14 విపక్షాల పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు


బుధవారం ఒంటిమిట్టలో వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణం దృశ్యం

## వైభవంగా సీతారామ కల్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పెద్దిరెడ్డి దంపతులు, మంత్రి కొట్టు సత్యనారాయణ

### భక్తజన సంద్రంగా మారిన ఒంటిమిట్ట

**ఒంటిమిట్ట ఏప్రిల్5 ప్రభాతవార్త:** సిరి కాల్యాణవపు బొట్టును బెట్టి మణిబాసికమును నుదుటను గట్టి పెళ్ళి కూతురై వెలసిన సీతమ్మ తల్లికి సంపంగి నూనె కురులను దువ్వి, సోంపుగా కస్తూరి నామము దిద్ది పెళ్లి కోడుకైన రామయ్య తండ్రికి వేద మంత్రాల సాక్షిగా మంగళవాయిద్యాలు, రామనామ సంకీర్త నల నడుమశోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణ చైత్ర మాస శుక్లపక్ష చతుర్ధశి బుధవారం రాత్రి 9.30 గంటలకు హస్తా నక్షత్ర యుక్త శుభలగ్నంలో దరశరధ మహారాజు తనయుడు శ్రీరామచంద్రమూర్తి జనకుని ముద్దుల తనయ నునుసిగ్గులమొలక సీతమ్మను పరిణయమాడాడు. కమనీయం, రమణీయమైన ఈ సుందర దృశ్యాన్ని తిలకించిన ఆశేష భక్తజనం భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ≫2

# బడుగు ప్రజల అభ్యున్నతే లక్ష్యం


బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ చిత్రటపం వద్ద నివాళుర్పిస్తున్న సిఎం జగన్ తదితరులు

## బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### సామాజిక సమానత్వమే జగ్జీవన్ ఆశయం

### జగ్జీవన్ 115వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కులకోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. ఆయన చేసిన పోరాటాలు, స్వాతంత్ర్యసమర యోధుడుగా, ఉపప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయక మన్నారు. ఆయన చూపిన బాటలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.
బుధవారం భారత దివంగత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన కార్యా లయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఘన నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు దేశ స్వాతంత్ర్యకోసం పోరాడుతునే మరో వైపు సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరు గని సమరం సాగించిన రాజకీయ.సామాజిక విప్లవయోధుడు జగ్జీవన్ రామ్ అని శ్లాఘించారు. వివక్షను ఎదుర్కొంటూ ఉప ప్రధాని స్థాయికి రావడం జగ్జీవన్ రామ్ అకుంఠితదీక్ష, పట్టుదల, క్రమశిక్షణ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత ఆయనదన్నారు.దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్టరూపంలో అమలు చేయడానికి జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎప్పటికి మరిచిపోలేనిదన్నారు. ≫2



## చినజీయర్‌కు పద్మభూషణ్ ప్రదానం

### కీరవాణికి పద్మశ్రీ

### కన్నుల పండువగా రెండో విడత 'పద్మ' పురస్కారాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని విభిన్న రంగాలకు చెందినప్రముఖులకు కేంద్రంప్రకటించిన పద్మ అవార్డులు ప్రధానోత్సవం రెండో విడత బుధవారం సందడిగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ అవార్డులు ప్రధానం చేసారు. ఈ ఏడాది మొత్తం 106 పద్మపురస్కారాలను ప్రకటించిన కేంద్రం గతనెల 22న తొలివిడతలో 50 మందికిపైగా పద్మ అవార్డులు ప్రధానం చేసింది. తాజాగా బుధవారం సాయంత్రం మిగిలిన అందరికీ పద్మవిభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందచేసి గౌరవించారు. తెలుగురాష్ట్రాలనుంచి త్రిదండి చినజీయక: స్వామి పద్మభూషణ్ అందుకోగా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ≫2

## సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో వినూత్న సంస్కరణలు

### రైతులకు ఉపకరించే రీతిలో సేవలు

### పిఏసిఎస్‌లో నాన్ క్రెడిట్ సేవలు అందుబాటులోకి

### రాష్ట్రంలోజిల్లా కేంద్ర సహకారబ్యాంకుల సమర్ధత పెరగాలి: సిఎం జగన్



**విజయవాడ.ఏప్రిల్5, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్మో హనరెడ్డి స్పష్టం చేసారు.గతంలో సహకారం సంఘాలు, బ్యాంకులు నష్టాలను ఎదుర్కొనే పరి స్థితికి రావడమే కాకుండా, కొన్ని జిల్లా సహకార బ్యాంకులు మూత పడే పరిస్థితికి చేరుకున్నాయి. గత నాలుగేళ్లకాలం సిఎం జగన్ తీసుకున్న చర్యలు కారణంగా పలు బ్యాంకులు క్రమంగా పూర్వస్థితికి చేరుకుంటున్నాయి. గ్రామీణ సహకార వ్యవస్థ బాగుంటే రైతుకు మరింత సంక్షేమం అందు బాటులో ఉంటుందని సిఎం జగన్ భావించారు. అందుకే గ్రామాల్లో వ్యవసాయ తరుణాల్లో పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని సహకార బ్యాంకులు రావాలనే దిశలో రావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమాచార,పౌర సంబం ధాల శాఖద్వారా లభించిన వివరాలను అనుస రించి సిఎం జగన్ అధికారులతో సహకార వ్యవస్థ పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పిఏసిఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నిర్వీర్యదశలో కడప, కర్నూలు, అనంత పురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్సులు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచా రాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగు తున్న కృషిని గురించి సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు.నష్టాల్లో ఉన్న సహకార సంఘాలు, బ్యాంకులకు పూర్వస్థితి రావాలన్నారు.
ప్రతి మండలానికి డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం ఉండాలన్నారు.ఈ దిశలో పురోగ తిని అధికారులు ఎప్పటికప్పుడు తనకు అందిం చాలన్నారు.సహకారబ్యాంకుల్లో తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరిగే పరిస్థితుల్లో మార్పులు ఎంత మేరకు తీసుకుని వచ్చింది రైతులకు వివరించాలన్నారు.. సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే కాకుండా అన్ని రకాల రుణాలతో పాటు వ్యవసాయంలో యంత్రపరికరాలకు రాయితీపై లోన్లు ఇస్తున్న విషయం తెలియాలన్నారు.సహకార బ్యాంకుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించు కోవడం అనే అంశంలో మార్పు రావాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,.

## వైఎస్సార్సీ నేతల బాహాబాహీ

### జాతీయ రహదారిపై రాస్తారోకో

### కన్నీరు పెట్టిన ఎంపిపి రత్నం

### వీసం వర్గీయులు... పోలీసు స్టేషన్ వద్ద బైఠాయింపు

**నక్కపల్లి (అనకాపల్లి), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** వేదికపై ప్రొటోకాల్ పాటించాలని ప్రొటోకాల్ లేనివారు వేదికపైకి ఎందుకని ప్రశ్నించడంతో ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరె క్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీ లకులు వీసం రామకృష్ణ వర్గీయులు సాక్షాత్తు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేదిక వద్ద ఒకరికి ఒకరు ఘర్షణకు పాల్పడిన సంఘటన. మండల కేంద్రమైన నక్కపల్లి ఎస్‌సి కాలనీ వద్ద ఉన్న డా.బాబూ జగజ్జీవన్ జయంతి సంద ర్భంగా సభను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు, వీసం, ఎంపిపి రత్నం, వైస్ ఎంపిపిలు వెలగా ఈశ్వం రావు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్ నేతల జయరత్న కుమారిలు హాజరయ్యారు. వీరిని వేదికపైకి పిలుస్తుండగా నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు క్రిందినే ఉన్న ఎంపిపి రత్నంను ప్రక్కకు నెట్టి ఎక్కుతుండగా ఒక్క సారిగా వేదికపై పరిస్థితి మారిపోయి వీసం వర్గీయులు, ఎమ్మెల్యే వర్గీయులు ఎమ్మెల్యే ఎదు టనే బాహాబాహీకి దిగారు.
పరిస్థితి శృతి మించడంతో ఎమ్మెల్యే బాబూ రావును పోలీసులు, పార్టీ కార్యకర్తలు బయటకు తీసుకువెళ్లారు. అంతే ఒక్కసారిగా ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ వైకాపా వీసం వర్గీయులు, దళిత సంఘాలు నినాదాలు చేస్తూ ఎంపిపి ఏనుగుపల్లి రత్నంపై దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకో వాలంటూ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ సమ ≫2


బుధవారం విశాఖలో జరిగిన టిడిపి జోన్-1 సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

## వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం

### విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తాం

### ఎమ్మెల్సీ గెలుపుతో పార్టీకి పెద్ద జోష్: చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయేనని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది శాంపల్ గెలుపు మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పెద్ద విజయం ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొ న్నారు. విశాఖలో జరిగిన టిడిపి పార్టీ జోన్-1 సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 రోజుల ముందు ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించినా ప్రజలు మద్దతు పలికి గెలిపించారని, ఒక గెలుపు విజయం ఇస్తుంది. ఒక గెలుపు కుంగదీస్తుందని, ఎమ్మెల్సీ గెలుపు పార్టీకి పెద్దజోష్‌నిచ్చిందన్నారు. వైఎస్సార్సీ అంటున్నట్టు వైనాట్-175 కాదు, ఇప్పుడు చెపుతున్నా వై నాట్ పులివెందుల ఎప్పుడు కూడా మనిషి అనేవాడు భూమిమీద నడవాలి కానీ, జగన్ ఆకాశంలో నడిచాడు. నాకు అడ్డం లేదు అనుకు న్నాడు. అడ్డదారులు తొక్కాడని కాని బొక్క బోర్ల పడ్డాడు అని ఎద్దేవాచేశారు.

## తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్ అరెస్టు

### టెన్త్ ప్రశ్నపత్రాల ఔట్ వ్యవహారం

**ప్రభాతవార్త, న్యూస్ నెట్‌వర్క్:** పదో తరగతి పరీక్షల హిందీ ప్రశ్నాపత్రం మంగళవారం లీకైన వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బిజెపి తెలంగాణ చీఫ్ బండి సంజయ్‌కు సంబంధాలు ఉన్నాయని పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ కేసులో ప్రధాన నిందితునిగా బండి సంజయ్‌ను చేర్చిన పోలీసులు మంగళవారం రాత్రి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనుచరుల ఆందోళనల నడుమ సంజయ్‌ను యాదాద్రి జిల్లా బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ పోలీసులు ఆయనపై సెక్షన్ 120, సెక్షన్ 420, సెక్షన్ 447,సెక్షన్ 505 1 బి,సెక్షన్ - 4, సెక్షన్ 6, ఐటీ యాక్ట్ 66 డి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తర్వాత కోర్టులో హాజరు పర్చడానికి రూపొందించిన రిమాండ్ రిపోర్టులో సెక్షన్ 120ని కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ నివాసంలో బండి సంజయ్ అరెస్టు నుండి హన్మకొండలో రిమాండ్ వరకు అడుగడుగునా బిజెపి శ్రేణులు భారీ స్థాయిలో ఆందోళనలకు దిగడంతో బుధవారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా బొమ్మల రామారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, నాంపల్లిలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. బండి సంజయ్‌కు కోర్టులో హాజరుపర్చడానికి ముందు ఆయనకు పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం పేపర్లతో వాహనాల అద్దాలను మూసి బండి సంజయ్‌ను ఆ వాహనాలలో హన్మకొండలోని మెజిస్ట్రేట్ ఇంటికి తరలించారు. మెజిస్ట్రేట్ ఎదుట సంజయ్‌ను పోలీసులు ప్రవేశపెట్టగా ఈ నెల 19వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. తర్వాత బండి సంజయ్‌ను గట్టి భద్రతమధ్య కరీంనగర్ జైలుకు తరలించారు.

## పిఆర్సీ పేస్కేళ్లు బయటపెట్టాలి

- పెండింగ్ డిఎలు, పిఆర్‌సి అరియర్స్ విడుదల చేయాలి
- ఈ నెల 29 వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు
- ఎపిజెఎసి అమరావతి నాయకులు బొప్పరాజు, పలిశెట్టి

**సచివాలయం. ఏప్రిల్ 5. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారంకోసం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్న ఎపి జెఎసి అమరావతి నాయకత్వానికి ఉద్యోగులందరి మద్దతు ఉందని ఎపిజెఎసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. నాడు జీతం పెరిగితేనే సంతోష పడే వాళ్లం.. నేడు జీతం పడితే సంతోషించే స్థాయికి వచ్చాం..ఇది చాలా బాదాకరమన్నారు. బుదవారం విజయవాడ రెవిన్యూభవన్‌లో ఎపిజెఎసి అమరాతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు 1వ తేదిన జీతాలు, పెన్షన్లు చెల్లించాలి, 11వ పిఆర్‌సి ప్రతిపాదించిన పే స్కేల్స్ బయటపెట్టాలి, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎల అరియర్స్ చెల్లించాలి, 12వ పే రివిజన్ కమిషన్‌ను వెంటనే నియమించాలి, పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డిఎలను వెంటనే విడుదల చెయ్యాలి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్ని కొనసాగించాలి, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయ్యాలి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలి, ఈహెచ్ఎస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు జరపాలి, కొత్త జిల్లాల కేంద్రాలన్నిటిలోను 16 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వా లన్నారు. వీటితో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని సిఎస్‌కిఇచ్చిన 50పేజీల మెమోరాండంలోఉన్న డిమాండ్‌లను తక్షణమే ≫2


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

## 7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

**విజయనగరం, ఏప్రిల్5 (ప్రభాతవార్త) :** ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ నాలుగేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన ≫2



సీతారామ కళ్యాణానికి పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న మంత్రి పెద్దిరెడ్డి దంపతులు. చిత్రంలో మంత్రి కొట్టు సత్యనారాయణ, వైవి సుబ్బారెడ్డి దంపతులు

# వైభవంగా సీతారామ కళ్యాణం

లోక కళ్యాణార్థం జగమేలే కైవల్యధాముని జగత్ కళ్యాణం ఆంధ్రా అయోధ్య ఒంటిమిట్ట రామయ్య దివ్యక్షేత్రంలో తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. కోదండరామయ్య సీతమ్మ వారిని వరియమాడిన వేళ శిల్పకళ శోభితమైన కళ్యాణ మండపం వైకుంఠాన్ని తలపించింది.ఒంటిమిట్ట కోదండరాముని కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు మరియు డిప్యూటీ సి.ఎం. దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సంప్రదాయం ప్రకారం స్వామి వారికి సమర్పిస్తారు. ఒంటిమిట్టలోని కళ్యాణ వేదిక ప్రాంగణం వద్ద బుధవారం రాత్రి 7 గంటలకు సీతారామచంద్రులకు నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయం బద్ధంగా సాగింది. తొలుత శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులను నూతన పట్టు వస్త్రాలు తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించిన బంగారు కిరీటాలు, ఆభరణాలు వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరణలు చేశారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిపై కొలువు దీర్చి ప్రధాన ఆలయం నుంచి మంగళవాయిద్యాల మధ్య భక్తుల జయజయ ధ్వానాలతో శోభాయాత్రగా బయలు దేరి శిల్ప కళ శోభితమైన కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు.వేదికపైన రజిత సింహాసనంపై కళ్యాణ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు సంప్రోక్షణ జరిపి ఎలాంటి విఘ్నాలు తలెత్తకుండా విశ్వక్సేన పూజ నిర్వహించారు. కర్మఋత్వ పుణ్యాహవాచనం ఆనేమంత్రంతో మంటప శుద్ధి జరిపి కళ్యాణ తంతుకు శ్రీకారం చుట్టారు. ముంజినకే ప్రథమం అనే మంత్రం జపిస్తే వేద పండితులు స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణాలు జరిపించారు. మెక్షాబంధనం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణం చేశారు. అనంతరం ఆశీర్వచనం పాదా ప్రక్షలను పుష్పోదకస్నానం నిర్వహించి వరపూజచేశారు. ఈ సమయంలో టిటిడికి చెందినప్రముఖ సంస్కృత పండితులు కోదండరామాలయ విశిష్టత వైకుంఠరాముని ప్రాశస్త్యం సీతారామకళ్యాణ వైభోగాలను వ్యాఖ్యాన రూపంలో భక్తులకు వివరించారు.బంగారు ఆభరణాలను సీతారాములకు అలంకరించి నకలోపచారాలు చేశారు.మధుపర్కోపానం అనంతరం పెరుగు తేనే, కలిపిన మిశ్రమాన్ని స్వామివారికి నివేదించారు అనుసిగ్గల మొలక అయిన సీతమ్మ నొసటన కళ్యాణ బొట్టును బుగ్గన కాంతింటిప్ప చుక్క పెట్టులను రాష్ట్ర ప్రభుత్వం తరుపున తరుపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు మరియు డిప్యూటీ సి.ఎం. దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ సమర్పించిన పట్టు వస్త్రాలు ధరించి పెళ్లి కూతురుగా ముస్తాబైంది. ఆమెకు ఏమాత్రం తీసిపోని విధంగా పాలించే రామయ్య కూడా ఆదే రీతిలో సర్వాభరణ భూషితుడై సీతమ్మ ఎదుట కూర్చున్నారు.మంగళవాయిద్యాలు వేదపండితుల చతుర్వేద మంత్రోచ్ఛారణ భక్తుల జయజయధ్వానాల మధ్య శుభముహుర్తం ఆభిజిత్ లగ్నము ప్రవేశించగానే సీతరాముల శిరస్సులపై జిలకరా బెల్లం విశ్రమాన్ని ఉంచారు. ఆనంతరం గౌరీదేవి,సరస్వతి, మహాలక్ష్మి అమ్మవార్లను ఆవాహన చేసి సకల మంగళాలకు ఆలవాలమైన మంగళసూత్రానికి పూజ చేశారు. ప్రదాన అర్చకుల వీణరాఘవాచార్యులు ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర వేద పండితులు మంగళ సూత్రిని భక్తులకు చూపించి సాక్షాత్తు లక్ష్మీనారాయణుడైన శ్రీరామచంద్రమూర్తి చేత శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి సీతామహాదేవికి శాస్త్రోక్తంగా మంగళ సూత్రదారణ నిర్వహించారు.

# బడుగు ప్రజల అభ్యున్నతే లక్ష్యం

బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి ముందుకు అడుగులు వేస్తోందన్నారు. దళిత,బహుజనవర్గాల కోసం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేకంగా కమీషన్లు ఏర్పాటు చేసిందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ వ్యవస్థలో పునర్విభజనను తీసుకుని వచ్చిందన్నారు. మాల,మాదిగ,రెల్లి ఇతర ఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటుగా ఆయా కార్పోరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు.56 బిసి కార్పోరేషన్లు బిసి సామాజిక వర్గాల వారిగా ఏర్పాటు చేసిందన్నారు..తద్వారా 132 వరకు ఉన్న బిసి సామాజిక వర్గాల ప్రయోజనానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో వారికి అత్యధిక ప్రాధాన్యతను కల్పించడంతో పాటుగా, స్థానిక సంస్థల్లోను పూర్తి స్థాయి ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.ఈ సామాజికవర్గాలు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు వీలుగా జగనన్న చేయూత,ఆసరా.జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. విద్యా,ఉపాధి రంగాల్లో పూర్తిస్థాయి ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు.నివేశన స్థలాల కేటాయింపు,ఇళ్ళ నిర్మాణంలో అత్యధిక ప్రాధాన్యతను కల్పించినట్లు వివరించారు.తమ ప్రభుత్వం బడుగు వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు.బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం కావాలన్నారు. బాబు జగ్జీవన్ స్ఫూర్తిని తీసుకుని అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగిందన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు. అందరికి మంచి చేసామన్నారు. విలువలు, విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు.లంచాలకు,అవినీతికి తావులేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతందన్నారు, నిన్నటి కంటే నేడు,నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు.డిబిటి ద్వారా రూ.రెండుకోట్లుకు పైగా లబ్దిదారులకు అందించామన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిమండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు.పేద విద్యార్థుల ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు జగనన్న విదేశీవిద్యాదీవెనలో ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నామన్నారు,తాజా ఆర్థిక ప్రణాళికలో షెడ్యూల్ కులాల కాంపోనెంట్ కోసం రూ.20,005కోట్లు, షెడ్యూల్ తెగల కంపోనెంట్ కోసం రూ.6,929 కోట్లు, వెనుబడిన తరగతుల కాంపోనెంట్ కోసం రూ.38,605 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం రూ.4,202 కోట్లు కేటాయించామన్నారు. పేదలందరికి ఇళ్ల కోసం 5,600 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించామన్నారు. గడప,గడపు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు. చేసాం కాబట్టి చెప్పగలుగుతున్నాం,ఇంకా చేయాల్సిన,కావాల్సినవి అడుగుతున్నామన్నారు.బాబు జగ్జీవన్‌రామ్ వంటి దళిత.సకల జన సంక్షేమాభిలాషుల ఆశయాలకనుగుణంగా పేదరికాన్ని అదుపు చేసే దిశలో తమ పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మేరుగ నాగార్జున, శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, బాపట్ల ఎంపి నందిగం సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు'

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. ప్రజలకు ఇంకేమైనా అవసరాలను తీర్చాల్సి ఉందా? అన్న విషయాలను కూడా గుర్తిస్తామని తెలిపారు.

బుధవారం విజయనగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ 14 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ తరఫున నియమతులైన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇందులో భాగస్వామ్యమవుతారని వివరించారు. గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ఇతర కనీస అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాల కోసం కొంత మొత్తాన్ని వెచ్చిస్తుందని చెప్పారు. ఆనాడు దివంగత వైఎస్, చంద్రబాబు హయంలోనూ ఇవి జరిగాయని, జగన్ ప్రభుత్వం ఒక్కటే కొత్తగా పెట్టినదేమీ కాదని తెలిపారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే లబ్ధిని అందజేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వంపై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రం దివాలా తీస్తోందని, శ్రీలంక మాదిరి అయిపోతుందని వారి అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేస్తూ, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, లంచగొండి తనాన్ని అదుపు చేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని.. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని చెప్పారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:05/04/23

| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 345270 | 1st Prize Rs.100000/- 247285 |
| 2nd Prize Rs.7000/- 16986 | 2nd Prize Rs.7000/- 40246 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08259 25315 31145 44062 46674 | 01285 08831 22835 32497 43741 |
| 49678 61723 81669 91186 92347 | 46443 51783 86766 91714 99909 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1765 4269 5925 5949 6675 6957 7145 | 0229 1576 2217 4430 4785 5649 5816 |
| 7446 9651 9878 | 6564 8040 8832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0066 0486 3961 4602 5125 5543 7205 | 0198 2555 3435 3780 4802 5216 5294 |
| 7428 7836 8638 | 5589 9185 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 2305 4021 5233 7644 8447 9347 | 0139 1448 2716 4509 5789 7811 9115 |
| 0034 2383 4057 5234 7649 8455 9417 | 0215 1577 2734 4568 5970 7828 9163 |
| 0198 2408 4140 5321 7721 8480 9496 | 0237 1651 2973 4760 6008 8004 9295 |
| 0290 2590 4204 5389 7727 8546 9540 | 0482 1659 3151 4939 6021 8012 9324 |
| 0708 2602 4363 5493 7737 8579 9630 | 0524 1679 3211 4976 6173 8220 9374 |
| 0753 2867 4394 5728 7745 8739 9642 | 0577 1688 3239 5184 6289 8502 9456 |
| 0763 2875 4417 5867 7754 8823 9825 | 0678 1716 3528 5275 6393 8564 9538 |
| 0785 2883 4530 5882 8000 8846 9830 | 0814 2055 3568 5285 6532 8577 9582 |
| 1065 2898 4663 5911 8219 8889 9854 | 0830 2136 3669 5425 6863 8599 9887 |
| 1601 2979 4784 6910 8245 8928 9976 | 0919 2181 3810 5481 6963 8614 9955 |
| 1607 3308 4804 6966 8268 8961 | 0972 2311 3947 5604 7042 8651 |
| 1868 3388 4857 7012 8269 9025 | 1057 2363 4037 5611 7095 8674 |
| 2033 3404 5072 7094 8272 9099 | 1064 2495 4372 5631 7208 8753 |
| 2236 3512 5147 7098 8345 9228 | 1221 2496 4382 5689 7268 8780 |
| 2299 3795 5196 7408 8400 9343 | 1330 2708 4405 5725 7573 8970 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:05/04/23

| DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 699827 | 1st Prize Rs.100000/- 968732 |
| 2nd Prize Rs.7000/- 55456 | 2nd Prize Rs.7000/- 25617 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03492 19240 32520 65265 65348 | 06425 07406 12450 18841 25616 |
| 67913 75510 79909 82717 88368 | 45418 55745 74773 86544 99854 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1336 1936 2316 3042 3151 5794 6665 | 1426 1517 3834 5220 5664 5691 6096 |
| 7193 7530 7548 | 6763 7130 9711 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0014 0316 1406 4000 5947 6175 6184 | 0184 0355 0684 2771 4110 6099 6819 |
| 7800 9163 9676 | 8488 8557 9262 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0144 1665 3466 4619 6366 7769 9147 | 0071 2549 3847 4955 6250 7440 9094 |
| 0300 1671 3486 4690 6381 7959 9221 | 0170 2622 3865 4963 6291 7466 9196 |
| 0448 1754 3541 4949 6516 7991 9352 | 0191 2642 3956 5093 6323 7714 9239 |
| 0491 1946 3706 4980 6522 8034 9363 | 0203 2736 3959 5264 6405 7886 9252 |
| 0721 1956 3758 5292 6826 8073 9401 | 0260 2875 4010 5525 6444 8027 9402 |
| 0738 2194 3797 5493 6992 8205 9484 | 0410 2975 4207 5699 6522 8317 9492 |
| 0931 2333 3862 5627 7012 8302 9617 | 0770 3021 4260 5703 6577 8329 9755 |
| 0999 2371 3951 5687 7102 8551 9651 | 0860 3099 4271 5712 6610 8373 9756 |
| 1051 2393 3982 5753 7120 8634 9790 | 1050 3163 4303 5787 6834 8443 9894 |
| 1056 2557 4185 5903 7225 8738 9834 | 1341 3271 4410 5820 6922 8550 9937 |
| 1075 2794 4189 5909 7287 8818 | 1746 3326 4469 5830 7013 8611 |
| 1115 2842 4255 5987 7440 8882 | 2162 3359 4495 5942 7085 8850 |
| 1153 3167 4344 6176 7625 9049 | 2333 3423 4544 6078 7091 8877 |
| 1155 3253 4399 6201 7634 9112 | 2360 3532 4663 6146 7400 8979 |
| 1621 3438 4453 6358 7739 9145 | 2468 3710 4916 6237 7426 8982 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:05/04/23

| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.100000/- 176194 | 1st Prize Rs.50000/- 432363 |
| 2nd Prize Rs.7000/- 58507 | 2nd Prize Rs.7000/- 41745 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06936 10966 12860 23930 26596 | 03552 24949 31856 35180 53351 |
| 28905 38854 42385 47068 93633 | 57373 57862 63477 66728 82172 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0172 1063 2673 3375 5318 5511 5864 | 0399 2328 3254 5085 6862 6940 6947 |
| 7299 8187 8386 | 6994 8855 9501 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0288 0386 1820 2671 2703 3940 5537 | 0488 1548 1576 1911 2927 4576 4612 |
| 6337 8070 8502 | 5458 6003 6492 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1612 3527 4625 6115 7955 9139 | 0088 1624 3114 4810 6266 7265 8982 |
| 0078 1629 3572 4672 6173 8018 9169 | 0230 1737 3196 4851 6293 7494 9057 |
| 0111 1744 3609 4736 6215 8135 9224 | 0331 1782 3566 4889 6375 7636 9102 |
| 0230 1914 3771 4796 6447 8188 9284 | 0396 1912 4005 5023 6403 7921 9165 |
| 0311 1952 3864 4823 6469 8216 9496 | 0497 1949 4015 5054 6476 8025 9222 |
| 0365 2066 3879 5114 6518 8381 9777 | 0756 1986 4096 5066 6576 8058 9272 |
| 0402 2135 3991 5279 6695 8385 9778 | 0854 2037 4254 5097 6641 8080 9496 |
| 0713 2423 4048 5295 6727 8391 9834 | 0883 2449 4274 5147 6727 8150 9671 |
| 0984 2727 4134 5378 6946 8494 9967 | 1040 2527 4306 5201 6734 8192 9792 |
| 1019 2728 4215 5410 6970 8506 9999 | 1213 2567 4369 5480 6826 8239 9871 |
| 1165 2769 4241 5621 7129 8653 | 1214 2583 4426 5532 7050 8343 |
| 1278 2789 4324 5643 7208 8656 | 1349 2802 4460 5557 7110 8493 |
| 1395 2948 4438 5676 7393 8707 | 1358 2854 4610 5662 7231 8495 |
| 1421 3136 4526 5760 7407 8892 | 1367 3038 4700 5969 7240 8759 |
| 1563 3229 4567 5826 7799 9029 | 1544 3075 4792 6019 7241 8943 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:05/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 783871 | 1st Prize Rs.50000/- 136949 |
| 2nd Prize Rs.7000/- 94944 | 2nd Prize Rs.7000/- 90224 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02855 11211 13181 25957 26037 | 05329 10894 12369 43661 44597 |
| 28014 34725 53397 75523 97399 | 56128 58154 60499 71306 94174 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1542 2024 2248 2463 3390 3907 5448 | 1240 1573 1953 2754 4513 5561 6526 |
| 7217 7959 8680 | 6755 8535 9964 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0813 0887 1004 1527 1572 1628 2661 | 0726 1178 1429 3098 3359 3424 6338 |
| 3519 6747 7371 | 6416 6475 7325 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1501 2897 5134 6077 7913 9244 | 0124 2284 3799 5492 6451 8128 8976 |
| 0274 1591 2946 5169 6367 8024 9300 | 0748 2348 3953 5505 6748 8169 9115 |
| 0416 1699 3148 5171 6412 8128 9396 | 0780 2470 3969 5560 6764 8241 9333 |
| 0464 1703 3297 5191 6446 8174 9447 | 1098 2480 3999 5573 6913 8257 9335 |
| 0534 1738 3454 5281 6456 8221 9534 | 1108 2521 4070 5668 7011 8308 9555 |
| 0582 1944 3574 5330 6660 8267 9626 | 1181 2565 4285 5780 7053 8342 9609 |
| 0632 2140 3913 5372 6866 8273 9763 | 1308 2983 4296 5887 7093 8527 9640 |
| 0634 2195 4052 5643 6906 8352 9791 | 1335 3065 4773 5954 7279 8570 9758 |
| 0651 2401 4194 5690 7052 8459 9827 | 1599 3143 4872 6210 7365 8587 9821 |
| 0657 2455 4427 5738 7223 8552 9870 | 1677 3167 5056 6241 7385 8670 9969 |
| 0820 2499 4614 5771 7443 8682 | 1793 3281 5069 6292 7747 8737 |
| 0910 2526 4840 5960 7503 8697 | 1818 3441 5146 6306 7831 8765 |
| 1178 2602 4847 5982 7557 8775 | 1884 3604 5229 6368 7870 8771 |
| 1349 2838 4864 6006 7758 8896 | 1980 3617 5303 6393 7903 8819 |
| 1390 2889 4870 6066 7891 9084 | 2115 3788 5469 6429 8049 8948 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:05/04/23

| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.50000/- 329834 | 1st Prize Rs.50000/- 562543 |
| 2nd Prize Rs.7000/- 49221 | 2nd Prize Rs.7000/- 63927 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15616 16617 28245 53219 54166 | 10464 13908 24451 24869 49605 |
| 57279 59421 76202 76313 93998 | 75267 76755 79456 94373 99790 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0116 0755 1373 1770 1837 4835 6083 | 1351 1529 3148 5882 6207 6709 6894 |
| 8196 8994 9429 | 7613 7820 8446 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0300 0343 0498 0794 1081 4808 5488 | 1924 2463 3289 3457 5347 5950 7010 |
| 5795 8203 8297 | 7497 8117 9188 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1781 3455 4464 6182 7226 8849 | 0046 1166 2226 3804 5658 6918 8966 |
| 0113 2010 3477 4540 6609 7257 9188 | 0060 1230 2376 3837 5681 6987 8969 |
| 0151 2165 3550 4747 6724 7540 9218 | 0356 1315 2788 4062 5782 7245 9051 |
| 0252 2201 3621 4759 6792 7549 9328 | 0465 1330 2875 4122 5871 7300 9061 |
| 0280 2303 3652 4767 6826 7754 9362 | 0525 1398 3004 4141 5916 7363 9162 |
| 0289 2327 3686 5065 6842 7909 9424 | 0574 1408 3051 4376 5960 7489 9343 |
| 0565 2462 3729 5249 6845 7935 9538 | 0604 1633 3237 4647 5969 7631 9347 |
| 0593 2492 3758 5574 6893 7936 9677 | 0652 1728 3309 4673 6103 7678 9530 |
| 0611 2576 3825 5637 6948 8135 9689 | 0733 1786 3314 4844 6262 8141 9686 |
| 0705 2582 4007 5658 6967 8165 9810 | 0836 1837 3468 5011 6270 8280 9785 |
| 0773 2619 4097 5680 7005 8214 | 0840 1904 3551 5037 6420 8291 |
| 0866 2693 4107 5790 7029 8314 | 0881 1967 3580 5039 6610 8348 |
| 0990 2942 4223 5797 7035 8405 | 0883 1997 3610 5263 6648 8410 |
| 1583 3007 4325 6075 7056 8778 | 0928 2022 3618 5365 6699 8463 |
| 1635 3010 4442 6089 7193 8842 | 0982 2170 3635 5595 6795 8722 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:05/04/23

| SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 468865 | 1st Prize Rs.50000/- 891872 |
| 2nd Prize Rs.7000/- 81398 | 2nd Prize Rs.7000/- 12525 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18566 24945 38540 46842 58893 | 14894 24832 36589 43686 49845 |
| 68523 73869 74517 84639 91736 | 51275 68453 74693 84860 93585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0474 1222 1496 2348 3179 5158 6886 | 1773 2342 3218 4338 5327 5871 7279 |
| 7335 7950 9918 | 8838 9102 9693 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0076 0151 0365 1925 3681 4679 5047 | 0639 1186 1533 2046 3706 5120 5632 |
| 5535 6437 7729 | 6360 6474 6703 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0411 2095 4629 5658 6688 7820 8780 | 0002 1532 2592 4571 6467 8163 9467 |
| 0464 2332 4727 5676 6765 7825 8819 | 0075 1568 2618 4713 6564 8165 9553 |
| 0526 2393 4858 5755 6993 7965 8884 | 0231 1729 2899 4818 6632 8170 9655 |
| 0529 2403 4863 5995 7002 8010 8920 | 0375 1741 3002 5101 6668 8197 9761 |
| 1052 2728 4909 6067 7022 8074 9187 | 0560 1823 3088 5286 6702 8262 9820 |
| 1068 2762 5042 6088 7160 8085 9312 | 0617 1859 3140 5296 6757 8525 9862 |
| 1371 2764 5061 6094 7204 8142 9356 | 0807 1929 3293 5360 6951 8851 9903 |
| 1417 2765 5089 6095 7251 8290 9468 | 0814 1948 3581 5508 7336 8858 9916 |
| 1447 2828 5222 6309 7280 8435 9775 | 0835 1991 3647 5545 7348 9062 9970 |
| 1677 3202 5310 6310 7371 8565 9807 | 1027 2019 3791 5574 7365 9119 9982 |
| 1708 3644 5338 6438 7455 8571 | 1137 2028 3898 5576 7377 9124 |
| 1944 3922 5391 6516 7475 8581 | 1237 2430 3904 5832 7680 9133 |
| 1950 4106 5519 6553 7605 8585 | 1290 2477 4045 5847 7972 9174 |
| 1997 4265 5614 6559 7667 8636 | 1386 2488 4510 6193 8052 9306 |
| 2056 4320 5638 6608 7694 8672 | 1395 2507 4539 6446 8091 9396 |

# పిఆర్సీ పేస్కేళ్లు బయటపెట్టాలి

పరిష్కారించాలని కోరారు.

**భవిష్యత్ కార్యాచరణ షెడ్యూల్ విడుదల:**

ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్లనే ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ నెల 29 వరకు దశల వారిగా ఆందోళన, నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాలను కొనసాగించడం, ఈ నెల 8న నల్ల కండువాలు ధరించి ముఖ్యమైన కూడళ్లలో ఉద్యోగుల డిమాండ్‌లతో కూడిన పోస్టర్లు విడుదల చేయుట, 10న ఉద్యోగుల డిమాండ్‌లను సమర్థిస్తూ, నల్ల మాస్కులు దరించి గ్రీవెన్స్ (స్పందన) రోజున జిల్లా కలెక్టర్‌కు అన్ని జిల్లాలో మెమోరాండం సమర్పిస్తాం, 11న ఒక్క రోజు సెల్ ఫోన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టడం, 12న 26 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ధర్నా చేయడం, 15న మరణించిన మరియు పదవీ విరమణ చేసిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల ఇళ్లను సందర్శించడం, 18న అన్ని డిపార్టుమెంట్‌లో సిపిఎస్ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా, 20న ఉద్యోగుల జీతాలు 1నరానందున నిరసనగా ఈఎంఐల చెల్లింపులపై ఒత్తిడి తేవద్దని, పెనాల్టీలు వేయవద్దని బ్యాంకుల సందర్శన, 25న జిల్లాల కలెక్టరేట్ వద్ద కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై దర్నాలు, 27న పదవీ విరమణ చేసిన వారికి సకాలంలో పెన్షన్లు రాని రిటైర్డు ఉద్యోగుల ఇళ్లను సందర్శించడం, 29న కలెక్టరేట్ వద్ద గ్రామవార్డు సచివాలయ సిబ్బంది ఉద్యోగుల సమస్యలపై ధర్నాలు చేపడతామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్ప ్రరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఈ సమావేశంలో సంఘనాయకులు టి.వి.ఫణిపేర్రాజు, వి.వి.మురళీకృష్ణం నాయుడు, యస్.కృష్ణమోహన్, ఆర్.వసంతరాయులు, బి.కిషోర్ కుమార్, యస్.మల్లేశ్వరరావు, జి.శివా రెడ్డి, కె.పి.చంద్రశేఖర్, జి.సులోచనమ్మ, యస్.శ్రీనివాసరావు, ఏ.సాంబశివరావు, ఏ.ఆర్లయ్య, జి.జ్యోతి పాటు ఇతర రాష్ట్ర కమిటినాయకులు, 26 జిల్లాల ఛైర్మన్లు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ ప్రదానం

పద్మశ్రీ పురస్కారం రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. దివంగతనేత ములాయంసింగ్‌యాదవ్‌కు కేంద్రంప్రకటించిన పద్మశిభూషణ్‌ను ఆయన తనయుడు యూపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ అందుకున్నారు. అలాగే ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధామూర్తి పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. వీరితోపాటు మిగతాప్రముఖులు పద్మపురస్కారాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్, ప్రధానిమోడీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి జైశంకర్ పలువురు మంత్రులు పాల్గొన్నారు. మొత్తం 106 పద్మపురస్కారాలు ప్రకటించగా వారిలో ఆరుగరికి పద్మశిభూషణ్, తొమ్మిది మందికి పద్మభూషన్, 91 మందికి పద్మశ్రీలు దక్కాయి. ఈ సారి తెలుగురాష్ట్రాలకు ప్రాధాన్యం లభించింది. రెండురాష్ట్రాలకు కలిపి మొత్తం 12 పద్మ అవార్డులు వరించాయి. ఆధ్యాత్మికరంగంనుంచి చినజీయర్‌స్వామి, కమలేష్ డిపటేల్‌ను పద్మభూషణ్ అవార్డులు వరించగా ఎంఎంకీరణవాణి సహా ఏపిలో ఏడుగురికి, తెలంగాణలో ముగ్గురికి పద్మశ్రీ అవార్డులు వచ్చాయి. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి కీరవాణి, రాజమౌళి కుటుంబసభ్యులతోకలిసి హాజరయ్యారు.



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# బాబూ జగ్జీవన్‌రామ్‌కు గవర్నర్ ఘన నివాళి

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** బాబూ జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని పురస్కరించుకుని బుధవారం రాజ్‌భవన్ దర్బార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ మాననీయ జస్టిస్ అబ్దుల్ నజీర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప జాతీయభావాలు కలిగిన నాయకుడని కొనియాడారు.

స్వాతంత్ర్య సమరయోధుని గానే కాక సామాజిక న్యాయ పోరాట యోధునిగా అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ అద్భుతమైన పార్లమెంటేరియన్ అని, దేశ రాజకీయాల్లో అర్ధ శతాబ్దానికి పైగా పని చేశారని, ముప్పై ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిబద్ధత, అంకితభావంతో పనిచేసిన నిజమైన ప్రజాస్వామ్య వాది అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బాబూ జగ్జీవన్‌రామ్ చురుకైన పాత్ర పోషించారని, మహాత్మాగాంధీజీ స్ఫూర్తితో శాసనోల్లంఘన ఉద్యమం, సత్యాగ్రహంలో పాల్గొన్నారని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

# బాహా బాహీ

యంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలిసిన వెంటనే సిఐలు నారాయణరావు, అప్పలరాజు, ఎస్ఐలు ప్రసాదు, జి.శిరీష, నర్సింగరావు, జోగారావులు చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారిని నిలుపుదల చేశారు. ఎంపిపి రత్నంపైన, మా నాయకులపై అమానుషంగా వ్యవహరించిన వారిపైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని, డిమాండ్ చేస్తూ ఎంపిపి రత్నం, వీసం రామకృష్ణ, వీసం నానీజీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీగా స్టేషన్‌కు వెళ్లి అక్కడ బైఠాయించారు. ముందుగా వేదిక వద్ద చోటు చేసుకున్న పరిస్థితుల్లో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ డిసిఎం ఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, దళిత సంఘానికి చెందిన ప్రసాదులు గాయపడటంతో దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనపై దారుణం దాడికి ఎమ్మెల్యే వర్గీయులపై చర్యలు తీసుకోవాలని, దళిత మహిళలని చూడకుండా తనకు దాడికి పాల్పడ్డారని, ఇది ఎంత వరకు న్యాయం మంటూ ఎంపిపి రత్నం ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఎంపిపికి జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళనకు సిద్ధమేనని వీసం రామకృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు ఎంపీపీ రత్నం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జెడ్పీటీసీ జి.కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్న కుమారిలతోపాటు పలువురు సంఘ నాయకులు సమక్షంలో తనను మహిళనీ చూడకుండా ప్రక్కకు తోసేశారని తక్షణమే శీరం నర్సింహామూర్తి, కొర్నిరాజారమేష్, యలమంచిలి తాతబాబులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు బుధవారం మధ్యాహ్నం చేశారు. కేసు నమోదు చేస్తామని చెప్పడంతో నిష్క్రమించిన వీసం రామకృష్ణ వర్గీయులు మళ్లే ఎఫ్ఐఆర్ నమోదైతేనే కదులుతామని స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ సంఘటన విషయం తెలియడంతో ఎస్.రాయవరం ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు నియోజకవర్గానికి చెందిన వీసం అభిమానులు, పలువురు నాయకులు చేరుకుని మద్ధతుగా నిలిచారు. అంతే బుధవారం రాత్రి వరకు ఆందోళన సాగింది. ఆందోళన కారులతో డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ చర్చించినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చెప్పితేనే కదులుతామని ఎంపీపీ, ఆమెకు మద్ధతుగా మహిళలు బైఠాయించారు. ఎప్పటికి పోలీసులు చెప్పకపోవడం, వీసం రామకృష్ణకు మద్ధతుగా వచ్చిన నియోజకవర్గపు నాయకులు, కార్యకర్తలతో స్టేషన్ అంతా నినాదాలతో గొంతెత్తింది.

**ఇది దారుణం....**

దళిత మహిళఅయిన ఎంపిపి ఏనుగుపల్లి రత్నంను జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ప్రక్కకు త్రోసివేయడం, ఎమ్మెల్యే బాబూరావు ఎదుట ఇలా జరగడం దారుణమని వైకాపా నాయకులు, వీసం రాజు, గొడుగుల బంగార్రాజు, కొణతాల శ్రీను, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, మద్ది శ్రీను, వెదుళ్లపాపారావు, కొలుకులూరిసురేష్ శర్మ, కొప్పిశెట్టి హరిబాబులతోపాటుపలువురు. ఉన్నారు. తక్షణమే న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

**కన్నీరు పెట్టిన ఎంపిపి రత్నం....**

మండల ప్రథమ పేరురాలైన తనను జాతీయ నాయకులకు నివాళ్లు అర్పించే సభలో, ఎమ్మెల్యే, పలువురు ప్రజా ప్రతినిధులు సమక్షంలో ప్రక్కకు నెట్టివేయడం, ఎమ్మెల్యే వర్గీయులకు తగదని, ఇది చాలా అన్యాయమని అంటూ పాత్రికేయుల ఎదుట బుధవారం ఉదయం కన్నీరు పర్యాంతమయ్యారు.

## వారం - వర్జ్యం

**6-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
పూర్ణిమ ఉ.09-40; హస్త మ.12-29
వర్జ్యం రా.08-47 ల 10-26
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారం. సామాన్య ధన లాభం.

**కన్య:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ప్రతికూలతలు.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. వాహన ప్రాప్తి.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. వాహన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




## ప్రజల సంక్షేమం, అభివృద్ధే జగనన్న లక్ష్యం

### రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సిఎం జగన్ పని చేస్తున్నారని వైఎస్సార్సీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నా రు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలో మండలంలోని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అధ్య క్షతన స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సదస్సులో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు అలుపెరగని పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు జగనన్న ఇచ్చిన హామీ నేడు మూడు విడతలకు కార్యరూపం దాల్చిందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలను లక్షాదికారులుగా చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అందులో భాగంగా మహిళల్లో మార్పు చెందాలని వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.18,750 ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రతి మహిళా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కుట్టుమిషన్ తదితరరంగాలలో శిక్షణ పొందాలనిసూచించారు. అనంతరంరూ.3.8 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

## సిఎం జగన్ ఒంటిమిట్ట పర్యటన రద్దు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం వైఎస్ జగన్ నేటి ఒంటిమిట్ట రద్దు అయింది.కాలి నొప్పి కారణంగా, వైద్యుల సూచనను అనుసరించి ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని వైఎస్సార్ కడప జిల్లాలోని ఒంటిమిట కొదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామస్వామి కల్యాణం నేడు జరుగుతుంది.ఈ వేడుకకు సిఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు.తలంబ్రాలు సమర్పించాల్సి ఉంది.అయితే ఆయన నిన్న వ్యాయమం చేస్తుండగా కాలు బెణికింది.ఈ నొప్పి నేటికి అధిక కావడంతో వైద్యులు సూచన మేరకు ఆయన తన ఒంటిమిట్ట పర్యటనను రద్దు చేసుకున్నారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు అందించేందకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసారు.

## 'తరతమ భేదాలు లేకుండా సేవలందించిన అజాతశత్రువు డాక్టర్ జగజ్జీవన్‌రామ్'

**తిరుమల, ఏప్రిల్ 5, ప్రభాతవార్తప్రతినిధి:** ఐదు దశాబ్దాలకు పైగా రాజకీయ ప్రస్థానంలో తరతమ భేదాలు లేకుండా అందరికీ విశేషంగా సేవలందించిన అజాతశత్రువు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం లా డీన్ ఫ్యాకల్టీ ఆచార్య గాలివినోద్‌కుమార్ తెలిపారు. పాఠశాలవయసులోనే రెండుకుండల విధానాన్ని వ్యతిరేకించారని, రిజర్వేషన్‌లో వచ్చే స్కాలర్‌షిప్ కాదని మెరిట్ స్కాలర్‌షిప్ పొందిన మేధావి జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కేంద్రవ్యవసాయ మంత్రిగా దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి దిగుబడులు పెంచిన ఘనత వారికే దక్కుతుందన్నారు. జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి.

# కొరవడిన పర్యవేక్షణ!




## అన్నప్రసాదం కోసం పిఎసి-4వద్ద భక్తుల పడిగాపులు

### ఆకలికి ఫాస్ట్‌ఫుడ్స్‌వైపు పరుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఓ వైపు రోజురోజుకూ పెరిగిపోతున్న వెంకన్న భక్తుల సంఖ్య....మరోవైపు ఏఒక్క భక్తుడు ఆకలితో అలమటించకూడదని తిరుమల తిరుపతి దేవస్థానం పలుచోట్ల అన్నప్రసాద వితరణశాలలు, అన్నప్రసాద కౌంటర్లు నిర్వహిస్తోంది. తిరుమలలో ప్రధాన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణశాలలో భక్తుల తాకిడి అధికంగా ఉందనే కారణంతో ఐదు నెలల క్రిందట కల్యాణకట్ట సమీపంలోని పిఎసి 4కేంద్రంలో మినీ అన్నప్రసాద వితరణశాలను టిటిడి ప్రారంభించింది. ఇక్కడకూడా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలను భక్తులకు వడ్డిస్తుంటారు. అయితే పిఎసి 4లోని మినీ అన్నప్రసాద వితరణశాలను భక్తుల తాకిడికి అనుగుణంగా నిర్వహించడంలో టిటిడి అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీనికితోడు ఇక్కడ భక్తుల రద్దీకూడా పెరగడంతో అన్నప్రసాదానికి లోపలకు వెళ్లడానికి క్యూలైన్లు నిర్వహించడంలో కొంత విఫలమయ్యారు. భక్తులను దాదాపు అర్థగంటకుపైగానే నిరీక్షింపజేస్తున్నారని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడ గేట్ల నిర్వహణ కూడా పూర్తిగా శ్రీవారిసేవకులకే బాధ్యతలు అప్పగించేశారనే విమర్శలు లేకపోలేదు. సెక్యూరిటీ సిబ్బంది కూడా స్థానికంగా ఉంటున్న ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యానికి సహకరించేలా ఈ అన్నప్రసాద వితరణశాల వద్ద గంటలతరబడి గేట్లు మూసేస్తున్నారనేది భక్తుల ఆరోపణలు. తిరుమలకు రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరందరికీ భగవంతుని అన్నప్రసాదం రుచిగా శుచిగా అందించాలనే సంకల్పంతో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అనేకచోట్ల మినీ అన్నప్రసాద వితరణ శాలలను ఏర్పాటుచేయిస్తున్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, తిరిగి సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మినీ అన్నప్రసాద వితరణ శాలలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద వితరణశాల మాత్రం ఉదయం 11గంటల నుంచి అర్ధరాత్రి వరకు భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు. అయితే ఇందుకు భిన్నంగా పిఎసి 4 అన్నప్రసాద మినీవితరణశాల మాత్రం నడుస్తోందని భక్తుల ఫిర్యాదు. ఈ నేపథ్యంలో చాలావరకు భక్తులు క్యూలైన్లలో అర్థగంట నిరీక్షించలేక పక్కపక్కనే ఉన్న ప్రైవేట్ ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ భక్తులు అడిగిన వెంటనే వారికి దోసె,పూరీ, వెజిటేబుల్ ఫ్రైడ్ రైస్, గోబీ ఫ్రైడ్ రైస్, రకరకాల ఆహారపదార్థాలు తయారుగా ఉంచి విక్రయిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన లక్ష్యం నీరుగారిపోతోందనేది భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. టిటిడి అధికారులు పిఎసి 4 మినీ అన్నప్రసాద వితరణశాల నిర్వహణపై తనిఖీలు చేసి భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాల్సి న అవసరం ఉంది.



## శివధనుర్భంగాకారంలో రాముల వారి రాజసం

**ఒంటిమిట్ట, ఏప్రిల్5, ప్రభాతవార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో భాగంగా 6వ రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు ముగ్ధమనోహరంగా దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలనుండి స్వామివారి ఊరేగింపు వైభవంగాజరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామివారిని దర్శించుకున్నరు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తు చేసేది శివధనుర్భంగాలంకారంలో సీతరాముల కల్యాణం రోజున ఉదయం ఈ ఆలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 7గంటల నుండి12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు,పేరుగు,తేనె,చందనం తోస్వామి అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటలవరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ప్రత్యేక ఆదికారి విజయ లక్ష్మి, ఎఇఒ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం




### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మహిళా సాధికారాతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గంలో బుధవారం 90వ వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాద్‌రెడ్డి నమ్మి శ్రీను ఆధ్వర్యంలో భారీ బహిరంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా వైఎస్సార్ ఆసరా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా సుమారు 79 లక్షల డ్వాక్రా సంఘాలకు రూ. 6400 కోట్లను మూడు విడతలగా వారి ఖాతాల్లో జమచేయనున్నట్లు వివరించారు. దీనిలో భాగంగానే పశ్చిమ నియోజకవర్గంలో సుమారు రూ. 34.45 కోట్లు డ్వాక్రా మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు నిర్వీర్యం చేసి ఎన్నికల సమయాల్లో మాత్రమే డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ వంటివి పథకాలు ప్రవేశపెట్టి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు డ్వాక్రా సంఘాల అక్కచెల్లెళ్ల సహాయంతో రానున్న ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా ఆసరా పథకంలో లబ్ధిపొందిన మహిళలు తాంక్యూ సిఎం సర్ అంటూ ప్లకార్డులు చూపిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు తక్కువే



### ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తుందని,చేబదుళ్లు తీసుకుంటుందని టిడిపి దుష్ప్రచారం చేస్తుందని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వ్యాఖ్యానించారు. టిడిపి హయంలోన విచ్చలవిడిగా అప్పులుచేసి, దుర్వినియోగం చేసారన్నారు. ఆర్థిక మంత్రి కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలో చేసిన అప్పులతొ పోల్చుకుంటే తమ ప్రభుత్వం తక్కువగా రుణాలు తీసుకుందని బుగ్గన తెలిపారు. తమ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు,చంద్రబాబులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారన్నారు. యనమల ప్రభుత్వం అప్పు రూ.12.50 లక్షలు ఉంటుందని, చంద్రబాబు రూ.10.50లక్షలని విష ప్రచారం చేస్తున్నారన్నారు.రాష్ట్రం మరో శ్రీలంకలా, నైజీరియాలా, జింబాబ్వేలాగా మారుతుందంటూ ఇష్టవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.తమకు తోచింది చెబుతూ ప్రజలను గందరగోళంలో పెట్టాలని చూస్తున్నారన్నారు. నాలుగేళ్లలో తమ ప్రభుత్వం రూ.1,64,725 కోట్లు మాత్రమే అప్పు చేసిందన్నారు.కేంద్రం అప్పులతోను,గత ప్రభుత్వం అయిదేళ్ళలో చేసిన అప్పులతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం చేసిన అప్పులు తక్కువన్నారు. 2018-19 ఆర్థికసంవత్సరంలో టిడిపి ప్రభుత్వం రూ.59,729 కోట్లు వేస్‌అండ్‌మీన్ (చేబదుళ్లు) పొంది అందులో రూ.139 కోట్లు తీర్చకుండా వెళ్లిపోయిన మాట వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

# ఆకట్టుకున్న పోతురాజు ముగ్గు



### ముత్యాలమ్మ జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు కన్నులపండువగా నిర్వహిస్తున్నారు.. ఆదివారం రాత్రి చాటింపులతో ప్రారంభమైన జాతర సంబరాలు బుధవారం ఉదయంనుంచి ముత్యాలమ్మగుడి వీధిలో నివా శస్థులు మొక్కలు తీర్చుకొనుటకు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇళ్ల వద్ద అంబలి ప్రసాదాల్ని పంపిణీ చేశారు. ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబులు చేశారు. బుధవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. పోతురాజుముగ్గు వేసి చక్కగా కొలుపు గంగపెట్టిపూజ, జరిపించారు. అనంతరం రేణుకా దేవి ముగ్గు, కొలుపు రాత్రి అమ్మవారికి మహా కుంభనైవేద్యం, అలంకరణ చేపట్టారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో ఉత్సవాల్ని కన్నుల పండువగా నిర్వహించటంలో ఆలయ పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఎఇఒ లోకేష్‌రెడ్డి, మునిరెడ్డిలులు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. రెండేళ్ల తరువాత ఉత్సవాల్లో భక్తుల సందడి కనబడుతుంది. జాతర సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధిని పెండ్లి మండపం నుంచి నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా ముస్తాబు చేసారు. ఓ వైపు అరటి చెట్ల కనువిందు మరోవైపు మామిడి తోరణాలు,వీధంతా పసుపు నీళ్ళతో శుభ్రం చేయటం కనబడింది. జాతరకు సంబంధించి ధర్మ కర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు సభ్యులు ఇఒతో సమన్వయంతో పర్యవేక్షిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.

**సారె అందించిన శాసనసభ్యుడు:**

శ్రీకాళహస్తీశ్వరాయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న ముత్యాలమ్మ జాతరకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఆలయ పరిసరాలు మహిళా భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో బుధవారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ముత్యాలమ్మకు సారె సమర్పించారు. ఆయనకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. మేళతాళా లుడప్పుల మోతతో కన్నుల పండువగాభక్తి శ్రద్ధ లతో సారెను సమర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏను ఛైర్మెన్ ఆలయం తరఫున దుశ్శాలువతోసత్కరించి శేషవస్త్రాలను అందించారు.ఈ కార్య క్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఒకే వేదికపై ఉత్సవమూర్తులకు విశేష స్నపనం

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంతవాసుడు...ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవికాలంలో ఎండవేడి నుంచి ఉపశమనం కల్పించడానికి మూడురోజులు నిర్వహించిన వసంతోత్సవాల్లో చివరగా బుధవారం మధ్యాహ్నం ముగ్గురు ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనంతో వైభవంగా ముగిశాయి. చివరిరోజు బుధవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి,సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి,రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులను ఆలయంలోపల నుంచి ఛత్ర చామర మంగళవాయిద్యాల నడుమ వసంతోత్సవ మండపానికి తీసుకువచ్చారు. ఇక్కడ ఒకే వేదికపై ముగ్గురు ఉత్సవమూర్తులను కొలువుదీర్చి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజో పచారం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో స్నపనం నిర్వహించారు. వీటిలో శంఖదార,చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖానసాగమోక్తంగా అర్చకులు జరిపించారు. అనంతరం సాయంత్రం ముగ్గురు ఉత్సవమూర్తులు వేర్వేరు పల్లకీల్లో మాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు,టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

# అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షమొందాలి!


శుకబ్రహ్మాశ్రమంలో దేశ నలుమూల నుంచి వచ్చిన పీఠాధిపతులకు యతి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

### దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూదాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వడ్డున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో బుధవారం ఆశ్రమ 73వ వార్షికోత్సవం ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యా ప్రకాశానందస్వామి 110వ జన్మదిన వేడుకలు,25వ ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలివచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమంవరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళకళ లాడింది. ఆశ్రమ పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు.

**మాజీ పీఠాధిపతి స్వాగతం:**

శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద విచ్చేసిన పీఠాధిపతులు,మఠాధిపతులు,రాజకీయ నాయకులు, భక్తులకు ఆశ్రమంలో ఇటీవలే బాధ్యతలు అప్పగించిన విద్యాస్వరూపానందగిరి స్వామి సాదరంగా స్వాగతం పలికారు. కాషాయం కండువాలతో సత్కరించారు. ఇక్కడి కార్యక్రమాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు రాగా శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కె.యస్ రామారావులు హాజరయ్యారు. వారికి విద్యాస్వరూపానందగిరి స్వామి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రకాశానందగిరి స్వామి లేకుండా పాతికేళ్లుగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గీతా మకరందం ప్రపంచానికి అందించి పండిత పామరులను తన ప్రసంగాలతో ఆకట్టుకున్న విద్యాప్రకాశానందగిరి స్వామి ఆశయసాధనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆశ్రమం బాధ్యతను పరిపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

**యతి పూజలో దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు:**

శుకబ్రహ్మాశ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరయ్యారు. వారికి యతి పూజలు నిర్వహించారు. కాళ్ళు కడిగి సంప్రదాయం మేరకు పాదసేవ చేసారు.తరువాత వారి నుంచి ఆశీర్వదాలు అందుకున్నారు. ఈ పూజలను ఆర్‌డిఓ కెయస్ రామారావు సతీసమేతంగా నిర్వహించారు. పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వ్యాఖ్యాతగా పాదపూజలు జరిగాయి. పాల్గొన్న పీఠాధిపతుల్లో తెనాలి అష్టలక్ష్మి పీఠాధిపతి దండి నిర్మలానందగిరి స్వామి, కాశీ రాజేశ్వరి మఠం పీఠాదిపతి దివ్యచైతన్య స్వామి, కాశీగంగామహల్ పీఠాదిపతి దేవానందగిరి స్వామి,రుషికేశ్ కార్తికేయ ఆశ్రమంకు చెందిన సుందరానందసర్వస్వతి స్వామి, ఉరవ కొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రజేంద్ర మహాస్వామి, తిరుపతి రామకృష్ణమిషన్ పీఠాధిపతి సుకృతానందస్వామి, శ్రీనివాస మంగాపురం వసిష్టాశ్రమం పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి,హైదరాబాదు పరశురామాశ్రమానికి చెందిన పరిశుద్ధానందగిరి స్వామి, ఇనమడుగు సత్యానందాశ్రామాధిపతి హరితీర్థ స్వామి, కరీంనగర్ మలయాళస్వామి గీతామందిర పీఠాధిపతి విష్ణుసేవానందగిరి స్వామి,లత్తవరం ఉమామహేశ్వర పీఠాధిపతి ప్రణవానందగిరి స్వామి, యాదగిరి గుట్ట బుచ్చిదాస గీతాశ్రమాధిపతి శంకరానందగిరిస్వామి, పెనుగొండ వాసవి క్షేత్రాధిపతులు కృష్ణానందగిరిస్వామి, గండిపాళెం ఆనందాశ్రమాధిపతి ప్రసన్నానందగిరి స్వామి శ్రీకాళహస్తి చిన్మయామిషన్‌కు చెందిన స్వప్రకాశానంద సరస్వతి స్వామి హైదరాబాద్ అర్షవిద్యా పీఠానికి చెందిన ప్రణవాత్మానంద సరస్వతి, శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమానికి చెందిన సర్వాత్మానందగిరి స్వామి రాచపాళెంకు జగన్మాతాశ్రమాధిపతి శివానందగిరి స్వామి, గండిక్షేత్రంలోని భూమానందాశ్రమాధిపతి ప్రతిభానందగిరి స్వామి నంబూరు కాళీవనాశ్రమాధిపతి యోగిని చంద్రకాళిమాతాదేవి, యాచారం యజ్ఞవల్క్యాశ్రమాధిపతులు పరావిద్యానందగిరి స్వామి తాడేపల్లి చైతన్య తపోవనాధిపతులు శివానందసరస్వతి మాతాజీ, కొక్కరచేడు శంకరానందగిరి గురు ఆశ్రమాధిపతి గురుచరనానందగిరి స్వామి, కామవరం అమ్మవడి కుటీరానికి చెందిన అనంతానందగిరిస్వామిలు విచ్చేసారు. వారికి భారి ఎత్తున పాదపూజలుజరిపారు.

### మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చిన

## అబ్బులు సేవలు అభినందనీయం

### స్పోర్ట్స్ అథారిటీ శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కార్యక్రమా లను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఆరోగ్యం, ఆత్మరక్షణపై అవగాహన కలిగిస్తున్న టైక్వాండో మాస్టర్ టి అబ్బులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథా రిటీ శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అభినందిం చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కొత్తపేట నియోజకవర్గం ఆలమూరులో ఆగి అబ్బులు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందిన టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు ఆరోగ్యానికి, ఆత్మరక్షణకే కాకుండా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి మన రాష్ట్రా నికి మన దేశానికి మంచిపేరు తేవాలని విద్యార్థు లకు సూచనలు ఇచ్చారు. మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ నార్గని చంద్రకుమార్, తాతపూడి సందీప్ కిరణ్, మెరిపి సత్యకాంత్, ఖండవల్లి సత్యనారాయణ, టైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
Nit No.1/TO/e-Pro/23-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది:03.04.2023
పనిపేరు: NTR జిల్లాలో తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్కిల్ హబ్‌కు మరమ్మతులు మరియు నవీకరణ పనులు. అంచనా మొత్తం: రూ.10.32 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 11.04.2023 ఉ.10.00గం.లు. డౌన్‌లోడ్ ముగింపు: 15.04.2023 మ.3.00గం.లు. బిడ్ దాఖలు ముగింపు తేది, సమయం: 15.04.2023 సా.4.00గం.లు. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in దర్శించండి.
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B, మైలవరం.
DIPR.No.9065/CL/Advt/1/1/2022-23 తేది:05.04.2023

వార్త

ప్రతిభ పుట్టుకతో వస్తుందే కానీ బోధన ద్వారా అలవడదు.

-డ్రైడెన్

# ట్రంప్ మరో రికార్డు!


అమెరికా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆ దేశమాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అగ్రనేత డొనాల్డ్‌ట్రంప్ అరెస్టు కావడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ప్రధానంగా అమెరికా రాజకీయాల్లో ఈ సంఘటన సంచలనం సృష్టిస్తున్నది. 2016లో హష్ మనీ చెల్లింపుల కేసులో ఆయన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ప్రపంచమంతటి దృష్టిని ఆకర్షించిన ఈ సంచలనాత్మక కేసులో న్యూయార్క్ మన్‌హటన్‌లోని కోర్టు ముందు అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో న్యాయమూర్తి మెర్చన్ ఎదుట న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. ఆయనపై నమోదైన నేర అభియోగాలను న్యాయమూర్తి చదివి వినిపించగా ఆ మొత్తం ముప్పైనాలుగు అభియోగాలన్నింటిలోనూ తాను దోషిని కాదని, న్యాయమూర్తికి ట్రంప్ విన్నవించారు. దాదాపు ఒకటిన్నర గంట సమయంలోనే ట్రంప్ టవర్ నుంచి భారీ కార్ల ర్యాలీతో ఆయన చేరుకోగానే పోలీసులు అరెస్టు చేసి అటార్నీ కార్యాలయంలోకి తరలించారు. ఫింగర్‌ప్రింట్ ఫొటోలను తీసుకొని ఆ తర్వాత కోర్టు హాలులోకి తరలించారు. సాధారణంగా ఇలాంటి విచారణలో నిందితులకు సంకెళ్లు వేసి కోర్టుకు తరలిస్తారు. అయితే మాజీ దేశాధ్యక్షుడు విషయంలో ఈ నిబంధనలకు సడలింపు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో ట్రంప్ అరెస్టు అవుతున్నట్లు దృష్ట్యా న్యూయార్క్‌లో హైఅలర్ట్ ప్రకటించడమేకాక మన్‌హట్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అనేక కీలక ప్రాంతాల్లో బారికేడ్‌లను ఏర్పాటు చేసి రాకపోకలను స్తంభింపచేశారు. మరోవైపు రిపబ్లికన్లు భారీ ఎత్తున కోర్టు సమీపంలో పార్కు వద్దకు చేరుకొని ట్రంప్‌కు మద్దతుగా నినాదాలు ర్యాలీలు నిర్వహించారు. ఈ కేసుకు ఒకటిన్నర దశాబ్దంపైగా చరిత్రఉందని చెప్పొచ్చు. 2006లో నెవెడాలో సెలబ్రెటీగోల్ఫ్ టోర్న మెంట్ సందర్భంగా శృంగార తార స్టార్మి డేనియల్స్ ట్రంప్‌ను మొదటిసారిగా కలుసుకుంది. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని 2007లో టీవీషోలో పాత్రకోసం లాస్‌ఎంజిల్స్‌లోని తన బేవర్లీహిల్స్ ఇంట్లోకలవాలని ట్రంప్ కోరినట్లు 2011లో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డేనియల్ వెల్లడించింది. అయితే ఈ అక్రమ సంబంధాన్ని బయట పెట్టకుండా ఉండేందుకు ట్రంప్ ఒక న్యాయవాది ద్వారా లక్షాముప్పైవేల డాలర్లు డేనియల్‌కు చెల్లించి ఒప్పందం చేసుకున్నారు. 2016లో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన తర్వాత ఈ విషయం కొంతమేరకు వెలుగుచూసింది. 2018 ఫిబ్రవరిలో డేనియల్‌కు తన సొంత డబ్బు చెల్లించినట్లు ఇందులో ట్రంప్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆ న్యాయవాది ప్రకటించారు. కానీ ఆ తర్వాత మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో ఈ న్యాయవాది నేరాన్ని అంగీకరించడంతో ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష పడింది. 2023లో గ్రాండ్‌జూరీ ఎదుట ట్రంప్ అనైతిక ఒప్పందాలపై ఆధారాలు సమర్పించారు. మార్చిలో తమ ఎదుట హాజరు కావాలని గ్రాండ్‌జూరీ ఇచ్చిన ఆదేశాలను ట్రంప్ తిరస్కరించడంతో ప్రస్తుతం కోర్టులో లొంగిపోయి అరెస్టు అయ్యారు. ఆతర్వాత విడుదల అయ్యారు. మొత్తం మీద ఈ కేసు వ్యవహారం అటు ట్రంప్‌కే కాక రిపబ్లికన్ పార్టీకి కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఆయన అధ్యక్షుడు అయినప్పటి నుంచి రకరకాల నిర్ణయాలు, విచిత్రవిన్యాసాలతో ఆయన ఎన్నోసార్లు వివాదాల్లోకెక్కారు. ఆయన అధ్యక్ష కాలం మరో ఐదురోజుల్లో ముగుస్తుందన్న తరుణంలో ఆ దేశపు చట్టసభ ఆయనపై అభిశంసన తీర్మానానికి ఆమోదించింది. ఆ తర్వాత 2021 నవంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పరాజయంపాలయ్యారు. అయితే ఎన్నికల ద్వారా జరిగిన ఈ ప్రక్రియను తోసిపుచ్చుతూ తానే విజయం సాధించినట్లు ట్రంప్ తనకుతానుగా ప్రకటించుకున్నారు. ఓట్లు లెక్కింపు సమయంలో కూడా అనేక ఆటంకాలు సృష్టించాడు. అవన్నీ విఫలమై కొత్త అధ్యక్షుడి ఎన్నికను లాంఛనప్రాయంగా ప్రకటించడానికి ఆదేశ ప్రజాప్రతి నిధుల సభ సమావేశమైనప్పుడు అరాచకాన్ని ప్రోత్సహించారు. అమెరికన్ చట్టసభల భవనం క్యాపిటల్ హిల్‌లోకి వేలసంఖ్యలో ట్రంప్ అభిమానులు చొరబడి బీభత్సం సృష్టించడంతో ట్రంప్‌కు తలవంపులు తెచ్చాయని చెప్పొచ్చు. అందులో ఈయనే ప్రోత్సహించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ దుశ్చర్యను ఎందుకోఏమోకానీ ఎంతో క్రమశిక్షణ, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఆయుధాలతో సుశిక్షితులు అనుకున్న అమెరికన్ రక్షణ దళాలు కూడా నిరాయుధమైన ఆందోళనకారులని నిలువరించలేక చేతులెత్తడం ట్రంప్‌పై వస్తున్న ఆరోపణలకు బలంచేకూర్చాయి. అంతేకాదు నాగరికత గురించి పౌరుల క్రమశిక్షణ గురించి పాలనా వ్యవస్థలో పారదర్శకత గురించి యావత్ ప్రపంచానికి పాఠాలు చెప్తున్నామని విర్రవీగే అగ్రదేశంలోనే చట్టసభలో భవనంలోకి అరాచకశక్తులు ప్రవేశించి దాడిచేసి గౌరవ సభ్యులు అందరూ భయాందోళనలతో తలదాచుకోవాల్సిన దుస్థితి పట్టడం అత్యంత దురదృష్టకరం. ఇదేకాదు ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికన్ రాజకీయాల్లో విలువలు అడుగంటాయనే ఆరోపణలను కూడా తోసిపుచ్చలేం. అనిశ్చితమైన విధానాలతో రోజుకో నిర్ణయాలతో ఆయన సాగించిన పాలన ముఖ్యంగా అమెరికాకు వలస వచ్చి ఉద్యోగాలు చేసుకునేవారిని అనిశ్చిత పరిస్థితిలోకి నెట్టివేశాయి. వీటన్నింటికంటే మించి కరోనా సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆయనకే కాదు ఆ పార్టీని కూడా అప్రతిష్టపాలు చేశాయనే చెప్పొచ్చు. మొత్తం మీద మాజీ అధ్యక్షుడుగా అరెస్టు అయి ట్రంప్ రికార్డు సృష్టించారు.

పరిపాలనను అతికొద్దిమంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతుల్లోను ఉంచరాదు.



చార్లెస్ ఇ. హ్యూస్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### మంత్రి అసత్య ప్రచారం!

ధరలు మన రాష్ట్రంలోనే కాదు దేశమంతా పెరిగాయని మంత్రి ధర్మాన చెప్పడం ప్రజలను మోసంచేయడమే. మన రాష్ట్రంలో పన్నుల భారం భారీగా పెంచారు. తత్ఫలితంగా ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో మరింత పెరిగాయి. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై వాట్ భారీగాపెంచడంతో పక్కరాష్ట్రాల కంటే అధికంగా ఉన్నాయి. అలాగే బస్, విద్యుత్ ఛార్జీలు కూడా భారీగా పెంచారు. పెట్రోల్, డీజిల్‌పై రాజధాని రోడ్, సెస్ విధించి వసూలు చేస్తున్న సుంకాలు కూడా దారిమళ్లిస్తున్నారు. ఇసుక, మద్యం ధరలు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మంత్రి గ్రామీణ ప్రజలకు వాస్తవాలు తెలియవని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం. ఇలా రాజధాని నుంచి ప్రతి విషయంలో మోసపు మాటలు చెప్పే అధికారం కైవసం చేసుకున్నారు. ప్రజలు ప్రశ్నించడం మొదలెట్టేసరికి బెదిరింపులకు దిగారు. రానున్న ఎన్నికల్లో ప్రజలచేతిలో భంగపాటు తప్పదు.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పక్షుల దాహం తీర్చుదాం

ఈ వేసవి కాలంలో ఎండలు ముదిరి విపరీత స్థాయిలో ఎండలు కొడుతున్నాయి. ఫలితంగా భూమి మీద అనేక జీవరాసులు దాహానికి ఆహారానికి తల్లడిల్లుతున్నాయి. ఈ క్రమంలో సంఘజీవిగా మనిషి పక్షులదాహం, ఆకలి తీర్చేందుకు తన వంతు బాధ్యతను నెరవేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికేఅనేకరకాల పక్షులు అంతరించిపోయాయి. ఎవరి ఇంటి దగ్గర వారు పక్షుల కోసం నీటి పాత్రల్ని ఏర్పాటు చేసి తిండి గింజల్ని చల్లివాటి దాహం, ఆకలితీర్చండి. పక్షుల్ని కాపాడండి.

-ముక్కుపల్లిసాగర్, సిద్దిపేటజిల్లా

### పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు-మనబడి కార్యక్రమంలో చాలాపాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులుమాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తి చేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చే వేసవికల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల కోసం డైనింగ్‌హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునాతన టాయిలెట్లు నిర్మించాలి. పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశానట్టేలా పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజల బతుకులుదుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన ఏప్రిల్ నుంచి మందుల ధరలు ఏకంగా 12.12శాతం పెరుగుతుండడం మరింత బాధాకరం. ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. కరోనా సమయంలో మందులకు డిమాండ్ పెరిగిందని, ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న కారణంతో కిందటి సంవత్సరం మందుల ధరలను 10.76శాతం పెంచిన జాతీయ ఔషధ మండలి ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి. ఈ పెంపు సామాన్య మానవులజీవితాలపై పెను ప్రభావంచూపే నేపథ్యంలోఅత్యవసరమందులధరలపెంపును ఉపసంహరించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వక్రభాష్యం తగదు!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసి, ఓటమిపై సమీక్షించుకుంటామంటూనేటిడిపి దిబలుపుకాదు, వాపు. రెండో ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచిందంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. వాస్తవానికి అధికార పార్టీ అన్ని రకాల అక్రమాలకు తెరలేపి రానున్న ఎన్నికలకు రిఫరెండం అని ఎన్నికల బరిలోకి దిగారు. వలంటర్లీ జోక్యాన్ని ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పినా బేఖాతర్ చేసి దొంగోట్లు చేర్పించడం దగ్గరనుంచి ఆరోక్లాస్, ఏడోక్లాస్ చదివిన మహిళల చేత దొంగ ఓట్లు వేయించారు. బెదిరింపులు, ప్రలోభాలకు లెక్కలేదు. ఇంత అధికారదుర్వినియోగానికి పాల్పడినా అటుకుప్పంలోనూ, ఇటు పులివెందులలో తెలుగుదేశం పార్టీ భారీ ఆధిక్యం లభించిందంటే అధికారపక్షంపై ప్రజల్లో ఏ మేరకు వ్యతిరేకత ఉందో సామాన్యుడికి సైతం అవగతమవుతోంది.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

### పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్య సమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలు చదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. విద్యావంతులు కుసంస్కారులు ప్రజాప్రతినిధు లు కాకుండా అప్రమత్తం చేయాలి.

-కె.రామయ్య, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వెంటాడుతున్న వైద్య నిపుణుల కొరత!

***ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబిటిస్, థైరాయిడ్, గుండె వ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగా ఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసాధించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి.***



ఐ.ప్రసాదరావు

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948 ఏప్రిల్ 7వ తేదీన ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం డబ్ల్యూహెచ్‌ఓలో సభ్యత్వం కలిగిన సుమారు 150 దేశాలు జరుపుకుంటాయి. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టే అన్ని కార్యక్రమాలు అభివృద్ధి చెందిన దేశాలు అందించే ఆర్థిక సహాయంపై ఆధారపడి ఉంటుంది. కరోనా మూలంగా ప్రపంచ ఆరోగ్యసంస్థపై అసంతృప్తిగా ఉన్న అమెరికా నిధులు సరిగ్గా ఇవ్వకపోవడంతో ఈ డబ్ల్యూహెచ్‌ఓ కార్యక్రమాలు మందగించడం వలన అనేక ఆఫ్రికా, వెనుకబడిన దేశాలకు ఆరోగ్య సేవలు, టీకాలు అందక ఇబ్బంది పడుతున్నాయి. ఈ సంవత్సరం 75 సంవత్సరాల ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రతి దేశం ఆయా దేశాల ప్రజల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, కార్యక్రమాలు రూపొందించుకుని ముందుకు సాగుతాయి. ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 నాటికి అందరికీ ఆరోగ్యం అందిపుచ్చుకుని కదలాలి. అందులో భాగంగా ఈ సంవత్సరం హెల్త్‌ఫర్ ఆల్ అనే థీమ్‌తో ప్రపంచం అంతా జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడెన్స్ ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక వైద్యుడు ఉండాలి. అయితే మనదేశంలో ప్రతీ 1511 మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా నార్వే, స్వీడన్ వంటి దేశాల్లో ప్రతి వెయ్యి మందికి నలుగురికిపైబడి డాక్టర్లు ఉంటే, మనదేశంలో కేరళ, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో నలుగురు డాక్టర్లు మించి ఉండుట శుభపరిణామం. అయితే దేశ వ్యాప్తంగా చూస్తే సామాన్య డాక్టర్లతోపాటు వివిధ రోగనిపుణులు, సర్జన్స్, సదుపాయాలు, బడ్జెట్ కేటాయింపులు, ఆస్పత్రులు, వైద్య కళాశాలల కొరత వెంటాడుతున్నది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తుంది. ఈ 2023 కేంద్ర బడ్జెట్‌లోకేవలం 88,956 కోట్లు మాత్రమే కేటాయించింది. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 2.1శాతం కేటాయించడం గమనార్హం. ప్రతి వ్యక్తిపై కేవలం 2,100 రూపాయలు కేటాయించి చేతులు దులుపుకున్నారు. అదే సమయంలో కేరళలో 9871 రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌లో 4967, తెలంగాణలో 4130 రూపాయలు తమ తమ బడ్జెట్లో కేటాయించడం ఆహ్వానించదగినది. 2030 నాటికి మనదేశానికి కావలసిన డాక్టర్లు రెండు మిలియన్ల మంది అని గ్రహించాలి. ఆ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యులను తయారు చేసేపనిలో పడాలి. ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా మన దేశాన్ని వెంటాడుతున్న ప్రధానసమస్యలు అవయవదానం కొరత. వివిధ నిపుణులు, సదుపాయాలు కొరత, దేశవ్యాప్తంగా ప్రస్తుతం వివిధ అవయవాలు కోసం రిజిస్టర్ చేసుకుని, ఎదురుచూస్తున్న వారి సంఖ్య 3.27లక్షలు. అయితే మనదేశంలో గత సంవత్సరం జరిగిన అవయవ మార్పిడి ఆపరేషన్స్ కేవలం 1500. ఇటువంటి పరిస్థితిలో 1994లో తయారు చేసిన ది ట్రాన్స్‌ప్లంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్‌ను తరువాత 2011లో సవరణ చేసిన ఈ యాక్ట్‌ను గత మార్చిలోకేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు చేసి, నిబంధనలు సులభతరం చేయడంద్వారాఇకనైనా ప్రజలు అవయవదానికి ముందుకు వస్తారు అని పేర్కొన్నారు. ఈ సవరణ ద్వారా 18సంవత్సరాలు నిండినవారు, 65 సంవత్సరాలు నిండిన వారు నిర్భయంగా అవయవదానం చేయవచ్చు. అవసరంలో, ప్రాణాపాయంలో ఉన్న వారికి ప్రాణదాతలుగా



మారాలి. ముఖ్యంగా బ్రెయిన్ డెడ్ వారి నుంచి అవయవాలు సేకరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వారి కుటుంబ సభ్యులను ఎడ్యుకేట్ చేయాలి. ఒక బ్రెయిన్ డెడ్‌వ్యక్తి ద్వారా సేకరించిన అవయవాలు ద్వారా 20మందికి ప్రాణప్రతిష్ట చేయవచ్చు. ఒక సజీవంగా, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ద్వారా సేకరించిన కిడ్నీ, లివర్, ప్రేవులు వంటివి ద్వారా కేవలం ఐదుగురిని మాత్రమే బతికించగలం అని గ్రహించాలి. అయితే మనదేశంలో అవయవాలు భద్రపరిచే సెంటర్స్ వివిధ అవయవాలు మార్పిడి ఆపరేషన్స్‌చేసే డాక్టర్లు అనగా నెఫ్రాలజిస్టు, కిడ్నీ, హార్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ చేసే నిపుణలైన డాక్టర్లు, ఆస్పత్రులు, ఐసియు సదుపాయాలు నేటికీ అన్ని చోట్ల లేకపోవడం వల్ల విలువైన అవయవాలు దొరక్క లక్షల మంది అకాల మరణం పొందుతున్నారు. ముఖ్యంగా అవయవాలు భద్రపరిచే ఆస్పత్రులు, వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో చాలా కొరతగా ఉంది. ప్రస్తుతం ఇటువంటి సదుపాయాలు, అవయవ మార్పిడి ఆపరేషన్స్ నేటికీ నూటికి 80శాతం ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయి. ఇవి ధనికులకు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ప్రస్తుతం కన్ను, కార్నియా మార్పిడి ఆపరేషన్స్ మాత్రమే దేశవ్యాప్తంగా ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా నేటికీ మన దేశంలో అవయవదానం పట్ల చాలామందికి పూర్తిగా అవగాహన లేదు అని ప్రముఖ అవయవదాన స్వచ్ఛంద సంస్థ తరచూ చెపుతుంది. ఈ విషయం వాస్తవమే అని అటుప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఎంతో తొందరగా గ్రహిస్తే అంతమంచిది. కొన్ని లక్షల మందిని సజీవంగా ఉంచగలం. ముఖ్యంగా ప్రజలు మత మూఢవిశ్వాసాల నుంచి బయటపడాలి. అవయవదానం పట్ల అవగాహన పెంచుకోవాలి. ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రజలను చైతన్యం చేయాలి. అవయవాలు అవసరం ఉన్న వారికి ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి అవయవాలు అని గ్రహించాలి. ప్రతి సంవత్సరం మనదేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య 1,50,000 సకాలంలో వీరి ద్వారా అవయవాలు సేకరించి గ్రీన్ కారిడార్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో అందిస్తే కొన్ని లక్షల మంది బతికి బట్టకడతారు అని గ్రహించాలి. అయితే దీనికి అనుగుణంగా ప్రభుత్వాలు ముఖ్యంగా జాతీయ రహదారులు వెంబడి అవయవ సేకరణ కేంద్రాలు, ఐసియు సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి. వేతనాలు ఆకర్షణీయంగా వైద్యులకు ఇవ్వాలి. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, రీజినల్ కేంద్రాలు ఈ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఇకనైనా అవయవదానంపై దృష్టి కేంద్రీకరించాలి. ప్రభుత్వ రంగంలో వైద్యరంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. నిధులు కేటాయించాలి. ఖాళీ వైద్యపోస్టులు, కళాశాలల్లో వైద్యసీట్లు త్వరితగతిన పూరించాలి. నూతన వైద్యకళాశాలలు ఏర్పాటు చేయాలి. నర్సింగ్ స్టాఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి 300 మందికి ఒకరు ఉండాలి. కానీ మనదేశంలో ప్రతి 670 మందికి ఒక నర్స్ ఉండుట గమనార్హం. ఇకనైనా ఈ గ్యాప్ పూరించాలి. పేదలకు, మధ్యతరగతి వారు దేశంలో ఎక్కువగా తమ ఆదాయంలో ఎక్కువ శాతం విద్య, వైద్యంపై ఖర్చుపెడుతూ పేదవారిగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ రెండు రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ముఖ్యంగా ఇటీవల మనదేశంలో తయారవుతున్న నకిలీ, నాణ్యత లేని మందులు ఉత్పత్తిపై ఆయా ఫార్మా కంపెనీలపై కఠినచర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఆరోగ్య భరోసా ఇవ్వాలి. విదేశాల్లో మన దేశ పరువుపోకుండా చూడాలి. ఇటీవల కాలంలో ఆఫ్రికా దేశాలకు మనదేశం నుంచి ఎగుమతి చేసిన ఐడ్రాప్స్, యూరప్ దేశాలకు పంపిన కొన్ని మందులు నాణ్యత లేవు అని తిరిగి పంపించుట మనకు ఇబ్బందికరమైన అంశంగా సీరియస్‌గానే ప్రభుత్వాలు తీసుకుని, నివారణ చర్యలు చేపట్టాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు అన్నారు. కానీ మనదేశంలో నేడు 140కోట్లు పైబడి జనాభా ఉండగా, వీరిలో దాదాపు 126 కోట్ల మంది ఏదోఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. చాలాబాధాకరం. డయాబిటిస్, థైరాయిడ్, గుండెవ్యాధులు, నీటి, దోమ సంబంధమైన వ్యాధులతో ముఖ్యంగాఇంకా కరోనా వైరస్‌తో దేశ ప్రజలు అల్లాడుతున్నవేళ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యరంగంపై పెద్దఎత్తున దృష్టిసాధించాలి. భవిష్యత్తు భారత్‌కు ఆరోగ్యవంతమైన ప్రజలను అందించడమే ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు బాధ్యత అనిగ్రహించాలి. ●

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి



తండ సదానందం


దేశం కోసం మరణించేవారు ఎల్లప్పుడూ జీవించే ఉంటారు అని కామ్రేడ్ భగత్‌సింగ్ అన్నట్లు దేశ అభ్యు న్నతి కోసం ప్రజల సంక్షేమం కోసం తమ జీవితాలను సైతం పణంగా పెట్టి నిరంతరం కృషిచేసిన వారు మహనీయులు అవుతారు. వారు స్వప్రయోజనాలు లేకుండా నిస్వార్థంగా తమ శ్వాస ధ్యాస సమాజ ప్రగతి కోసం, అణగారిన వర్గాల కోసం, వారి హక్కులసాధన కోసం బాధితుల పక్షాన నిలబడి గొంతెత్తి సమన్యాయం సామాజిక న్యాయం జరిగేలా అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్తలు, దేశ జనద్ధారకులలో ముఖ్యులైన వారు బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మజ్యోతిబా పూలే, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. వీరు ప్రజల ఆకాంక్షల కోసం ప్రజల అభివృద్ధికోసం తపించి సాంఘిక దురాచారాలకు సాంప్రదాయాలు మూఢనమ్మకాలకు, అన్యాయాలకు అక్రమాలకు వ్యతి రేకంగా పోరుసలిపిన మహానుభావులు. వారందరి ఆశయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు అంతరాలు లేని సమసమాజం కోసమే. అంతిమంగా ప్రజలందరూ సమాన అవకాశాలు కలిగి సమన్యాయం అందుకోవాలని కోరుకున్నవారు. ఆ క్రమంలో సామాజిక న్యాయం, కుల వివక్షతకు, వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడిన అమూల్యదాత స్వాతంత్ర్య సమరయోధులు దేశ ఉపప్రధాని, తొలి కేబినెట్ కార్మిక శాఖమంత్రి బాబు జగ్జీవన్ రామ్. మధ్యయుగపు చీకటిరోజుల్లోనే విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మహిళా విద్యద్వారానే దేశ ప్రగతి పురో గమిస్తుందని, సమాన విద్య కోసం పరితపించిన విద్యాప్రదాత, బాల్యవివాహాలకు అంటరానితనానికి, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచిన నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపూలే. భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం అన్న సూత్రాల ఆధారంగా సమా జంలోని అట్టడుగు వర్గాల వారికి సామాజిక భద్రత, ఉపాధి విద్య వంటి సమాన అవకాశాలు అందించాలని, దోపిడీ పీడన వివక్ష లేని సమాజాన్ని పునర్నిర్మించాలని, తన జీవితాన్నిత్యాగంచేసిన మేధావి విజ్ఞాని బాబాసాహెబ్‌అంబేద్కర్. ఈ ముగ్గురు భారతదేశ అణగారిన వర్గాల ప్రతినిధులుగా సమాజం కోసమే జీవించి, సమాజం కోసమే మరణించిన మహనీయులు. కాక తాళీయంగా ఈ మహనీయులు జన్మించిన మాసం ఏప్రిల్. వాస్తవానికి ఏప్రిల్ నెల ఫూల్స్ మంతుగా అభివర్ణించినప్పటికీ ఈ నెల మహనీయుల మాసంగా చరిత్రపుటల్లో చోటు చేసుకోనున్నది. ఆ మహనీయుల ఆశయాలు కొనసాగించవలసిన అవ సరం ఎంతైనా ఉంది. ఏ అంతరాలు లేని సమాజం కోసం ప్రజా స్వామిక సూత్రాల కోసం వివక్షత లేకుండా సమసమాజం కోసం కలలు కన్నారో ఆ కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. ఆ మహనీయుల త్యాగాలకు సార్థకత లేకుండాపోయింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నది వారి అభిలాష. కానీ 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న భారతంలో ప్రజా సంక్షేమం మచ్చుకైనా లేకుండాపోయింది. సామాన్య ప్రజలు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ అందని పరిస్థితులలో విలవిల్లాడుతున్నారు. 23 కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. 56 శాతం మహిళలు, 80 శాతం పిల్లలు రక్తహీనతతో నకనకలాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం పౌష్టికాహార లోపాలతో ఉన్న పిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారని యూనిసెఫ్ నివేదిక వెల్లడించింది. దేశంలోని 30శాతం కుటుంబాలు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సి వచ్చిందని, 24శాతం పిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని సేవ్ దచిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనే స్వచ్ఛందసంస్థ జరిపిన సర్వేలో వెల్లడయింది. ఇంట్లో ఈగల మోత వీధిలో పల్లకిలో మోత, మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు ఒక పూట తిండికూడా పెట్టడంలేదు అనే చందంగా నేటి పాలకుల పరిస్థితిఉంది. 40శాతం సంపద ఒకశాతం ప్రజల చేతిలోనే ఉంది. ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ముందున్నదని డంబికాలు చెబుతున్న వాస్తవపరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేయవలసినపాలక ప్రజాస్వామిక ప్రభుత్వాలు, ప్రజాస్వామిక సూత్రాలను మూలాలను, రాజ్యాంగం ప్రసాదించిన లౌకిక విలువలను సమాఖ్య సహకార విధానాన్ని మరిచి కార్పొరేటీకరణలో కార్పొరేట్ల కోసం వారి సంపదను పెంచడం కోసం పనిచేస్తుండడం మహనీయుల ఆశయాల సాధనకు భిన్నంగా పనిచేయడం. ఇప్పటికైనా ప్రజా స్వామిక ప్రభుత్వాలు మహనీ యుల స్ఫూర్తి ఆధారంగా వారి ఆశయాలను కొనసాగించినప్పుడే వారికి ఇచ్చే నిజమైన నివాళి. కానీ వారి జయంతి, వర్ధంతి నాడు ఆడంబరాలతో వారి విగ్రహాలను పూలమాలలతో సత్క రించి, వేదికనేక్కి ఊకదంపుడు ఉపన్యాసాలతో ఉపయోగం ఏముంటుంది. ●

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగువారి భాగస్వామ్యం



రామ కిష్టయ్య సంగనభట్ల

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6న మహాత్మాగాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్యపరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచిపోలేని నేపథ్యం. భారతదేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మాగాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మాగాంధీ ప్రారంభించిబడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్‌కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లించేందుకు నిరాకరించి, మార్చి12, 1930న చేపట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటున్నారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమంనుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్‌లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూసాగింది. కనుక దీనికి ఉప్పుసత్యాగ్రహకార్యక్రమంగా పేర్కొంటారు. కోట్ల మంది భారతీయులపై బ్రిటిష్ రాజ్‌వేసే ఉప్పు పన్నును వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండియాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920-22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ వారు పన్ను ఆదాయంలో 8.2 శాతం వరకు ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ 'గాలి, నీరూ ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం' అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ



శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5న వార్తా పత్రికలు రాశాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12న అహ్మదాబాదులోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మాగాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్‌లోని దండి వద్ద ఉప్పు తయారు చేశారు. మహాత్మాగాంధీ తన 79 మంది సత్యాగ్రహ వలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్‌వారు గాంధీని మార్చి 5, 1930న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80వేలకుపైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షలకొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితోపాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రాంతం నుంచిదండి మార్చిలో గాంధీతోపాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీసిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన ఆక్కడే మరణించారు. ఉప్పుసత్యాగ్రహం సమయంలోనే కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి, వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరో తెల్పుడి' అనే గేయ కవితను రాశారు. మాక్సింగోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈఉద్యమ సమయంలోనే దేశద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భంలోనే కేంద్ర శాసనసభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటా చలం రాజీనామానాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లంఘించి బులుసు సాంబమూర్తి ఉన్నవ లక్ష్మీనారాయణ, ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు. ●

# అవగాహన....లో జగ్జీవన్‌రామ్ జయంతి

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : సామాజిక,రాజకీయ బానిసత్వం పై జీవితాంతం యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఆయ అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడని,అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.బుధవారం ఉదయం రింగురోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థకార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ సాంఘీక సంస్కరణల కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి జగ్జీవన్‌రామ్ అన్నారు.కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అవగాహన సంస్థ సభ్యులు ఆర్.వెంకటరత్నం,ఎల్.మురళీకృష్ణ,దేవదాసు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# విజయవాడ వార్త



# బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలు

విజయవాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ఎపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేదర సురేష్ కుమార్, సమతా సైనిక్‌దళ్ ఏపి చీఫ్ అడ్వయిజర్ డాక్టర్ సంకె విశ్వనాథం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి



జేజేలు పలికారు. ఆ క్రమంలో మేదర సురేష్ మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాలు ఎంపిగా, 30 కేంద్రమంత్రిగా, మొదటి కార్మిక శాఖ మంత్రిగా, దళిత ఉపప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి, సుమారు 76 సంవత్సరాల రాజకీయ జీవితంలో దళితాభివృద్ధికి ఆయన ఎంతో పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఫ్యామిలీ డాక్టర్ కు శ్రీకారం

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్5,ప్రభాతవార్త:** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని నేడు ప్రారంభించనున్నారు. కాగా బుధవారం ఆ ఏర్పాట్లన్నింటిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంనుంచి భారీగా జనసమీకరణ కోసం మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు విడదల గోపి, మిగిలిన ప్రజా

**చిలకలూరిపేట వేదికగా ప్రారంభించనున్న సిఎం జగన్**
**సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు: మంత్రి రజనీ**



ప్రతినిధులు కృషి చేస్తున్నారు. అన్ని గ్రామాలకు సంబంధించిన సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలను తరలించేదానికి భాద్యతలను వారికి అప్పచెప్పారు. అదేవిధంగా పట్టణం, మండలంలో డ్వాక్రా మహిళలను తరలించడానికి వాహనాలను సిద్ధం చేశారు. ప్రతి సచివాలయ పరిధిలో 3బస్సులను ఎర్పాటు చేశారు. ఈ భాద్యతలను మెప్మా ఎపిఎంలు, వార్డు, గ్రామ సచివాలయ ఎడ్మిన్లకు అప్పచెప్పారు. కాగా ముఖ్యమంత్రి హోదాలో వైఎస్



జగన్మోహన్‌రెడ్డి చిలకలూరిపేట నియోజకవర్గానికి 3సార్లు వచ్చినా, చిలకలూరిపేట పట్టణానికి తొలిసారిగా రానున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి హామీలు ఇస్తారో, అభివృద్ధికోసం ఎటువంటి ప్రకటన చేస్తారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కృష్ణలంక సిఐకి నగదు బహుమతి



విజయవాడ క్రైం,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు సౌత్ డివిజన్ పరిధిలో ఏసిపి డాక్టర్ బి.రవికిరణ్ అధ్వర్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి పలు బైక్ చోరీ కేసులలో నిందితుడిని పట్టుకున్న సౌత్ ఏసిపి డాక్టర్ బి.రవికిరణ్, కృష్ణలంక సిఐ దుర్గారావు,క్రైం ఎస్ఐ కృష్ణబాబులను సిపి క్రాంతి రాణా టాటా బుధవారం అభినందించి వారికి నగదు అవార్డును అందచేశారు. వీరితో పాటు హెచ్ కానిస్టేబుల్ ప్రసాద్,కానిస్టేబుల్ ఈశ్వర్‌లను ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డును అందచేశారు.

# ఇంటివద్దకే ఫినో బ్యాంక్ సేవలు

విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : గంటల కొద్ది బ్యాంకు లైనులలో నిల్చోవలసిన పనిలేకుండా, అసలు బ్యాంకుకే వెళ్లకుండా ఇంటి వద్దకే “ఫినో” బ్యాంకు సేవలు లభిస్తున్నాయి. ఒక ఫోన్‌కాల్‌తో లోకల్ ఏజెంట్ మీ దగ్గరకు వచ్చి బ్యాంకు విత్‌డ్రా నుండి పొదుపుతో సహా ఐదు నిముషాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తారని “ఫినోబ్యాంక్” పశ్చిమ, దక్షిణ బ్రాంచ్‌ల అధికారి హిమాన్షు మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు.. టైమ్ హాస్పిటల్ వద్ద అశోక్‌నగర్ కెనరాబ్యాంక్ పైన నూతన




బ్రాంచ్‌ను జోనల్ హెడ్ ఇనాయతుల్లా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుత ఎటిఎమ్ సేవలు, పొదుపు ఖాతాలు, సంక్షేమ చెల్లింపులు, రైతు బంధు, వితంతు పెన్షన్‌లు, వృద్ధాప్య పెన్షన్లు, మొబైల్ రీచార్జ్, కరెంట్ బిల్లులు, ఇంటిపన్నులు మొదలైనవి తేలికగా ఇంటివద్దనే బ్యాంకు సేవలు లభిస్తాయన్నారు. కేవలం ఆధార్ ద్వారానే 5 నిముషాల్లో అక్కౌంట్ ఓపెన్ చేసుకొని స్పాట్‌లోనే ఏటిఎమ్ కార్డు పొందవచ్చని అన్నారు. 5వరకు ఉచిత విత్‌డ్రాల్స్ చేసుకొనవచ్చునని, సంవత్సరానికి రూ.450/-లతో 2లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు.

# ‘బడుగువర్గాలకు స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్‌రామ్’



గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : తొలి కార్మికశాఖ మంత్రిగా బాబు జగ్జీవన్‌రామ్ కార్మికుల ఫక్షాన ఎన్నదగిన సంస్కరణల్ని తీసుకొచ్చారని హైకోర్టు న్యాయమూర్తి ఎం.గంగాధం రావు అన్నారు.బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల్లో బుధవారం జగ్జీవన్ రామ్ జయంతి సభ జరిగింది.శ్రీ జాషువా సాహితీ కళాపీఠం ఆద్వర్యంలో జరగిన ఈ సభకు కళాపీఠం కన్వీనర్ నెలకుర్తి విల్సన్‌బాబు అధ్యక్షత వహించారు.విల్సన్‌బాబు అధ్యక్షత వహించిన ఈ జయంతోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తి ఎం, గంగాధర్‌రావు మఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్‌రామ్ అంటరానివారి శ్రేయస్సుకోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.న్యాయవాది గద్దం ఎలీషా,కొండ బాబు,కె.బాబురావు చందోలు శోభారాణి,కొరిట్టపాటి పావని, జిల్లాలోని దళిత నాయకులు ప్రముఖులు పలు విద్యార్థి ఉద్యోగ సంఘాల దళిత నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



గుంటూరు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలకసంస్థ ప్రాథమిక పాఠశాల 88 వెంగళరావునగర్‌లో బుధవారం మాజీ ఉప ప్రధాన మంత్రి,దళిత నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇంజనీర్ సేతు బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యా కమిటీ చైర్మన్ చందు పవన్ కుమార్ మెంబర్లు పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. నేటి భారత్ భవిష్యత్తుకు ఘనమైన పునాది వేసిన ఘనత వారిదేనని వారి కృషిని కీర్తిని స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ కొనియాడారు.



గుంటూరు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : పరిపాలనా దక్షుడు బాబు జగ్జీవన్‌రామ్ ని ఆదర్శంగా తీసుకోవాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.బుధవారం స్థానిక అరండల్‌పేట 13/3లోని భీమ్ భారత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి కార్యక్రమం జరిగింది. భీమ్ భారత్ నాయకులు దొడ్డ రాజేంద్రప్రసద్ అధ్యక్షత వహించారు. జెడి ఎ ఎసీ ఎ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్,, న్యాయవాది ఎం.సుబ్బారావు,భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు ఎస్‌కె బాజీ,చేవూరి కోటేశ్వరమ్మ,కోడెల లక్ష్మీ ప్రసంగించారు.



మేడ్ ఆధ్వర్యంలో : గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని హిందూ కళాశాల కూడలి వద్ద ఆయన విగ్రహానికి మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ ఏపి (మేడ్) సారథ్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, బబ్లు నాయక్ శ్యామ్‌సుందర్,పొన్నాల ఆనంద్,పురుషోత్తం,దాసరి జాన్‌బాబు, గనిక ఝాన్సి,పూనూరి నాగేశ్వరరావు,బందెల బాలాజీ పాల్గొన్నారు.



గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికి



ఆదర్శమని ఎమ్మెల్యే ముస్తఫా,మార్కెట్ యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని పురస్కరించుకొని హిందూ కాలేజీ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా,మిర్చి యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గుంటూరు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : శ్రీవికాస్ మోడల్ స్కూల్ ఆవరణలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి శ్రీవికాస్ విద్యా సంస్థల డైరెక్టర్ దాసరి రాజామాష్టారు పూలమాలలు వేశారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : అణగారిన వర్గాల,దళితుల పక్షపాతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి.అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,పరిశోధక విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.సిడిసిడీన్ ఆచార్య కె.మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీడిఈ డైరెక్టర్ ఆచార్య భట్టు నాగరాజు,పిజి పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య ఉదయ్ కుమార్,అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్, అశోక్ కుమార్,ఈసి మెంబర్ ఆచార్య సరస్వతా రాజు అయ్యర్,డాక్టర్ అబ్రహం లింకన్,ఆచార్య సత్యనారాయణ డాక్టర్ సోమశేఖర్,వికాస అధ్యక్షుడు అనిల్‌కుమార్,సీఈ నరసారెడ్డి,ఏసిఈ రెడ్డి ప్రకాష్,మహిళా ఉద్యోగినుల ప్రతినిధి కొలికపూడి శైలజ,ఎస్‌సీ యూనియన్ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయి బార్బర్ షాపు ఏర్పాట్లు వెంటనే నిలిపేయాలి

**.. ఉమ్మడి కృష్ణాజిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ‘తరిగొప్పల’ డిమాండ్**

ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిచిన కాంప్లెక్స్‌లో విజయవాడ పట్టణానికి చెందిన ఒక వ్యాపారవేత్త రూమ్ అద్దెకు తీసుకొని కార్పోరేట్ స్థాయిలో నెలకొల్పబోయే బారబ్బర్ షాపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కృష్ణాజిల్లా నాయీ బ్రాహ్మణం సంఘం అధ్యక్షుడు తరిగొప్పుల హుస్సేన్



**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న నాయీ బ్రాహ్మణులు.కొత్త కాంప్లెక్స్ వద్ద నిరసన, ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం,**

ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణులు బుధవారం కొత్త కాంప్లెక్స్ వద్ద నిరసన ఆందోళన జరిపారు. ఈ గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్ స్థాయిలో బార్బర్ షాపు ఏర్పాటు చేయడం వల్ల సుమారు 50 సంవత్సరాల పైగా బడ్డీకొట్లలో హెయిర్ కటింగ్ సెలూన్‌లు ఏర్పాటు చేసుకొని జీవించే నాయీ బ్రాహ్మణుల కులవృత్తి కుంటుపడి జీవనోపాధి కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హుస్సేన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చీమలపాడు సెంటర్‌లో చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం గ్రామాలకు చెందిన నాయీ బ్రాహ్మణులు సుమారు 30 మంది కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ కార్పోరేట్ స్థాయిలో కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేస్తున్న బార్బర్ షాపును వెంటనే నిలిపివేసి గ్రామీణ ప్రాంతాల్లో బడ్డీ కొట్లలో కులవృత్తి చేసుకొని జీవిస్తున్న నాయీ బ్రాహ్మణులకు తగు న్యాయం చేసి ఆదుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధికి హుస్సేన్ ఆధ్వర్యంలో తిరువూరులో వినతిపత్రం అందచేశారు. ఇంకా ఈ తాడికొండ వెంకటేశ్వరరావు, చందర్లపాటి నాగరాజు, సుంకర జమలయ్య, శ్రీనివాసరావు, భిక్షం, జమలయ్య, మాదవ, చింతపల్లి నరసింహారావు,నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ‘కంచి’ మృతిపట్ల సంతాపం

ఎ కొండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : ఎపి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ ఉడా మాజీ చైర్మన్, కంచి రామారావు అకాలమృతి చెందగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎ కొండూరు మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ (దొరగారు) బుధవారం తిరువూరు పట్టణంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బలుమూరి నాగపద్మ, రమేష్ దొరగారు వెంట తెలుగుదేశం పార్టీ శ్రేణులు అక్షింతల నరసింహారావు, అక్కసాని అంజయ్య, అకసాని మారేశ్వరరావు, జక్కా కొండబాబు, పోతిన శ్రీనివాసరావు నివాళులర్పించారు.



# సిఎం జగన్ సభను జయప్రదం చేయాలి: వైకాపా పిలుపు

చిలకలూరిపేట,ఏప్రిల్5,ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గారి ఆధ్వర్యంలో నేడు జరగనున్న ప్యామిలిడాక్టర్ వైద్య విదానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా వైసిపి పార్టీ నాయకులు కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ



జగనన్న ఆలోచనలకు ప్రతిరూపం ఫ్యామిలిడాక్టర్ వైద్య విధానం అని, ముఖ్యమంత్రి మండలంలోని లింగంగుంట్లలో నేడు ప్రారంభం చేయనున్న సందర్భంగా వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, స్టేట్ మైనారిటి సెల్ డైరక్టర్ షేక్ దరియావలి, సొసైటి చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, బాజీ, 18వ వార్డు పార్టీ ఇన్‌చార్జి సాపా సైదావలి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాదం, మార్కెట్ యార్డ్ డైరక్టర్ దేవరకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందం ప్రకారమే నిర్ణయాలు తీసుకోవాలి: అమరావతి జేఏసి

తుళ్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః రాజధాని కోసం తాము భూములు ఇచ్చినప్పుడు ఒప్పందం ప్రకారమే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని అమరావతి జేఏసీ నేత ధనేకుల రామారావు అన్నారు. బుధవారం వెలగపూడిలోని అమరావతి జేఏసీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనేకుల రామారావు మాట్లాడుతూ రాజధానిలో ఉన్న పేద వారికి 5400 టిడ్కో గృహాలు ఇవ్వగా ఈ ప్రభుత్వం కనీసం వాటిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లకు సీఆర్‌డీఏ భూములను అప్పగిస్తే.. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చి అభివృద్ధి జరిగితే వారికి నివాసం ఎక్కడ కల్పిస్తారన్నారు. అమరావతి జేఏసీ నేత పులి చిన్న మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గుండాలైన 54,000 మందిని వేర్వేరు జిల్లాల నుంచి తీసుకొచ్చి రాజధానిలో ఇళ్ల స్థలాలను కేటాయించి రైతులపై దాడులు చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వారికి ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇక్కడే ఓట్లు పుట్టించి అమరావతిలో అలజడి సృష్టించడానికి పన్నాగం పన్నారన్నారని విమర్శించారు. అమరావతిలో ఉన్న నిజమైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే తాము స్వాగతిస్తామని తెలిపారు. దళిత జేఏసీ అమరావతి కన్వీనర్ గడ్డం మార్టిన్, దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో 54 వేల మందికి ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు వారి సొంత గ్రామాల్లో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని మండిపడ్డారు.



# అణచివేతకు గురైన వర్గాల అభివృద్ధికి జగజ్జీవన్‌రామ్ కృషి

**కొల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** దళితులు, బిసిలు, అణచివేతకు గురైన వర్గాల అభివృద్ధికి మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ విశేష కృషి చేశారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. బుధవారం కొల్లూరులో బాబూ జగజ్జీవన్‌రామ్ 115వ జయంతి సందర్భంగా ఆయన




విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు గురైన వర్గాల హక్కుల సాధనకు నిరంతరం పోరాటాలు, ఉద్యమాలను నడిపారన్నారు. కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఆదర్శనీయుడు అని కొనియాడారు. భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించటంలో, కార్మిక చట్టాలను రూపొందించటంలో జగజ్జీవన్‌రామ్ పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాలమధుసూధన్‌ప్రసాద్, ఎస్ రాఘవరావు, గొరిగపూడి ప్రసాద్,బుర్రి జగన్, యడ్ల శ్రీనివాస్, మున్నంగి విజయ్, పెదపూడి నాగరాజు, కొమ్ము తులామాన్, సింహాద్రి సుబ్బారావు, ఆలూరి సుందరావు, కొండూరి సురేష్, కొల్లూరు మండల గ్రామ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయాలు చట్టరీత్యా నేరం

-అర్బన్ సిఐ మాతంగి బాబి



**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** అక్రమ మద్యం విక్రయాలు నిర్వహించడం, అక్రమ మద్యం కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని అర్బన్ సిఐ మాతంగి బాబి అన్నారు. అర్బన్ పోలీసులకు వచ్చి సమాచారం మేరకు సిఐ బాబి, ఎస్సై రామబ్రహ్మం, సిబ్బంది ఇంటూరు ఆటో స్టాండ్‌లో అక్రమ మద్యం బాటిళ్ళు ఉన్నట్లు గుర్తించారు. అమర్తలూరు మండలం, బోడపాడు గ్రామానికి చెందిన అమర్తలూరి సాంబశివరావు వద్ద నుంచి 29 బ్రిలియంట్ బ్లెండ్ మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని సాంబశివరావును అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జగ్జీవన్‌రామ్ మార్గం అనుసరణీయం

- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్



**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** సమ సమాజస్థాపన కోసం కృషి చేసిన కృషీవలుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. బాబూజగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషమైన కృషి చేసిన ఘనత స్వర్గీయ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో




ఆయన పాల్గొని మాట్లాడారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, భారతదేశ మొట్టమొదటి క్యాబినెట్ కార్మికశాఖామంత్రిగా, ఉపప్రధానమంత్రిగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బుడ్డా బీరయ్య, బొర్రు రామారావు, తోటకూర నరేష్, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి, ఆకుల సాంబశివరావు, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో....**కుల రహిత సమాజస్థాపన కోసం అహరహం పాటుపడిన నాయకుడు స్వర్గీయ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ అని జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం పరితపించిన వ్యక్తి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌లు సూచించిన సామాజిక న్యాయం జరగాలంటే తప్పని సరిగా జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీకి అధికారాన్ని కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఇప్పటి వరకు అనేక పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. ప్రజలకు అవసరమైన సుపరిపాలన అందించే సత్తా జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఉందని ప్రజానీకం నమ్ముతున్నారని, 2024లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యరసాని నాగభూషణం, మిర్యాల చంద్రకాంత్, తోట నాగరాజు, తాళ్ళూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, వల్లంశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తును విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** ఈ నెల ఏడవ తేదీ నుంచి ప్రారంభం కానున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను



ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి వార్డు, సచివాలయ పరిధిలో విరివిగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతంలో 84శాతం, పట్టణ ప్రాంతంలో92శాతం హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్ళడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా జగనన్నే మా భవిష్యత్తు అని ప్రజానీకం నమ్ముతున్నారని, వారి నమ్మకాన్ని తప్పకుండా నిలబెడతామన్నారు. ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, ప్రతి వాలంటీర్‌కు ఇద్దరు గృహసారదులను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది 1.65కోట్ల గృహాలకు వెళ్ళి ప్రభుత్వ తీరును వివరిస్తారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పారదర్శకతకు, విశ్వసనీయతకు మారుపేరుగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. పేదలకు లబ్ది చేకూరే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పథకాలను అమలు చేస్తుంటే టిడిపి లేనిపోని, పొంతనలేని విమర్శలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), సర్పంచులు భవనం వంశీరెడ్డి, కందుల వెంకటసుబ్బారావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల రామమోహన్, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# జగ్జీవన్‌రామ్‌ను అదర్శంగా తీసుకోవాలి

**బాపట్ల. ఏప్రియల్5, ప్రభాతవార్త :** తారతమ్యాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు మీ పిల్లలను నైతిక విలువలతో పెంచాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. స్థానిక జిల్లాకలెక్టర్ కార్యాలయంలో సాంఘీకసంక్షేమ సంఘం అద్వర్యంలో జగ్జీవన్‌రావ్ 115 జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్‌ను అదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆయన ఎదుర్కొన్న ఎన్నోసమస్యలు బలహీన వర్గాలకు ఉండరాదని ఎంతో కష్టపడి అత్యున్నత పదవులను అదిరోహించారన్నారు. బడుగు బలహీన వర్గాలంతా ఆర్థికంగా



ఎదగాలని ఎన్నో ఉద్యమాలు చైతన్య కార్య క్రమాలు చేపట్టారన్నారు. విద్యార్ధిదశ నుంచే రాజకీయ నేతగా ఎదిగినప్పటికి ఎన్నో పరిస్దితులను అధిగమిస్తూ ఉన్నత స్థాయికి చేరటంతోనే దేశ ప్రజలల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయనస్పూర్తితో ఐక్యమత్యంగా ఉంటూ బలమైన సమాజంగా ఎదగాలని అమె తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశిజ్యోతి మాట్లాడుతూ సమానత్వంతోనే సా వ్తతంత్ర ఫలాలు అందరికి అందుతాయన్నారు. దేశ అభివృద్ధిలోనూ ప్రజలను చైతన్య పర్చటంలో జగ్జీవన్‌రావ్ సఫలీకృతులయ్యారన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా వేడుకలుజరుపటం సంతోషదాయకం అన్నారు. ఆర్‌డీవో జి.రవీందర్ మాట్లాడుతూ జాతీ సంపద ,జాతీయ నాయకులైన జగ్జీవన్‌రామ్‌కు కులాలను అపాదించటం చాలా బాధాకరం అన్నారు. కుల,మతాలు,అనిచివేత, మహిళావివక్షత,అంటరాని తనానికి కే ంద్రబిందువైన బీహార్ లో జన్మించిన జగ్జీవన్‌రామ్ నేటి సమాజానికి మార్గనిర్ధేశికుడైయ్యారన్నారు. దళితసంఘాల నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న అవార్డు ప్రకటించేలా జిల్లా కలెక్టర్‌కేంద్రానికి లేఖ రాయాలన్నారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘాల నాయకులు చార్వాక,పల్నాటి శ్రీరాములు,మాల్యాద్రి,నాగమల్లి,రత్నకుమార్, రవికుమార్,వందనం,కె.శ్రీనివాసరావు, వసతిగృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల తహశీల్దార్‌గా సుధారాణి



**బాపట్ల. ఏప్రియల్5, ప్రభాతవార్త :** బాపట్ల తహశీల్దార్‌గా చిన్నం సుధారాణి బాధ్యతలు బుధవారం చెపట్టారు. ప్రస్తుతం బాపట్లతహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కవిత పిట్టలవానిపాలెం మండలం తహశీల్దార్‌గా బదిలీఅయ్యారు. ఈ మేరకు పిట్టలవానిపాలెం మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సుధారాణిని బాపట్ల తహశీల్దార్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్వర్వులు అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ సుధారాని మాట్లాడుతూ బాపట్ల మండల ప్రజలకు తమ కార్యాలయానికి సంబందించి ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తమను కలవవచ్చునన్నారు. సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. సిబ్బ ంది సహకారంతో మండలాన్ని అభివృద్ధి పదంలోనడిపించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. రైతులు,మండల ప్రజలు సమస్యల పరిష్కారానికి తమ దృష్టికి తీసుకువాలని అమె తెలిపారు.

# దళితులను కించపరిచే విధంగా కోనా మాట్లాడటం తగదు

**బాపట్ల. ఏప్రియల్5, ప్రభాతవార్త :**

బాపట్ల పార్లమెంట్ స్థానాన్ని ఎస్సీలకుకేటాయించటం చారిత్రాత్మక తప్పిదం అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడటం హేయమైన చర్య అని అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు అన్నారు. బాపట్లజిల్లా అవిర్భావ సభలో ఎమ్మెల్యే కోనా రఘుపతి చేసిన వాఖ్యలకు నిసరగా అంబేద్కర్ యువజన సంఘం అద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో సుమారుగా ఎస్సీ సామాజిక వర్గం 50వేల ఓట్లు ఉన్నాయన్నారు. అయినప్పటికి ఎప్పుడూ బాపట్ల ఎమ్మెల్యే సీటు కావాలని ఏ రాజకీయ పార్టీ నాయకుల వద్దకు వెల్లలేదన్నారు. అటువంటిది మూడు వేల ఓట్లు ఉన్న వ్యక్తి శాసన సభ్యులుగా ఉంటూ ఎస్సీలను కించ పరిచే విధంగా మాట్లాడటం సరైన పద్దతికాదన్నారు. బాపట్ల పార్లమెంట్‌లో ఏడు నియోజకవర్గాల్లో గ్రానైట్ ఇండస్ట్రీలు ఎక్కువగా అదాయం వచ్చే నియోజకవర్గం సంతనూతలపాడుఅ ని అన్నారు. అ నియోజకవర్గాన్ని బాపట్ల నియోజకవర్గంలో ఎందుకు కలపలేదన్నారు. ఈ నియోజకవర్గంలో 2వేల ఓట్లు ఉన్నా మీ సమాజిక వర్గంలో సగబాగం బిజేపికి వేస్తారన్నారు. అటువంటిది వైసిపి పార్టీని ఎక్కువగా అదరించేది ఎస్సీలేనని గుర్తించుకోవాలన్నారు. అటువంటి ఎస్సీల ను చులకన బావంతో మాట్లాడటం సరైన పద్దతికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం జిల్లా కేంద్రంగా చేస్తానని ప్రకటించిన నేపద్యంలో బాపట్ల జిల్లాగా ఏర్పడిందన్నారు. అటువంటిది మీరు పెట్టె ప్రతి సభలో బాపట్ల జిల్లా నా వలన నా కుటుంబం వలన వచ్చిందని చెప్పడం ఎంత వరకుసమంజసం అని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి మీద అభిమానం ఉండబట్టే నియోజకవర్గంలోని ఎస్సీలు మీ వెంట తిరుగుతున్నారని గుర్తుచేసుకోవాలన్నారు. అంతేకాని మీ గొప్పదనం ఏమి లేదన్నారు. మరోకసారి ఎస్సీలను కించిపరిచే విదంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. బాపట్ల నడిబొడ్డున 25అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అన్నం సతీష్ పెట్టగలిగారన్నారు. మీరు ఉన్న విగ్రహాలను తీసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. జేడి శీలం గురించి మాట్లాడే అర్హత శాసన సభ్యునికి లేదన్నారు. జేడి శీలం రాజ్యసభ సభ్యులుగాఉన్నప్పుడు ఎన్నో తాగునీటి ప్లాంట్‌లను నిర్మించారన్నారు. పట్టనంలోనికాసా కార్యాలయం ప్రాంగణంలో నిరుద్యోగులకు ఉపాది కల్పనలో ఎన్నో శిక్షణా కార్యక్రమాలు ఇప్పించి ఉపాధి కలి ్పంచారన్నారు. కోనాప్రభాకరరావు అధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల భూములు,ఇంజనీరింగ్ కళాశాల భూములు లాగేసుకున్నది మర్చిపోయారా అనిప్రశ్నించారు. ఇక నుంచి ఎస్సీల గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు.

# చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్‌రామ్

**బాపట్లరూరల్, ఏప్రియల్05, ప్రభాతవార్త :**

స్వాతంత్ర సమరయోదుడిగా దళిత జాతి అభ్యున్నతే ధ్ యేయంగా అవిశ్రాంతగా కృషి చేసిన మహానీయులు జగ్జీవన్‌రామ్ అని బాపట్ల నియోజవకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశననరేంద్రవర్మ అన్నారు. స్థానిక పారీ ్ట కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి సందర్భంగా



ఆయనచిత్రపటానికి టిడిపి అధ్వర్యంలో బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో వరుసగా 30 సంవత్స రాలు ఎంపిగా, తొలి దళిత ఉప ప్రధానిగా అతి పిన్నవయస్సులో నే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర ఆయన సొంత చేసుకున్నారన్నారు. సమాజంలోని అణగారిన ,అణగారిన వర్గాలకు నిజమైన చాంపియన్ అయన జీవితాంతం వివక్ష అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక అభ్యున్నతికి అంకితమయ్యారన్నారు. దళితజాతి అభివృద్ధి కోసం అణగారిన వర్గాలకు నాణ్యమైన విద ్యను అందించేందుకు అయన అనేక విద్యా సంస్థలను స్థాపించారన్నారు. ఆయన ఎంతో నితీ విలువల కల్గిన వ్యక్తి అని అన్నారు. తన సూత్రాలపై ఎప్పుడూ రాజీపడలేదన్నారు. వ్యతిరేకత ప్రతికూలతలను ఎదుర్కొన్నప్పటికి అతను,నమ్మిన దాని కోసం ఎల్లప్పుడూ నిలబడ్డారన్నారు. భారత రాజకీయాలకు ,సమాజానికి ఆయన చేఉసిన కృషి ఎనలేనిదన్నారు. నాణ్యమైన,సమానమైన సమాజాన్ని నిర్మించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనికుడు అని అన్నారు. ఆయన ఒక అద్భుతమైన నాయకుడని ఆయన జీవితం కృషి ఈనాటికి మనకుస్పూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకువెల్లెందుకు కట్టుబడి ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఓట్లతో గెలిచిన కోన నేడు వారిని అవమానించే విదంగా మాట్లాడటం సరైనదికాదు

**బాపట్ల. ఏప్రియల్5, ప్రభాతవార్త :**



దళిత ఓట్లతో గెలిచిన కోన నేడు వారిని అవమానించే విదంగా మాట్లాడటం సరైనదికాదని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానికపారీ ్ట కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేగేశన మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ రిజర్విడ్ చేయడం చారిత్రక తప్పుఅని అహంకారపూరితంగా మాట్లాడిన బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి దళితులనుఅ వమానించినట్లేనన్నారు. కోనా వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం దళితులకు ఇచ్చిన హక్కుల ప్రకారం వారికి అవకాశాలు కల్పిస్తుంటే కోనా వాఖ్యలు వారు రాజకీయంగా ఎదగకూడదు అనేలా ఉన్నాయన్నారు. దళితుల పార్టీ అనే ప్రగల్భాలు పలికే వైసిపి పార్టీ నిజస్వరూపం ఏంటి అనేది కోనా మాటల ద్వారా అర్ధమవుతుందన్నారు. దళితులు అంటే మీ కింద బానిసలుగా ఉండాలి అనేది మీ ఉద్దేశ్యమా,దళితులు రాజకీయంగా వృద్ది చెందకూడదా,ఇదేనా మీ విధానం అని ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రశాంతంగా ఉన్న బాపట్ల ప్రజల మద్య కుల కుంపట్లు రాజేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్న కోనా తీరు గర్హనీయమన్నారు. ఖచ్చితంగా రాబోయేరోజుల్లో దళితులు కోనాకు తగిన బుద్ధి చెప్పి రాజకీయ సమాది కడతారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మంచి సమాజ నిర్మాణానికి సాహిత్యం ఎంతగానో దోహదపడుతుంది

**బాపట్ల. ఏప్రియల్5, ప్రభాతవార్త :**



మంచి సమాజ నిర్మాణానికి సాహిత్యం ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయింత్రం వైఎస్సార్ కడప జిల్లా కాశీనాయన మండలం రంపాడు పాపిరెడ్డిపాలెంకు చెందిన రచయిత,బాపట్ల సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ బిజవేముల రమణారెడ్డి రచించిన ఏటిజేడలు పుస్తకాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి,విద్యాశాఖా మంత్రి బోత్స సత్యనారాయణ,మాజి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్సీ రామసుబ్బారారెడ్డిలు అవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక ృష్ణారెడ్డి మాటా ్లడుతూ సాహిత్యం తెలుగు భాష అభివృద్ధికి తోడ్పడటంతో పాటు సామాజిక విలువలను నేర్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న సమయంలో కొంత సమయాన్ని పుస్తకాలు చదవడానికి ఉపయోగించాలన్నారు. ఈ సందర్బంగా పుస్తకరచయిత రమణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించి సాహిత్య సేవలో ముందుకు సాగాలని,సాహిత్య రంగంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అకాంక్షించారు.

# భారతీయ వికాసంకు ఆదర్శం గోమాత

**మంగళగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**

పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం గోశాలను మంగళవారం రాత్రి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి సందర్శించారు. మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం,సుధారాణి దంపతులు మందిరం మర్యాదలతో స్వామిజీకి స్వాగతం పలికారు. స్వామీజీ గోశాల్లోని గోవులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ భారతీయ విశ్వాసం,భారతీయ విజ్ఞనం భారతీయ వికాసానికి ఆదర్శంగా కామధేను స వ్రరూపం ఉంటుందన్నారు. గో క్షీరము,నెయ్యి దేవాలయాలకు,భక్తుల ఇళ్ళకు ఇవ్వడం అనేది సనాతన సంస్కృతికి ద్రోహం చేసే విధంగా ఉంటుందన్నారు. మన భారతీయ పరంపరలో ముఖ్యంగా గోపూజ అనేది ప్రతి దేవాలయంలో చేయాల్సి ంది ఒకటన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖశాంతులతో ఉండడానికి గోసంపదలను కాపాడటానికి అందరూ ధ్యానము,యోగదానము చేయాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నివేదనలకు ఉపయోగించే పదారా ్ధలు ప్రకృతి ఆధారిత వ్యవసాయం నుంచి వచ్చిన ద్రవ్యాలను వాడుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్స హించాలన్నారు. మన భారతీయ సంస్కృతిలో ప్రకృతిని కాపాడటం పంచభూతాలైన గాలి,నీరు,మట్టి కలుషితం లేకుండా శుభ్రమైన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. మందిరం కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు,రాధిక దంపతులు పర్యవేక్షించారు..

# ఘనంగా జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలు



**తాడేపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలు ఎమ్మార్పిఎస్ అమరావతి రాజధాని కమిటీ టిడిపి జగ్జీవన్‌రామ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రిటైర్డ్ డిఐజి రిజిస్ట్రేషన్స్ డిపార్ట్‌మెంట్ చావలి బాలస్వామి మానవహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు జి.శ్రీనివాసరావులు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమా ర్పిఎస్ నాయకులు సర్కులర్ నాగయ్య మాదిగ,విగ్రహ కమిటీ కన్వీనర్ చిలుకూరి నాగరాజు,వరికుంట రోశయ్య,నంబూరు ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలు పాడైన రైతు మందా నాగేశ్వరరావుకు ఆర్థికసాయం



**తాడేపల్లి., ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెద్దవడ్లపూడి దళితవాడలో రెండు కిడ్నీలు పాడైన రైతుమందా నాగేశ్వరరావుకు రిటైర్డు డిఐజి రిజిస్ట్రేషన్ డిపార్ ్టమెంట్ చావలి బాలసా ్వమి ఆర్థిక సాయం అందించారు. బుధవారం పెదవడ్లపూడిలో జరిగిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన రెండు కిడ్నీలు పాడై తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్న వ్యవసాయ రైతు మందా నాగేశ్వరరావు గురించి స్థానికులు శీలం సింధు,దేవరకొండ జ్యోతి ల నుండి తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

# గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ 115వ జయంతి

**కొల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బాబూ జగజ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గంలోని జంపని, వేమూరు, వరహాపురం, ఈపూరు, కొల్లూరు, రాచూరు, చుండూరు, మూల్పూరు గ్రామాల్లో బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. వేమూరు మండలం వెల్లబాడు, చుండూరు మండలం ఆలపాడు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి విగ్రహనిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. జగజ్జీవన్‌రామ్ ఆమూల్య రత్న బిరుదాంకితుడైనాడన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఇమడలేక ఇందిరాగాంధీని ఎదిరించి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పార్టీని స్థాపించాడన్నారు. 52 సంవత్స రాలు పార్లమెంట్ సభ్యునిగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు యన్నం సురేష్, క్రాప నాని, యానాది మహానాడు రాష్ట్ర కన్వీనర్ కురేటి మాణిక్యారావు, బిసి సంఘం నాయకులు పరిశా వీరాంజనేయులు గౌడ్, లుక్కా గోపి గౌడ్, ఐజక్, కాళహస్తి, గోపి, దుండుపాలెం ముత్తయ్య, చేబ్రోలు బోడియ తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరు దళితవాడకు చెందిన మేరకనపల్లి ప్రభాకరరావుకు చెందిన పూరిల్లు బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది. ప్రభాకరరావు కుటుంబానికి రూ.10వేలను మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆయన కుటుంబానికి అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యనిర్వహణకార్యదర్శి బుర్రి జగన్, వేమూరు నియోజకవర్గ ఐటిడిపి అధికార ప్రతినిధి యడ్ల శ్రీనివాస్, మున్నంగి విజయ్, సింహాద్రి సుబ్బారావు, ఆలూరి సుందరరావు, కొల్లూరు ప్రసాద్, కొమ్ము తులామాన్ తదితరులుపాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 7వతేదీ నుంచి 20వ తేదీ వరకు 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధి వివరాలు తెలియజేయాలన్నారు. పార్టీ బాగుకోసం అందరూ కృషి చేయాలని మళ్ళీ జగనన్న అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దీని కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు.



## మంచిని చూడండి...మనసారా ఆశీర్వదించండి

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న మంచిని చూసి...మంచి మనసుతో ప్రజలు ఆశీర్వదించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం పెదకూరపాడు నియోజకవర్గంలో 140వ రోజు కొనసాగింది. అచ్చంపేటలో పర్యటించిన ఎమ్మెల్యే శంకరరావు ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించే కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు, వాటి అమలు గురించి వివరించారు. మహిళలను, చిన్నారులను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పేద జీవితాల్లో వెలుగులు నింపే దిశగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు నవరత్నాలు అమల్లోకి తెచ్చారన్నారు. ప్రజల గుండెల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైకాపా పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయ ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి రజిని కృష్ణనాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, చిన్నక్రిష్ణ, అంబటి నారాయణ, జానీ, సాయిరెడ్డి, బాబు, ఆర్డోరెడ్డి, చిన్న యల్లమందయ్య, మండల పార్టీ అధ్యక్షులు చంద్రయ్య, నెల్లూరి చంద్రబాబు, కోటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ అంబటి రమేష్‌బాబు పాల్గొన్నారు.



## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**అచ్చంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండలంలోని పెదపాలెం పాల ఉత్పత్తిదారుల కేంద్రంలో పాలు పోసే కిలారి పిచ్చమ్మ గత నెల 10వతేదీన మృతిచెందారు. సంఘంలో ఆమె ఇన్సూరెన్స్ చేసియున్న మీదట ఆమె వారసురాలైన ఉప్పుగుండ్ల గంగమ్మకు సంఘం డైరీ తరపున రూ.50 వేల చెక్కును అందజేసినట్లు రెంటపాళ్ళ బిఎంసి మేనేజర్ టి.గోపి బుధవారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నరేంద్ర, అధ్యక్షులు పి.వెంకటనారాయణ, కార్యదర్శి చిరుమామిళ్ల నరసింహారావు, పలువురు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## 'పేట'కు ఇచ్చిన హామీల్లో ఏఒక్కటీ నెరవేర్చని సిఎం

### : 'జనసేన' నేత బాలాజీ విమర్శ

**చిలకలూరిపేట, ఏప్రిల్5, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా చిలకలూరిపేట బహిరంగసభలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పేటకి మళ్ళా ఎలా వస్తారని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ భాదితులకు తక్షణమే న్యాయం చేస్తామని, టిడ్కోగృహాలు అన్నింటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకర్లేదని అన్నారని లోన్‌లు అన్ని ప్రభుత్వం కట్టి మాట నిలబెట్టుకోవాలన్నారు. యడవల్లి,మురికిపూడి భూములు వారికే వెనక్కి తిరిగి ఇస్తామన్నారని అవి వారికి తిరిగి ఇవ్వాలన్నారు. ఇదే విషయాలను నేడు జరగనున్న బహిరంగసభలో ముఖ్యమంత్రికి వినతిపత్రం ద్వారా డిమాండ్లను అందచేయడం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ భాదితుల తరుపున, టిడ్కో గృహలబ్దిదారుల తరుపున జనసేన పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ప్రజలకు ఏ న్యాయం చేశారని చెప్పుకుంటారు

### : సిఎంకు 'ప్రత్తిపాటి' లేఖ



**చిలకలూరిపేట, ఎప్రిల్5, ప్రభాతవార్త:** ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానం ప్రారంభించేందుకు చిలకలూరిపేటకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పలు అంశాలపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తూ బహిరంగలేఖ రాశారు. మాట తప్పను, మడమ తిప్పను అని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చాక ఈ 4 సంవత్సరాలలో మాట తప్పుడు, మడమ తిప్పుడు ధోరణిలో పాలన సాగిస్తున్నారని తెలిపారు. నాడు ఎన్నికల హామీలలో చిలకలూరిపేట ప్రజలకు ఇస్తానన్న ఆటోనగర్ మమీ ఏమైందని, 52 ఎకరాలలో 4512 ఇళ్లు ఉచితంగా ఇస్తానన్న హామీ ఏమైందని, యడవల్లి దళితులకు ఇస్తానన్న పట్టాల హామీ ఏమైందని తదితర అంశాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రత్తిపాటి బహిరంగ లేఖలో ప్రస్తావించారు. చిలకలూరిపేట,నియోజకవర్గంలో గ్రానైట్ సంపదను దోచుకునేందుకు దళితుల భూములు, అసైన్డ్ భూములు కాజేసే లక్ష్యంతో స్థానిక మం త్రి విశేషమై కృషి చేస్తున్నారని, ఆమె కష్టానికి గుర్తింపుగా పలుమార్లు కోర్టు నోటీసులు అందుకున్నారని, మద ్యం వ్యాపారంలో పోటీలు పడకుండా అందరినీ ఒక తాటిపైకి (సిండికేట్) తెచ్చిన ఆమె కృషి ప్రశంసనీయమైనదని, గుట్టు చప్పుడు కాకుండా గ్రావెల్ వ్యాపారుల వద్ద చిన్న మొత్తంలో చేస్తున్న పెద్ద వసూళ్లు, పేదలకు ఇళ్లస్థలాల కోసం సేకరించిన భూ యజమానుల వద్ద ముందుగానే మార్జిన్ మనీకి తీసుకున్న ఖాళా చెక్కులు వంటివి ఆమె ప్రతిభకు మచ్చుతునకలుగా అభివర్ణించారు. 52 ఎకరాలలో 4512 ఇళ్లు టిడిపి హయంలో నిర్మిస్తే ఒక ్క డ్రైనేజ్ కాలువ కట్టలేకపోయారని, జగనన్న కాలనీలలో ప్రభుత్వ సహకారంతో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, లబ్దిదారులే సొంత నిధులతో నిర్మించుకుంటున్నారని తెలిపారు.పట్టణ ప్రజల దాహర్తిని తీర్చడానికి అమృత్ పథకం టిడిపి తీసుకువస్తే దోచుకోవటానికి ఒక పథకం ప్రకారం గాంధి పార్క్ తాకట్టు పెట్టారని, 100 పడకల ఆసుప త్రి టిడిపి హయంలో తీసుకువస్తే సంబందిత మంత్రి అయ్యుండి కూడా 4 సంవత్సరాలు దాటినా దానిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేకపోయారని, ఇప్పుడు మీరు ప్రారంభిస్తున్న పథకంలో డాక్టర్ల నియామకంలో మంత్రి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. గత రెండేళ్లుగా అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతాంగానికి ఎటువంటి నష్టపరిహారం అందించారో ప్రజలకు డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రైతాంగాన్ని పరామర్శించటానికి గతంలో నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్బంలో హడావుడిగా కలెక్టర్, మంత్రి తదితర పంటలను పరిశీలించారు. అనంతరం రైతులకు ఎటువంటి సాయం అందించారో చెప్పి కార ్యక్రమాలు నిర్వహించుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మిర్చి, ప్రత్తి, మొక్కజొన్న మొదలగు పంటలు దెబ్బతింటే ఇప్పటివరకు రెన్యూమరేషన్ చేపట్టలేదని అన్నారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పదకాలను అధికారంలోకి రాగానే స్వాధినం చేసుకున్నారు. కానీ వాటిని మూలన పడేశారు. ఇప్పటికి వాటిని రైతాంగానికి ఎందుకు అందుబాటులోకి తేలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో నేను తెచ్చిన ప్రాజెక్టులను తప్ప స్థానిక మంత్రి నేడు ఏం సాదించారో ప్రజలకు తెలియచేయాలని డిమా ండ్‌చేశారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను అనారోగ ్య ఆంధ్రప్రదేశ్‌గా, అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన మీకు ఈ లేఖద్వారా ప్రజల పక్షాన ప్రశ్నించిన ప్రశ్నలకు సమాధాన ం ప్రజలకే చెప్పి మీ కార్యక్రమాలు కొనసాగించుకోవాలని డిమాండ్ చేస్తూ బహిరంగలేఖ ద్వారా కోరుతున్నానని ప్రత్తిపాటి తెలిపారు.

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ సత్కారం



**చిలకలూరిపేట, ఏప్రిల్5, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మ ర్రి రాజశేఖర్‌ను బుధవారం రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ కోర్నా వెంకటనారాయణ, వారి మి త్రులు మర్యాదపూర్వకంగా మర్రి రాజశేఖర్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**బొల్లాపల్లి, ఏప్రిల్5, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైన పార్టీ వైకాపా అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలకేంద్రమైన బొల్లాపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమ సంబరాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాది పేదలకు మేలు చేసే ప్రభుత్వమని ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నూటికి నూరు శాతం అమలు చేశామని అన్నారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా వారి భవిష్యత్ బాగుంటుందని సీఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి మనసారా నమ్మి ఆసరా, చేయూత వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమై వచ్చినా వైకాపాను ఓడించలేరన్నారు. అనంతరం మండల పరిధిలోని 770 గ్రూపు సంఘాలకుగాను రూ. 5.24 కోట్లు చెక్కును లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో లేగ దూడల పెంపకం చేపట్టాలి



**ఈపూరు, ఏప్రిల్5, ప్రభాతవార్త:** నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులని తొలి 3 నెలలు పశు వైద్యుల సాయంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని అగ్ని గుండాల గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి శ్రీనివాసమూర్తి మాట్లాడారు. దూడలకు సకాలంలో వ్యాక్సిన్లు వేయించాలన్నారు. శాస్త్రీయ పద్ధతిలో లేగ దూడలను పెంచడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని చెప్పారు. పశు వైద్యాధికారుల సూచనలు, సలహాలు పాడి రైతులు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన పాడి రైతులు శెట్టి అంకారావు, పునుగుపాటి కోటేశ్వరరావు, ఓబులశెట్టి మహేష్‌లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు సురేష్, శ్రీరాములు, గోపాలమిత్రాలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం జయంతి

**వినుకొండ, ఏప్రిల్5, ప్రభాతవార్త:** డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం 115 జయంతి వేడుకలు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బొల్లా





బ్రహ్మనాయుడు నర్సరావుపేట రోడ్డులోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ నిమ్నజాతులు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక రుగ్మతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావులు బాబూ జగ్జీవన్‌రాం అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తెదేపా ఆధ్వర్యంలో.......**

సమాజంలోని సామాజిక అంతరాలు నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కొనియాడారు. బుధవారం బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా స్థానిక ఎన్నార్టీ రోడ్డు లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికై, దళితుల హక్కులకై పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి జగ్జీవన్‌రాం అన్నారు. కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా జగ్జీవన్‌రాం దేశానికి ఎనలేని సేవలు అందించారని శ్లాఘించారు. ఈ తరం వారికి ఆయన ఎంతో స్ఫూర్తిదాయమైన వ్యక్తిని కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పి.వి సురేష్‌బాబు, పి. దాసయ్య, బాల గురవయ్య, దాసరి కోటేశ్వరరావు, పి. నరసింహారావు, పెమ్మసాని నాగేశ్వరరావు, షమీమ్, గంగినేని ఆంజనేయులు, గడిపూడి విశ్వనాథం , గోరంట్ల హనుమంతరావు, ముత్తినేని ఏడుకొండలు, బొట్ల అంజయ్య, బచ్చు అంజిరెడ్డి, మురళీకృష్ణయాదవ్, సౌదాగర్ జానీ, పి. సైదారావు, బి. గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**దాచేపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు నారాయణపురంలోని తెదేపా కార్యాలయంలో తెదేపా పార్టీ ఆధ్వర్యలంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానిక స్వర్గీయ నందమూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి తేదేపా నేతలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా నేతలు మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యాక్రమంలో దాచేపల్లి పట్టణ,తెలుగుదేశం పార్టీ దాచేపల్లి మండల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వివిధ హోదాల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 181వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ బుధవారం 181వ రోజుకు చేరింది. కార్యక్రమంలో నిరుపేదలకు, కూలీలు, పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేద రోగులకు సత్వర సేవలు అందించండి

### విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించను

**క్రోసూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ఎన్నో బాధలతో పేదలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వస్తుంటారని వారికి సత్వర సేవలు అందించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వైద్యాధికారులకు సూచించారు. క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సరిగా విధులు నిర్వహించడం లేదని, సమయపాలన పాటించడం లేదని గుర్తించారు. ఆసుపత్రికి వచ్చిన పేద రోగులకు సత్వర సేవలు అందించకపోయినా విధుల్లో నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి ఆసుపత్రుల అభివృద్ధి చేస్తోందని రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. సిబ్బంది కూడా రోగుల పట్ల ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.



## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బద్దుల చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ఎస్.సి.సెల్ రాష్ట్ర కార్యదర్శి శనగపూల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మరో కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. దేశ తొలి ఉప ప్రధానిగా ఎంతో అంకితభావంతో జగ్జీవన్‌రామ్ పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు కొలుముల సైదా, సత్తెనపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు గర్రం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త, షెడ్యూల్ కులాలు, తెగల, హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.జానీఖాజావలి, పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, చాంద్‌బాషా, కొత్త లక్ష్మయ్య, ఆర్.కె.మూర్తి, జిల్లెల పాల్‌రాజ్, కోరబండి ఆంథోని, జెట్టి శేఖర్, గాండ్ల వెంకటేశ్వర్లు, శివపాల్గొన్నారు.

**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో**

మాజీ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, నియోజకవర్గ కార్యదర్శి ఇర్మియా, ఏఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కంభాల శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల హక్కులకై, అభ్యున్నతికై జగ్జీవన్‌రామ్ పాటుపడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవికోకిల గుర్రంజాషువా సాహితీ సంస్థ కార్యదర్శి గుజ్జర్లపూడి సురేష్‌బాబు, ఏపి టో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు డి.ఆర్.మస్తాన్, ఆటో యూనియన్ నాయకులు రవి, కోటి, కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

**జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో...**

జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరో వైపు సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మాతంగి సుధాకరరావు, న్యాయవాదులు జూపల్లి శేషయ్య, సూరే వీరయ్య, కోడిరెక్క ఆంజనేయులు, వెంకట్, రమేష్, దేవరాజ్ పాల్గొన్నారు.

**క్రోసూరులో ....**

దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రం క్రోసూరులో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో బాబూ జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఒక వైపు దేశం కోసం పోరాడుతూనే మరో వైపు సమాజం కోసం పోరాడి వివక్షపై విజయం సాధించిన సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని చెప్పారు. మనం ఇలా స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా ఇలాంటి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామంటే ఆదర్శనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ లాంటి మహనీయులు కృషి ఫలితమే అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారు. ఆనాడు ఆయన కష్టపడి చదవడం వల్లనే ప్రపంచ స్థాయిలో ఆయనకు గుర్తింపు పొంది స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్"గా పరిగణించడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.














# ఆమె కళా ఖండం విశ్వవేదికపై..



ముక్కలు ఆమె చేతిలో సజీవ చిత్రాలుగా మారతాయి. రంగులు పులుముకొని సహజత్వంతో మాయ చేస్తాయి. ఆమె చేతి వేళ్ల మధ్య 3డి క్విల్టింగ్ కళ.. కళా ఖండంగా మారి విశ్వవేదికపై ప్రదర్శన ఇస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వేలాదిమందికి ఈ కళలో శిక్షణనిస్తున్న శృతి దండేకర్ స్ఫూర్తి తెలుసుకుందాం.

వృత్తిరీత్యా శృతి ఆర్కిటెక్ట్. మహారాష్ట్రలోని సతారాకు చెందిన ఈమెకి 2005లో పెళ్లైంది. భర్తతో సంగ్లీకి వచ్చిన తర్వాత సొంతంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. హౌసింగ్ సొసైటీలు, బంగ్లాలు, పాఠశాలలకు సంబంధించిన ప్రాజెక్టులు చేసేవారు. 2009లో బాబు పుట్టడంతో తన సంరక్షణలో పనిని సమన్వయం చేయలేక వ్యాపారానికి కొన్ని రోజులు దూరమయ్యారు.

**శిక్షణతో..** ఖాళీ సమయంలో మనసంతా తెలియని ఆందోళనతో బాధపడేవారీమె. 'వృథా వస్త్రాలతో చేతిరుమాళ్లు, గృహోపకలంకరణలు రూపొందించేదాన్ని. మా పనమ్మాయి నాకు సాయంగా ఉండేది. ఆమె వద్ద మెషిన్ కుట్టడం నేర్చుకునేదాన్ని. మా పనమ్మాయి నాకు సాయంగా ఉండేది. ఆమె వద్ద మెషిన్ కుట్టడం నేర్చుకునేదాన్ని. అప్పుడే ఎలిజబెత్ బ్లాగ్ చూశా. క్విల్టింగ్‌పై ఆమె చాలా వీడియోలు పొందుపరిచారు. ఆ కళ నేర్చుకోవాలనిపించి, రెండేళ్లు శిక్షణ తీసుకున్నా. 2012లో దీనికి సంబంధించి మెషిన్ కొనుక్కొన్నా. ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. రకరకాల ఫొటోలను నకలుగా తీసుకొని వస్త్రాంతో క్విల్టింగ్ చేసేదాన్ని. ఓ సారి మావారి తాతగారి ఫొటోను 3డి పోర్ట్రయిట్ క్విల్ట్ చేశా. దానికి దాదాపు 3,500 వస్త్ర ముక్కలు ఉపయోగించా. మూడున్నర నెలలు పట్టింది. అందరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు' అని వివరిస్తారీమె. 3డి పోర్ట్రయిట్ క్విల్ట్ చేయడంలో సొంతంగా నైపుణ్యాలను పెంచుకున్నారు శృతి. 'క్విల్టింగ్‌లో నా సొంత టెక్నిక్ 'అబౌట్ పేస్' కనిపెట్టా. ఇందులో ఆరేడురకాల వస్త్రాలతో క్విల్టింగ్ చేస్తా. వాటితో స్టీవ్‌జాబ్స్ పోర్ట్రయిట్‌ను వారంలో చేశా. ఈ కళను ప్రపంచవేదికపైకి తీసుకెళ్లాలనుకొన్నా. అమెరికాలో జరిగే 'మోడరల్ క్విల్ట్ గిల్డ్-క్విల్ట్‌కాన్' ప్రదర్శనకు 2015లో మన దేశం తరఫున ఓ మహిళ పోర్ట్రయిట్‌ను పంపితే అర్హత సాధించింది' అని చెప్పుకొస్తారీమె.

**25 వేల ముక్కలతో..** శివాజీ పట్టాభిషేక వేడుకను 20 అడుగుల పొడవుతో 287 రంగుల్లో 25వేల వస్త్రం ముక్కలతో ఎనిమిది నెలలు శ్రమించి అతి పెద్ద క్విల్ట్ పోర్ట్రయిట్‌ను రూపొందించారీమె. దేశంతోపాటు హోస్టన్, చికాగో క్విల్ట్ ఫెస్టివల్లలో ప్రదర్శించారు. 'స్టిచ్ మెడిటేషన్స్' పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించి ప్రపంచవ్యాప్తంగా వర్క్‌షాపులు నిర్వహిస్తూ ఆసక్తి ఉన్నవారికి ఈ కళలో శిక్షణనందిస్తున్నారు. ముంబయి, పుణె చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లోనూ వర్క్‌షాపులు నిర్వహిస్తూ.. తనలాంటి మరెందరికో ఈ కళలో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# మార్పు చేసుకోండి..

ఒత్తిడి తగ్గాలన్నా, మేను మెరిసిపోవాలన్నా.. ముఖానికి ప్యాక్‌లూ, క్రీములూ రాయడమే కాదు.. స్నానం చేసే తీరులోనూ మార్పు చేసువాలంటారు. సౌందర్య నిపులు



**మర్దన కావాలి...** స్నానమంటే ఏదో నాలుగు చెంబులు నీళ్ల పోసుకుని రావడం కాదు. శరీరానికి మర్దన అందాలి. చేరిన మురికీ వదిలిపోవాలి. అందుకోసం ఏ మాత్రం సమయం దొరికినా..ఒంటికి గోరువెచ్చని నూనెతో మర్ధన చేసుకోవడం మాత్రం మరిచిపోవద్దు. పొడిబారే చర్మ తత్వానికి ఆలివ్ నూనె, సాధారణ చర్మానికి బాదం తైలం బాగుంటాయి. వీటితో రుద్దడం వల్ల శరీరానికి చక్కటి రక్తప్రసరణ అందు తుంది. ఒత్తిడి అదుపులో ఉంటుంది. చర్మంలో పేరుకున్న మలినాలూ, వ్యర్థాలు బయటకు పోతాయి.

**గులాబీలతో మెరిసేలా...** ఒంటికి మర్దన అయ్యాక.. గుప్పెడు గులాబీ రేకలకు రెండు తులసి ఆకుల్నీ చేర్చి ముద్దగా నూరాలి. దీనికి చెంచా బాదం నూనె, కాస్త పంచదార కలిపి ఒంటికి పూతలా వేయండి. ఓ పావుగంటాగి స్నానం చేస్తే సరి.. చర్మం నిగనిగలాడుతుంది.

**శీకాయ స్నానం...** సమపాళ్లల్లో ఆముదం, కొబ్బరి నూనె తీసుకుని అందులో రెండు చెంచాల మెంతిపిండి వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక తలకు మర్దన చేయాలి. అరగంట తర్వాత శీకాయ పొడితో తలస్నానం చేస్తే సరి. మాడు శుభ్రపడుతుంది. వెంట్రుకలకు పోషణా అందుతుంది.

**ఏ నీళ్లతో చేయాలంటే..** స్నానం అనగానే.. వేడి వేడి నీళ్లు పోసుంటే ఒంటికి హాయిగా ఉంటుదనుకుంటారు కొందరు. కానీ, ఇది తప్పు, మరిగే నీళ్లు.. సహజనూనెల్ని అడ్డుకుంటాయి. చర్మాన్ని, వెంట్రుకల్ని పొడిబారుస్తాయి. అందుకే, కాలం ఏదైనా నీళ్లు గోరువెచ్చగా ఉండేలా చూసుకోండి. ఆ నీళ్లలో లావెండర్ బాత్ సాల్ట్ వేసి చూడండి. బాత్ టబ్ ఉంటే సరి లేదంటే.. ఆ నీటితోనే స్నానం చేయండి. చర్మం కళగా కనిపిస్తుంది. ❑






# అలంకరణలో యోగా బొమ్మలు

ఇంటి అందాన్ని పెంచే అలంకరణ బొమ్మలు ఆరోగ్యానికీ.. కారణమైతే ఎలా ఉంటుంది. ఇదిగో ఇలా ఉంటుంది. రకరకాల యోగా భంగిమల్లో రంగురంగుల పడతుల బొమ్మలు టీపాయ్, టేబుల్ అంటూ ఎక్కడా సర్దినా ఆ ప్రాంతానికే అందాన్నిస్తాయి. ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయడం మేలు అంటారు కదా! వీటిని ఇంట్లో చేర్చండి. వాయిదా వేస్తోన్న వ్యాయామాన్ని గుర్తు చేస్తాయి. ఇంటికీ అదనపు అందం. బాగుంది కదూ. ఈ అమరిక.















# ఆరోగ్యానికి దానిమ్మ



- దానిమ్మ మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది. పోషకాలతో నిండి ఉంటుంది. తక్కువ కేలరీలు, కొవ్వు ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వ్యాధులను నిరోధించేందుకు కొవ్వుని తొలగించడంలో సహాయపడుతుంది.
- వృద్ధాప్యానికి దారితీసే ఫ్రీ రాడికల్స్ నుంచి మనలని రక్షిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. శరీరం నుంచి అదనపు కొవ్వుని తొలగించడంలో సహాపడుతుంది.
- రక్తాన్ని పలుచన చేసి రక్తం గడ్డకట్టకుండా నిరోధిస్తుంది. శరీరంలోని ఆక్సిజన్ స్థాయిలను మెరుగుపరిచి రక్తప్రసరణకి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.
- జీర్ణప్రక్రియ సజావుగా జరిగేలా చేస్తుంది. ప్రతిరోజు ఒక దానిమ్మ పండు తింటే మలబద్ధకం సమస్య దరిచేరదు.
- కనీసం మూడు నెలల పాటు ప్రతిరోజు తింటే దానిమ్మలోని గుణాలు ధమనుల్లో ఆక్సీకరణ ఒత్తిడిని, వాపును తగ్గిస్తాయి, దానిమ్మ రక్తపోటుని అదుపులో ఉంచుతుంది.
- గుండె పోటు, స్ట్రోక్ రాకుండా అడ్డుకుంటుంది.
- అధిక రక్తపోటుతో బాధపడే వాళ్ల కనీసం మూడు నెలల పాటు ప్రతిరోజు మూడు దానిమ్మ పండ్లు తింటే చాలా మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కార్డియో వాస్కులర్ డిసీజ్ బారిన పడకుండా కాపాడుతుంది.
- రక్తహీనత సమస్య ఉన్న వాళ్లు మందులు వాడే ముందు రోజూ దానిమ్మను తిని చూడటం ఉత్తమం. ఎందుకంటే దానిమ్మ ఎర్ర రక్తకణాల సంఖ్యను పెంచుతుంది.

**తొక్కల్లో కూడా...**

- దానిమ్మ పండుతోనే కాదు తొక్కల్లో కూడా విటమిన్ ఎ,సి, కాల్షియం, ఐరన్ మెగ్నీషియం, విటమిన్ బి6 పోషకాలు ఉన్నాయి.
- అందుకే దానిమ్మ గింజలు తిన్నతర్వాత తొక్కలు పడేయకుండా వాటిని ఎండబెట్టి పొడి చేసుకుని పెట్టుకోండి.
- కీళ్ల నొప్పులతో బాధపడే వాళ్లు దానిమ్మ తొక్కలు ఎండబెట్టుకుని చేసుకున్న పొడిని నీళ్లలో వేసి మరిగించి తాగితే మంచిది.
- దానిమ్మ తొక్కల పొడిని వేడి నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకుని ముఖానికి రాసుకుంటే మొటిమల సమస్యను అధిగమించవచ్చు. ❑

## చెలి చిట్కా

పొడవాటి పూలవాజులో కొద్దిగా వెనిగర్, కోడిగుడ్డు పెంకులు వేసి బాగా కదిపి సబ్బునీళ్లతో కడిగితే అందులో ఉన్న దుమ్ము, మురికి పోయి శుభ్రపడుతుంది.



# క్యారెట్ డిలైట్

**కావాల్సినవి :** క్యారెట్-500గ్రా, చక్కెర-అరకప్పు, మొక్కజొన్న పిండి, నెయ్యి-పావు కప్పు చొప్పున, పాలు కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-పావు చెంచా.

**తయారీ :** క్యారెట్‌ను కుక్కర్‌లో వేసి రెండు కూతలు వచ్చే వరకు ఉడికించాలి. దీన్ని చల్లార్చి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దీన్ని వడకట్టాలి. ఆ తర్వాత దీంట్లో చక్కెర, మొక్కజొన్న పిండి, చిటికెడు ఉప్పు, యాలకుల పొడి వేసి, కాసిన్ని నీళ్ల పోసి బాగా కలపాలి. పొయ్యి మీద కడాయి పెట్టి నెయ్యి వేసి ఈ మిశ్రమాన్ని వేసి అయిదు నిమిషాలు నెమ్మదిగా కలపాలి. మంట మధ్యస్థంగా ఉండేలా చేసుకోవాలి. దాంతో మిశ్రమం చిక్కగా అవుతుంది. మధ్య మధ్యలో కాస్తంత నెయ్యిని వేస్తూ ఉడికించాలి. మిశ్రమం మరికాస్త దగ్గర పడ్డాక మందంగానున్న పళ్లానికి నెయ్యి రాసి దాంట్లో తీసుకోవాలి. గంట తర్వాత నచ్చిన ఆకారంలో కోసుకోవాలి. ఈ ముక్కలను ఎండుకొబ్బరి పొడిలో దొర్లించి, టూటీఫ్రూటీలతో అలంకరిస్తే సరి. ❑



# అమ్మ అత్తలా ప్రవర్తిస్తోంది !

**ప్ర:** మా అమ్మ మా పట్ల అత్తలా ప్రవర్తిస్తున్నది. అనవసరంగా తిట్టడం కొట్టడం చేస్తున్నది. ప్రతి చిన్న విషయాన్ని భూతద్ధంలో చూసి భూతులు తిడుతున్నది. మా తప్పు లేక పోయినప్పటికి రాచిరంపాన పెడుతున్నది. శాడిస్టు మొగుడులాగ వేధించి, సాధించి ఆనందిస్తున్నది. నేను మా తమ్ముడు ఇల్లు వదిలి పారిపోదామని భావించి ధైర్యం చాలక అమ్మ పోరు భరిస్తున్నాము. ఆమె మాటలు తట్టుకోలేక వివరించడానికి ప్రయత్నిస్తే ఎదురు మాట్లాడుతారా అంటూ విరుచుకు పడుతుంది. జుట్టు పట్టుకుని వొంగుదీసి వీపుపై గుద్దుతుంది. ఆమె ఏమి మాట్లాడినప్పటికి పట్టించుకోకూదని మౌనంగా ఉంటే నేనంటే లెక్క లేదా అంటూ కొడుతుంది. చదువుకుని ఉద్యోగం చేస్తున్న ఎదిగిన పిల్లలని కూడ చూడకుండా మమ్మల్ని వేధిస్తున్నది. నాన్న చూస్తూ బెల్లంకొట్టిన రాయిలా ఒక మూలకూర్చుంటారు. ఎప్పుడో ఒక సారి కోపం వస్తే ఇద్దరిని తిట్టిపోసి బయటికి వెళ్ళిపోతారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడే మార్గం తెలియడం లేదు. మా అమ్మ వయస్సు 55యేళ్ళు. ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నది. నెలకు 40 వేలు జీతం వస్తున్నది. నాన్నకు 60 ఏళ్ళు ఆయన ప్రైవేటు సంస్థలో పనిచేసి రిటైర్ అయ్యారు. ఇప్పుడు ఆయన సంపాదన లేకుండా ఖాళీగా ఉన్నారు. నేను బిటెక్ చదివి ఉద్యోగం చేస్తున్నాను. నాకు 15 వేలు జీతం వస్తోంది. మా తమ్ముడు కూడ బి.టెక్ చదివి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నాడు. నా వయస్సు 24, తమ్ముడికి 22 సంవత్సరాలు. ఉన్న డబ్బుతో పాటు ప్రైవేటు వ్యక్తుల వద్ద దాదాపు 15 లక్షలు అప్పుగా తీసుకున్నారు. దానికి వడ్డీ రూపంలో నెలకు 30 వేల వరకు కట్టవలసి వస్తున్నది. గత లాక్‌డౌన్ సమయంలో నాన్నకు కొవిడ్ రావడం వల్ల మూడు లక్షలు అప్పు చేశారు. దానికి నెలకు ఆరువేలు వడ్డీలు చెల్లించవలసి ఉంది. నాన్నకు మధుమేహం, రక్తపోటు ఉన్నందున నెల నెలామందులకు ఖర్చు తప్పదు. ఈ నేపథ్యంలో అమ్మ సంపాదనపైనే అన్ని నెట్టుకుని రావలసి ఉంది. దీనివల్ల ఆమెలో ఒత్తిడి ఉంటుందన్నడంలో సందేహం లేదు. అంత మాత్రాన కన్న బిడ్డలపై కక్ష్యకట్టి వ్యవహరించడం ఎందుకో అర్థం కావడం లేదు. ఒక్కోసారి తాను చనిపోతే మేము మారుతామని, తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతానని అంటున్నది. అలా అన్నప్పుడు నాకు కూడ ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తున్నది. గత ఆరునెలల నుంఇ నాకు సరిగా నిద్రపట్టడంలేదు. పీడ కలలు వస్తున్నాయి. మా అమ్మ కూడ రాత్రి పన్నెండు వరకు నిద్రపోకుండా టివి లేదా స్మార్ట్ ఫోన్ చూస్తుంటుంది. నాలుగు గంటల కంతా నిద్రలేచి ఇంటిలో ఏదో ఒక పనిచేసుకుంటుంది. మమ్మల్ని కూడా ఐదు గంటలకు నిద్రలేపుతుంది. మాకు పనేమి లేఉ కదా ఆరు, ఏడు వరకు నిద్రపోతామంటే వినిపించుకోదు. సూర్యోధయం ముందు నిద్ర లేవాలని లేకపోతే శనిదేవతపట్టుకుని పీడిస్తాడని అంటుంది. ఆమెకు కూడ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. గ్యాస్ట్రిక్ ట్రబుల్ ఉంది. తిన్నది సరిగా అరగదు. తలనొప్పి, మెడనొప్పి, కాళ్ళ సలుపులు ఉన్నాయి. డాక్టరు వద్దకు వెళితే ఒత్తిడి తగ్గించుకోవాలని సలహా ఇస్తారు. బాగా నిద్ర పోవాలని వాకింగ్, యోగ చేస్తే మంచిదని చెప్పారు. అయితే అవేవీ పాటించదు. ఈ పరిస్థితులలో అమ్మను మార్చి ఇంటిలో అందరం ప్రశాంతంగా ఉండే మార్గం చెప్పండి.

**- సులోచన, తెనాలి.**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మ మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ఆర్థిక సమస్యలు, హార్మోన్ల సమస్యల వల్ల అలా ప్రవర్తిస్తున్నదని భావించాలి. సాధారణంగా మెనోపాజ్ దశలో హార్మోన్ల సమస్య తలెత్తే అవకాశం ఉంది. దీని వల్ల విసుగు, చికాకు, అసహనం, కోపం, ఆవేశం, ఆందోళన లాంటి కొన్ని సమస్యలు ఆవహించే అవకాశం ఉంది. ఆర్థిక సమస్యలు కూడ మనిషిని ఒత్తిడికి గురి చేస్తాయి. అప్పులు తేర్చే మార్గం తెలియక సతమతమవుతుంటారు. ఇవన్నీ కలిసి నిద్రలేమి, భయం, ఆందోళనకు దారితేస్తాయి. ఈ దశలో ఒత్తిడి మరింత పెరిగి కోపం ఆవేశం వస్తాయి. దీంతో అకారణంగా వాదించడం, నిందించడం, తిట్టడం, కొట్టడం చేస్తుంటారు. మీ అమ్మగారి పరిస్థితి దీనికి భిన్నం ఏమీ కాదు. ఆమెలోని శారీరక సమస్యలకు ఒత్తిడే కారణం. కాబట్టి మీ దగ్గరలోని సైకాజిస్టును కలిసి కౌన్సె లింగ్ తీసుకోండి. లేదా మీరే మీ అమ్మతో అనునయంతో మాట్లాడి సమస్యలను అధిగమించే మార్గం ఆలోచించండి. అప్పులు తీర్చడానికిఇతర మార్గాలను పరిశృలించండి. ఇంటిపై లేదా మరొక విధంగా తక్కువ వడ్డీకి బ్యాంకులో రుణం తీసుకుని ప్రైవేటు అప్పులు కొంతలో కొంత తీర్చవచ్చు. దీంతో నెలనెలా కట్టే వడ్డీ భారం తగ్గుతుంది. ఇంకేదైనా స్థిరాస్తులు లేదా బంగారు నగలు ఉంటే అమ్మేసి అప్పులు తీర్చవచ్చు. లేదా ఇల్లు అమ్మేసి తక్కువ ధరలో ఏదైనా అపార్ట్‌మెంట్‌లో ఒక ఫ్లాట్ తీసుకోవచ్చు. కాగా ఆమె కనీసం రోజుకు ఎనిమిది గంటలైనా నిద్ర పోయేలా చూడాలి. రోజు ఉదయం వీలు కాకపోతే సాయంత్రం వాకింగ్, యోగ, ధ్యానం చేయడం మంచిది. సమతుల ఆహారం తీసుకోవాలి. అందరు కలిసి కుటుంబ సంబంధాలు మెరుగు పరచుకుంటే సమస్యలు తగ్గిపోతాయి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకరరెడ్డి, సైకాలజిస్టు

వృద్ధ

# పాట పాడుమా !

ఆధ్యాత్మికం

**అధ్యాత్మికతకి,** సంగీతానికి సంబంధం ఉన్నట్టుంది. గురువులు సంగీతాన్ని ఇష్టపడతారు. వారు పాటలు పాడతారు. వారు సంగీత విద్వాంసులను ప్రోత్సహిస్తారు. ఈ విషయంలో సాయిబాబా కూడా అంతే. తాను శ్రావ్యంగా పాడేవాడు, పాటలు పాడించి వినేవాడు, వినిపిస్తాడు కూడా. శ్రీ వామన్ నామదేవ్ అస్టేకర్ మార్చి 1, 1906లో అకోల్‌నేర్‌లో జన్మించాడు. అతను 11 ఏండ్ల వయసున్నప్పుడు సాయిబాబాను దర్శించే భాగ్యం కలిగింది. అతడు మరక సంక్రాంతినాడు (1917)లో సాయిని దర్శించి, ద్వారకామాయిలో కూర్చున్నాడు. సాయి అతనిని పిలిచి, తన వద్ద కూర్చుండబెట్టుకున్నారు. దీవించారు. కీర్తనలను పాడవని సాయి అతనిని అడిగారు. అతనికి ఏ కీర్తనలు రావు. ఇదే విషయాన్ని సాయితో చెప్పాడు అతడు. నేను చూసుకుంటానులే-నీవు మొదలుపెట్టు అన్నారు సాయి. వెంటనే కీర్తనకారునికి తగిన దుస్తులను వేసుకుని, సాయికి నమస్కరించి పాడటం మొదలు ఎట్టాడు అంతే అతడు తిరిగి చూసుకోలేదు తుకారాం అభంగాలు పాడాడు. షిరిడీలోని వారు ఎంతోమంది అప్పటికప్పుడు వచ్చి ఆ అభంగాలను విన్నారు. ఎంత శ్రావ్యంగా ఉన్నాయి. రాజుగారు తలచుకుంటే, దెబ్బలకు కొదవా? అన్నట్లు, సాయి కరుణిస్తే ఆపగల శక్తి ఏది? అక్టోబరు 1918 సీమోల్లంఘనం నాడు అతడు అకోల్‌నేరులో మహల్సా మందిరం గోడవద్ద కూర్చున్నాడు. సాయిబాబా తనవైపే వస్తున్నాడని చూచాడు. గోడ వైపు తిరిగి ప్రణమిల్ల బోయాడు. కానీ, అంతలోనే సాయి బాబా అదృశ్యుడయ్యాడు. ఇదేమి వింత? అని ఆలోచించాడు. కారణం అంతుచిక్కలేదు. తరువాత తెలిసింది, అదే సమయంలో సాయి బాబా భౌతిక కాయాన్ని విడిచి పెట్టారని. అసలు సాయి మహాసమాధి చెందితే! నామ దేవ్ అస్టేకర్ కు కొర్హాలె లో ఉపా ధ్యాయ ఉద్యోగం వచ్చింది. తరువాత షిరిడీలోనే పాఠశాల అధిపతిగా ఉద్యోగం వచ్చింది. సాయిబాబా అనేకమారులు భౌతిక సాక్షాత్కారమిచ్చి తనను సన్మార్గంలో పెడుతున్నాడని ఆయన తెలిపారు. సాయి మనకు కూడా భౌతిక సాక్షాత్కారమిచ్చు గాక !



**- యం.పి.సాయినాథ్**

## పెగాసస్‌కు పోటీగా

# కాగ్నైట్ సాఫ్ట్‌వేర్



## రక్షణరంగ ఇంటెలిజెన్స్ కోసం దిగుమతి?

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** భారత రక్షణరంగంలని ఒక విభాగం ఇజ్రాయిలీ స్పైవేర్‌సంస్థనుంచి నిఘా వ్యవస్థను కొనుగోలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమా చారం బయటకు పొక్కింది. పెగాసస్ సాఫ్ట్‌వేర్‌కు ప్రత్యామ్నాయంగా ఈ సాఫ్ట్‌వేర్ ఉన్నట్లు అంచనా. రక్షణరంగ మంత్రిత్వశాఖ మాత్రం దీనిపై ఎలాంటి సమాచారం స్పష్టంచేయడంలేదు. కాగ్నైట్ నిరంతరం జర్నలిస్టులు, అసమ్మతి వాదులు, విమర్శకులు, ప్రతిపక్ష పార్టీలకుటుంబసభ్యులు, మానవహక్కుల కార్యకర్తలపై ప్రపంచ వ్యాప్తంగా నిఘా ఉంచుతుంది. వారి మొబైల్‌ఫోన్ సంభాషణలు మొత్తం అన్నింటినీ ట్రాక్‌చేస్తుంది. వారి ఖాతాలుకూడా ట్రాక్‌చేసే సామర్థ్యంతో ఉంటుంది. అమెరికా లాసంస్థ కెస్లర్ టోపాజ్ మెల్జర్ ఇదే విషయమై మాట్లాడుతూ ఈ సంస్థ స్పైవేర్‌మొత్తం ఇతరులను హ్యాక్‌చేయడానికే ఉపకరిస్తుందని వెల్లడించింది. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫామ్స్ ఇదే విషయమై నిఘా వ్యవస్థనుసైతం ట్రాక్‌చేస్తుందని చెపుతోంది. మూడేళ్లుగా కాగ్నైట్ సంస్థ తన మాతృసంస్థ వెరింట్ సిస్టమ్స్ ఇంక్ కంప్యూటర్‌గేర్నుఉ సిగ్నల్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ సంస్థకు సరఫరాచేస్తోంది. ఈ సంస్థ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీగా పనిచేస్తుంది. ఇటీవలే ఒక ఆంగ్లపత్రిక ఇదే కథనం ప్రచురించింది. భారత ప్రభుత్వం స్పైవేర్‌నుంచి వచ్చిన బిడ్లను పరిశీలిస్తోందని ఇప్పటివరకూ ఎన్ఎస్ఒ గ్రూప్ పెగాసస్ స్పైవేర్‌ను మాత్రమే కొనుగోలుచేసిన సంస్థ కాగ్నైట్‌ను కూడా కొనుగోలుకు పరిశీలనచేస్తోందని కథనాలను ప్రచురించింది. పెగాసస్ స్పైవేర్‌ను భారతీయ హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులపై నిఘాకు వినియోగించిందని విమర్శలు వెల్లువెత్తాయి. భారత ప్రభుత్వం కూడా ఈ సమాచారాన్ని ఎక్కడా కొట్టివేయలేదు అలాగని అంగీకరించనూలేదు. సంఘటిత నేరాల అవినీతి రిపోర్టింగ్‌ప్రాజెక్టు(ఒసిసిఆర్‌పి) నిర్వహించిన వాణిజ్య గణాంకాల సమీక్షలో ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లోనే ఎన్ఎస్ఒనుంచి దిగుమతిచేసుకుంది. 2019లో ఒక ఆంగ్ల మ్యాగజైన్‌కూడా పైకి చెప్పలేని ఎస్ఐడి అధికారి ఒకరు ఎస్ఐడి స్పైవేర్‌ను వినియోగిస్తోందని, ఒక లింక్‌ను వాట్సాప్‌కు పంపించి పుల్వామా ఉగ్రదాడికి మాస్టర్‌మైండ్‌గాపనిచేసిన ముదసిర్ అహ్మద్‌ఖాన్‌ను పట్టుకునేందుకు వినియోగించిందని వెల్లడించాడు. అనుకున్నట్లుగానే ముదసిర్‌ఖాన్ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యాడని ఆ పేరుచెప్పని ఎస్ఐడిప్రతినిధి వివరించారు.

# 14 విపక్షపార్టీల పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తుందని పేర్కొంటూ 14 ప్రతిపక్ష పార్టీలు దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ప్రధాని నరేంద్రమోడీప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగంచేస్తోందని, కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు వినియోగి స్తోందని ఈరాజకీయ పార్టీలు పేర్కొంటూ పిటిషన్ దాఖలుచేసాయి. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి అన్ని ప్రతిపక్ష పార్టీల తరపున పిటిషన్‌ను దాఖలుచేసారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవలికాలంలో దాఖలుచేసిన కేసులు ఒక్కసారిగా పెరిగిపోయాయయని ఇవన్నీ కూడా రాజకీయ ప్రత్యర్థులపై మాత్రమే నమోదయ్యాయన్నారు. అలాగే సిబిఐ కూడా విపక్ష పార్టీల నాయకులను వేధించేందుకు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి వినియోగిస్తోందని సింఘ్వి ఆరోపించారు. ఇడి గడచిన ఏడేళ్లలో ఆరురెట్లు ఎక్కువ కేసులునమోదుచేసిందని, గడచిన దశాబ్దంతో పోలిస్తే ఈ కేసులు మరింతగాపెరిగినట్లు తెలిపారు. శిక్షలు పడుతున్న కేసులు మాత్రం కేవలం 23శాతం మాత్రమేనని 95శాతం ఇడి, సిబిఐ కేసులు కేవలం ప్రనతిపక్ష నాయకులపై మాత్రమే నమోదయ్యాయని రాజకీయ కక్షను తీర్చు కునేందుకు కక్షపూరిత ధోరణితో నమోదుచేస్తున్నారని ఈకేసుల నమోదు తెలియజేస్తోందని అభిషేక్ సింఘ్వి వాదించారు.



ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఈ పిటిషన్ చెల్లుబాటు, సాధ్యాసాధ్యాలపైనే అనుమానాలు వ్యక్తంచేసారు. సింఘ్వి ఏదైనా విపక్ష పార్టీలకు ఊరట నివ్వాలని అభ్యర్థిస్తున్నారా లేక విచారణ, ప్రాసిక్యూషన్‌ల నుంచి మినహాయింపును కోరుతున్నారా అని ప్రశ్నించారు. అలాగే విపక్షపార్టీలకు ఏమైనా ప్రత్యేక హక్కులు ఉన్నాయా అని కూడా ఆరా తీసారు. అయితే తాము విపక్ష పార్టీలకు రక్షణ కావాలని, లేదా విచారణల నుంచి మినహా యింపులు అడగడం లేదని, చట్టాన్ని నిజాయితీగా చిత్తశుద్ధితోను, నిష్పాక్షికంగా అమలుచేయాలని మాత్రమే కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తున్నదని, ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసేందుకు ఈ కుట్రలను చేస్తోందని ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇలాంటి చర్యలు ముప్పు తెస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు నిర్దేశించిన మూడు పరీక్షల విదానాన్ని కూడా ప్రభుత్వం ఉల్లంఘి స్తోందని, నిందితులయిన వ్యక్తులను అరెస్టుచేసేక్రమంలో సహేతుకమైన కారణాలుండాలని, అరెస్టు అవసరం విధిగా చెప్పాలని కూడా నిర్దేశించిందని ప్రభుత్వసంస్థలు ఈ విధానం అమలుచేయడంలేదన్నారు. అయితే సింఘ్వి వాదనలతో చీఫ్‌జస్టిస్ ఏకీభవించలేదు. రాజకీయ నాయకులకు ఈపిటిషన్ అత్యవసరమే కావచ్చని, ఇతర పౌరుల హక్కులు, ఆసక్తులను ఉల్లంఘించేవిధంగా చర్యలు ఉండకూడదని అవినీతి, లేదా నేరపూరిత చర్యలకు లోనైన వారికి ఈపిటిషన్‌ను అనుసరించి మినహాయింపు ఇస్తే బాధితులకు న్యాయం ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

ఇందుకోసం సుప్రీంకోర్టు ఎలాంటి మార్గదర్శకాలు, లేదా ప్రాథమికసూత్రాలు విడుదలచేయలేదని, రాజకీయ నాయకులకు ఇవేమీ అవసరంలేదన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. ఇలాంటి ఆందోళనలను పార్లమెంటులో వ్యక్తంచేయవచ్చని సంఘ్వికి సూచించారు. దీనితో సింఘ్వి తన పిటిషన్‌ను విత్‌డ్రాచేసుకునేందుకు నిర్ణయించారు. నిర్దిష్టమైన ప్రత్యేకమైన కేసులను పొందుపరుస్తూ మళ్లీ కోర్టులో పిటిషన్‌వేస్తామని, దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై మరోసారి కోర్టుముందుకు వస్తామని తెలిపారు.



## రాజకీయాల్లో చేరడం లేదు, ఆ లేఖ ఎవరు పంపారో తెలియదు

### స్పష్టం చేసిన కన్నడ స్టార్ సుదీప్

**బెంగళూరు, ఏప్రిల్ 5:** కన్నడ స్టార్ సుదీప్ బిజెపిలో చేరతారంటూ వస్తోన్న ఊహాగానాలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను రాజకీయాల్లో చేరడంలేదని, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున ప్రచారం చేయనున్నట్లు వెల్లడించారు. బెంగళూరులో సిఎం బసవరాజ్ బొమ్మైతో ఆయన సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడంలేదని ఈ సందర్భంగా సుదీప్ స్పష్టం చేశారు. కష్ట సమయంలో తనకు సిఎం బొమ్మై అండగా నిలిచారని ఇప్పుడు తాను ఆయనకు మద్దతుగా నిలవడతానన్నారు. బిజెపితరఫున ప్రచారంచేస్తానని చెప్పానే తప్ప ఎక్కడ నుంచి తాను పోటీ చేయడంలేదన్నారు. సిఎం బొమ్మైతో భేటీ అనంతరం ఇద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం బొమ్మైకు తన మద్దతు ప్రకటించేందుకు వచ్చానన్న సుదీప్ సిఎం తన గాడ్ ఫాదర్‌లాంటివారన్నారు. బొమ్మైను తాను ప్రేమతో గౌరవంగా మామా అని పిలుచుకుంటానని క్లిష్టసమయంలో ఆయన తనకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. బొమ్మైకి మద్దతు ఇస్తున్నానంటే దానర్థం ఆయన సూచించిన వారందరికీ అన్నారు. అనంతరం సిఎం బొమ్మై మాట్లాడుతూ సుదీప్ ఏ రాజకీయ పార్టీకి చెందినవారు కాదన్నారు. తనకు తన పార్టీకి మద్దతు ప్రకటించేందుకే ఆయన తనను కలిసేందుకు వచ్చారన్నారు. బిజెపిలో చేరతారన్న ఊహాగానాల నడుమ తనకు వచ్చిన బెదిరింపు లేఖ అంశంపైనా స్పందించిన సుదీప్ ఆ లేఖ ఎవరు పంపారో తనకు తెలుసని తగిన రీతిలో బదులిస్తానన్నాడు. అలాగే బిజెపి సిద్ధాంతాలతో మీరు ఏకీభవిస్తారా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందించిన నటుడు ప్రధాని మోడీ తీసుకున్న కొన్ని నిర్ణయాలను తాను పూర్తిగా గౌరవిస్తానన్నాడు. కానీ ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి దాంతో సంబంధం లేదన్నారు. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఇటీవల షెడ్యూల్ విడుదలైంది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

## కాంగ్రెస్‌పార్టీ కంటే ప్రధాని మోడీయే ఎక్కువ ఔదార్యం చూపారు

### కొన్ని దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు

### జమ్ముకాశ్మీర్ నేత, కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: దశాబ్దాలపాటు తాను కాంగ్రెస్ పార్టీలో తనకు వచ్చిన ప్రాధాన్యతలకంటే ప్రధానిమోడీ అంతకంటే ఎక్కువ తనపట్ల ఉదారంగా వ్యవహరించారని మాజీ కాంగ్రెస్ నాయకుడు, డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్‌పార్టీ అధ్యక్షుడు గులామ్‌నబీ ఆజాద్‌పేర్కొన్నారు. దశాబ్దాలు పట్టినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇకపై అధికారంలోకి రాలేదని ఆయన స్పష్టంచేసారు. ప్రధాని మోడీ ఇచ్చిన ఈ విందుకు సైతం తాను హాజరు కాలేదని, అయినా కూడా ఆయన అవేమీ పట్టించుకోలేదని అన్నారు.



ఏడేళ్లపాటు తాను కొనసాగిన విపక్ష నేత హోదాల్లో 70ఏళ్లవిలువైన వ్యతిరేకప్రసంగాలు తాను మోడీపై చేసానని, అన్నింటినీ ఆయన పపట్టించుకోలేదని, ఒక విలక్షణ దౌత్యవేత్తగా వ్యవహరించారని, కొందరికి జీవితంలో కొన్ని అరుదైన క్షణాలు మాత్రమే ఉంటాయని తనకు ఒక విలక్షణ దౌత్యవేత్తతో మంచి సంబంధం ఉందని తాను ఎప్పటికీ చెప్పుకుంటానన్నారు. అలాగే మాజీ ప్రధాని దివంగతనేత అటల్‌బిహారీ వాజ్‌పేయితో ఉన్న సంబంధాలను కూడా ఆయన గుర్తుచేసుకున్నారు. బుధవారం ఒక ఆంగ్ల టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆజాద్ కాంగ్రెస్‌పార్టీపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. తన చివరిప్రసంగంలో సంజయ్‌గాంధీని ఆయన ఎంతోప్రశంసించారన్నారు. సంజయ్‌గాంధీ తన బడ్జెట్‌ప్రసంగంలో 15 నిమిషాలపాటు వాజ్‌పేయికి వ్యతిరేకంగానే ప్రసంగించారని, అయినా కూడా వాజ్‌పాయి మాట్లాడుతూ తాను సంజయ్‌కు విరుద్ధంగా ఒక్కమాట కూడా మాట్లాడలేనన్నారు. ఇందిరాగాంధీతో ఆనాడు వాజ్‌పేయి మాట్లాడుతూ మీరు ప్రధాని అయ్యారంటే అది సంజయ్‌గాంధీ, మీ సహచరులవల్లనేనని అన్నారని ఆజాద్ తెలిపారు. అయితే ఆజాద్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ధ్వజమెత్తింది. గులామ్‌నబీ ఆజాద్, జ్యోతిరాదిత్య సింధియాలు కాంగ్రెస్ పార్టీ, వ్యవస్థ, నాయకత్వంనుంచి ఎంతో విస్తృత ప్రయోజనాలు పొందారని, అయితే వారికిచ్చిన ప్రాధాన్యతకు వారు అనర్హులుగా ఇపుడు పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. వారి నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారని,

సుదీర్ఘకాలం పాటు వారు వ్యహరించిన నిజస్వరూపం ఇపుడే బయటకు తెచ్చారని పార్టీకమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ పేర్కొన్నారు.

అయితే ఆజాద్ తన ఇంటర్వ్యూలో అసమ్మతి తెలుపుతూ సోనియాకు లేఖలు రాసిన 25 మందినీ కూడా కాంగ్రెస్ పార్టీ మోడీ విధేయులుగా పరిగణించిందని, రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ 25 మంది మోడీ స్క్రిప్టునే సోనియాజీకి పంపించారని వ్యాఖ్యానించారన్నారు. బిజెపికి బిటీమ్‌గా తన పార్టీ ఉన్నదన్న ఆరోపణలపై

ఆయన స్పందిస్తూ జమ్ముకాశ్మీర్‌లో రెండు పెద్ద రాజకీయ పార్టీలున్నాయని, నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ ఇపుడు తాను సొంతపార్టీ పెట్టినంతమాత్రాన బిజెపికి బిటీమ్ కాలేనన్నారు. ఎవ్వరితోనూ తనకు పొత్తులులేవని ఆజాద్ స్పష్టంచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 4431, మృతి 11 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,33,719

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4431 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,33,719 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,79,712 మంది కోలుకోగా 23,091 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,916కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,301కి చేరగా, 79,94,060 మంది వరకు కోలుకున్నారు. 1,48,449మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,40,554కి చేరింది. అందులో 67,62,094మంది కోలుకున్నారు. 71,635మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,419కి చేరింది. అందులో 40,36,682 మంది కోలుకున్నారు. 40,326మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,97,502కి చేరింది. అందులో 35,58,366 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# అరుణాచల్‌పై భారత్‌కు మద్దతుగా యుఎస్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టడంతో ఇరు దేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలను పెంచింది. చైనా తీరును భారత్ తీవ్రంగా ఖండించింది. అయితే చైనా మాత్రం తన చర్యను సమర్థించు కుంటూ దుర్నీతిని మరోసారి బయట పెట్టింది. తమకు ఆ హక్కు ఉందంటూ నోరు పారేసు కుంది. ఈ వ్యవహారంలో భారత్ అభ్యంతరాలపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ స్పందించారు. ‘ జాంగ్‌నన్ చైనా భూభాగంలో భాగమే. స్టేట్ కౌన్సిల్ భౌగోళిక పేర్ల నిర్వహణ విభాగం నిబంధనలకు అనుగుణంగానే, చైనా ప్రభుత్వానికి చెందిన సంబంధిత అధికారులు జాంగ్‌నన్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లను ప్రమాణికం చేశారు. చైనా సార్వభౌమ హక్కుల పరిధిలోనే ఈ నిర్ణయం తీసుకున్నాం’ అని నింగ్ వెల్లడించారు. అది భారత్ అంతర్భాగం: వాషింగ్టన్ మరోవైపు చైనా చర్యను అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లోని అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఆ ప్రాంతాన్ని (అరుణాచల్ ప్రదేశ్) మేం సుదీర్ఘకాలంగా భారత్‌లో అంతర్భాంగానే గుర్తిస్తున్నాం. ప్రాంతాల పేర్లను మార్చడం వంటి చర్యలతో భూభాగాలపై హక్కులు పొందాలనుకునే ఏకపక్ష ప్రయత్నాలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం అని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్ భాషల్లో డ్రాగన్ కొత్త పేర్లు పెట్టింది. చైనా పౌర వ్యవహారాలశాఖ మంత్రతి ఆదివారం ఈ పేర్లను విడుదల చేశారు. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌లోనో జాంగ్‌నన్’ అభివర్ణించిన చైనా, అక్కడి 2 భూభాగాలు, 2 నివాస ప్రాంతాలు, 5 పర్వతాలు, 2 నదులకు కొత్త పేర్లను ప్రకటించింది. అయితే ఈ చర్యపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతున్నామని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి వెల్లడించారు. కొత్త పేర్లను పెట్టడం వల్ల వాస్తవాలు మారవని దుయ్యబట్టారు. అయితే చైనా గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడింది. 2017లో తొలిసారిగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 6 ప్రాంతాలకు ఇలా చైనీస్ పేర్లను విడుదల చేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లను విడుదల చేసింది. అప్పుడు కూడా తీవ్రంగా ఖండించిన భారత్, పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని స్పష్టం చేసింది.




## ప్రపంచదేశాల్లో 68.43కోట్లకు కరోనాబాధితులు

## 68.34లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.43 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.34 లక్షలమందిచనిపోయారు. మరో 39,823 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.72 కోట్లవరకూ ఉంటే మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికి వైరస్‌సోకి 20.31 లక్షలమందిచనిపోయారు. మరో 6421 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.36 కోట్లవరకూ ఉన్నాయి. మరో 22.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.23 లక్షలమంది చనిపోయారు. మరో 7061 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.77 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ట్రంప్‌కు రూ.కోటి చెల్లించండి - శృంగారతారకు కోర్టు ఆదేశం

**వాషింగ్టన్, ఏప్రిల్5:** శృంగార తార స్టార్మీ డేనియల్స్ అనైతిక ఆర్థిక ఒప్పందం కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టయి, విడుదలైన విషయం తెలిసిందే. అనైతిక ఆర్థిక ఒప్పందం కేసులో ఆయనపై నమోదైన అభియోగాలపై న్యూయార్క్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఇదే సమయంలో ట్రంప్‌పై వేసిన పరువునష్టం కేసులో మాత్రం డేనియల్స్‌కు మరోసారి చుక్కెదురయింది. కాలిఫోర్నియాలోని 9వ యూఎస్ సర్క్యూట్ కోర్టు ఆఫ్ అప్పీల్స్ డేనియల్స్ వాదనను తోసిపుచ్చింది. దీంతో కోర్టు ఫీజులో భాగంగా ట్రంప్ తరఫు న్యాయవాదులకు లక్షా 20 వేల డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. మాన్‌హటన్ న్యాయస్థానంలో ట్రంప్ హాజరైన రోజే మరో కోర్టులో ఆయనకు అనుకూలంగా ఈ తీర్పు రావడం గమనార్హం. ట్రంప్ అరెస్టుకు ఈ సివిల్ కేసుకు సంబంధం లేనప్పటికీ రెండు కూడా స్టార్మీడేనియల్స్‌కు సంబంధించినవే. అయితే గతంలో ట్రంప్‌పై ఆమెచేసిన ఆరోపణలపై స్పందిస్తూ కేవలం డబ్బు కోసమే ఇలాంటి బెదిరింపు ఆరోపణలు చేస్తుందని మాజీ అధ్యక్షుడు దుయ్యబట్టారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై డేనియల్స్ 2018లో కోర్టును ఆశ్రయించారు. ఈ పరువునష్టం కేసులో స్టార్మీడేనియల్స్ ఓడిపోవడంతో పాటు లీగల ఫీజు కింద ఆమె 2.93 లక్షల డాలర్లు చెల్లించాలని స్థానిక కోర్టు ఆదేశించింది. అనంతరం పై కోర్టులో అప్పీలు చేసుకోగా అక్కడ కూడా మరో 2.45 లక్షలు ఫైన్ పడింది. తాజా అప్పీలులోనూ స్టార్మీ డేనియల్స్‌కు చుక్కెదురయింది. దీంతో



మొత్తంగా ఆమె దాదాపు 6 లక్షల డాలర్లకు పైగా ట్రంప్ తరఫు అటార్నీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే డేనియల్స్‌తో సంబంధం బయటపడకుండా ఉండేందుకు అనైతిక ఆర్థిక ఒప్పందం చేసుకున్న ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని న్యూయార్క్ మన్‌హటన్‌లోని కోర్టు ఎదుట హాజరుపరిచారు.

మొత్తం 34 అభియోగాలను ఆయనపై మోపారు. వాటన్నింటిలో తాను దోషిని కాదని న్యాయమూర్తికి ట్రంప్ విన్నవించారు. విచారణ అనంతరం కోర్టు నుంచి వెళ్లిపోయిన ట్రంప్ కొన్ని శక్తులు తనను అణచివేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

## పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు మిలిటెంట్లు పరార్

**శ్రీనగర్, ఏప్రిల్ 5:** జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో బాంబు పేలుళ్లకు పాల్పడిన ఇద్దరు ఉగ్రవాదులు పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నట్లు తేలింది. ఇద్దరు ఉగ్రవాదులను మరూఫ్ నజీర్ సోలే; షాహిద్ షౌకత్ బాలాలు పోలీస్ కస్టడీనుంచి తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. వీరు పోలీస్ కస్టడీలో మే 2022నుంచి ఉంటున్నారు. వీరిద్దరూ కూడా లష్కరే తాయిబాకు అనుబంధంగా పనిచేస్తున్నట్లు తేలింది. వీరిద్దరికోసం భారీ ఎత్తున గాలింపుచర్యలుప్రారంభించారు. బారాముల్లా, ఉత్తర కాశ్మీర్‌లోని ఇతర అన్ని అనుమానాస్పద ప్రాంతాల్లో జల్లెడపడుతున్నారు. గత ఏడాది బారాముల్లాలోని ఒక వైన్‌షాప్‌వద్ద జరిగిన బాంబు పేలుడుకు కుట్రదారులు వీరేనని పోలీసులు నిర్ధారించారు. ఇద్దరు నిందితులను పట్టుకుని అప్పటినుంచి బారాముల్లా స్టేషన్‌లో ఉంచారు. బుధవారం ఉదయం తెలవారుతుండగానే శెహరి సమయంలో వీరు తప్పించుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఒక కేసును కూడా నమోదుచేసారు.



## రైల్వే ప్రమాదాన్ని తప్పించిన వృద్ధురాలికి అధికారుల సన్మానం

**బెంగళూరు, ఏప్రిల్ 5:** ఈదురు గాలులకు ఓ భారీ వృక్షం రైల్వేట్రాక్‌పై కూలింది. అదే సమయంలో దూరం నుంచి ఓ ఎక్స్‌ప్రెస్ రైలు ఆ ట్రాక్‌పై వేగంగా దూసుకొస్తోంది. ఇంతలో ఆ చెట్టును గమనించిన ఓ వృద్ధురాలు వేగంగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. రైలును ఆపడానికి ఆ వృద్ధురాలు చేసిన పనికి ఉన్నతాధికారుల ప్రశంసలు దక్కాయి. రైల్వే అధికారులు ఆమెను ఘనంగా సన్మానించారు. కర్ణాటకలోకి మంగళూరులో జరిగిందీ ఘటన. మంగళూరుకు చెందిన చంద్రావతి అనే 70 ఏళ్ల మహిళ తన కుటుంబంతో కలిసి ఉంటోంది. వారి ఇంటికి దగ్గర్లో రైల్వేట్రాక్ ఉంది. గత నెల 21న రైల్వే ట్రాక్‌పై చెట్టు పడడం చంద్రావతి చూసింది. ఈ విషయం రైల్వే అధికారులకు చెప్పి అప్రమత్తం చేసేందుకు పరుగున ఇంటికి వెళ్లింది. ఇంతలో రైలు కూత వినిపించడంతో చంద్రావతి సమయస్ఫూర్తితో వ్యవహరించింది. ఎలాగైనా ట్రైన్‌ను ఆపాలని ఎరుపు రంగు క్లాత్ పట్టుకుని తిరిగి ట్రాక్ దగ్గరికి పరిగెత్తింది. చేతిలోని ఎరుపు రంగు క్లాత్ గాలిలో ఊపుతూ ట్రాక్ వెంబడి పరిగెత్తింది. దూరం నుంచే ఎరుపు రంగు క్లాత్ చూడడంతో మత్స్యగంధ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. వెంటనే బ్రేకులు వేయడంతో రైలు వేగం తగ్గి, చెట్టు కూలిన చోటుకు దగ్గర్లో ఆగిపోయింది. ట్రాక్‌పై కూలిన చెట్టును గమనించిన లోకో పైలట్ పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. తనను అప్రమత్తం చేసిన చంద్రావతిని మెచ్చుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు తెలియజేయడంతో ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన చంద్రావతిని వారు ఘనంగా సన్మానించారు.



## హనుమాన్‌జయంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### రాష్ట్రాలకు హోంశాఖ ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** హనుమాన్‌జయంతి సందర్భంగా గురువారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా వైఫల్యం కనిపించకూడదని హోంశాఖ రాష్ట్రాలను హెచ్చరించింది. శ్రీరామనవమి సందర్భంగా గుజరాతక్త్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో వెల్లువెత్తిన ఉద్రిక్తతలను పరిగణనలోనికి తీసుకున్న హోంశాఖ ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూడాలని సూచించింది. శ్రీరామనవమి ర్యాలీల్లో చెలరేగిన ఉద్రిక్తతల లాంటి సంఘటనలుమళ్లీ పునరావృతం కాకూడదని సూచించింది. నవమి సందర్భంగా జరిగిన శోభాయాత్రల్లో బెంగాల్‌లోని హైరా జిల్లాలో తీవ్రస్థాయిలోజరిగాయి. కాజిపారా ప్రాంతంనుంచి వెళుతుండగా ఈ అల్లర్లు చెలరేగాయి. గుజరాత్ వదోదర జిల్లా ఫతేపూర్‌ప్రాంతంలో కూడా శోభాయాత్రపై రాళ్లురువ్వడంతో తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో కూడా ఛత్రపతి శంభాజీనగర్ కిరద్‌పురాప్రాంతంలోఅల్లర్లు చెలరేగాయి. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలో తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు చేరుకోవడంతోపోలీసులు లెక్కకు మించినబలగాలను మోహరింపచేసారు. ఒకరిపై ఒకరు రాళ్లురువ్వుకున్నారు. ప్రభుత్వ, పోలీస్ వాహనాలను కూడా ఆందోళన కారులు దగ్ధంచేసారు. వీటన్నింటి నేపథ్యంలో హనుమాన్‌జయంతి శోభాయాత్రలు పూర్తయ్యేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

## లేటు వయసులో ఘాటు ప్రేమ

## మతాల కారణంగా ముగిసిపోయింది

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** 92యేళ్ల రూపెర్ట్ మర్డోక్, 66యేళ్ల ఆన్ లెస్లీ స్మిత్‌ల ప్రేమ కథ ముగిసిపోయింది. మతాల కారణంగా వారి నిశ్చితార్థం ఆగిపోయింది. ఇటీవలే ప్రేమలో పడిన ఆ వృద్ధ ప్రేమికుల పెళ్లికి అడ్డంకులు తప్పలేదు. వచ్చే వేసవిలో పెళ్లి చేసుకోవాలని భావించిన ఆ జంట నిశ్చితార్థం కూడా కాకుండానే విడిపోయింది. రూపెర్ట్ ముర్డోచ్ ప్రముఖ మీడియా సంస్థల అధినేత. ఫాక్స్ న్యూస్, న్యూస్ కార్ప్, స్కై న్యూస్ వంటి వార్తా సంస్థలను ఆయన స్థాపించారు. ఇక ఆన్ లెస్లీ స్మిత్ రేడియో హోస్ట్, మాజీ దంత వైద్యురాలు. స్మిత్ అవలంభిస్తున్న మతాచారాలతో ముర్డోచ్‌కు పొసగడం లేదు. దీంతో ఆమెతో ప్రేమకు స్వస్తి చెప్పి నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారు. వీరి ప్రేమాయణం 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమైంది. తన నాల్గవ భార్య జెర్రీ హాల్ నుంచి విడాకులు తీసుకున్న వెంటనే మర్డోక్ 2023 మార్చిలో స్మిత్‌తో తన నిశ్చితార్థాన్ని ప్రకటించాడు. ఈ వార్త ప్రపంచవ్యాప్తంగా సంచ లనం సృష్టించింది. ప్రేమలో పడడానికి భయ పడ్డాను కానీ ఇది తన చివరి ప్రేమ అని మర్డోక్ తన యాజమాన్యంలోని న్యూయార్క పోస్ట్‌తో అప్పట్లో చెప్పారు.

## జాన్సన్ అండ్ జాన్సన్ రూ.73 వేల కోట్ల పరిహారం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ముఖానికి రాసుకునే టాల్కం పౌడర్ ఉత్పత్తికి సంబంధించి అమెరికా ఫార్మా దిగ్గజం జాన్సన్ అండ్ జాన్సన్ భారీగానే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఈ టాల్కం పౌడర్ కేన్సర్‌కు కారణమవుతోందంటూ పెద్దఎత్తున వ్యాజ్యాలు అమెరికా కోర్టుల్లో దాఖలయ్యాయి. ఇప్పుడు 8.9 బిలియన్ డాలర్లు అంటే రూ.73 వేల కోట్లు చెల్లించడం ద్వారా ఈ పిటిషన్లను పరిష్కరించుకునేందుకు జాన్సన్ అండ్ జాన్సన్ ముందుకు వచ్చింది. కంపెనీ తాజా ప్రతిపాదనను అమెరికా దివాలా పరిష్కార కోర్టు ఆమోదించాల్సి ఉంటుంది. టాల్కం పౌడర్‌పై ఎదురైన అన్ని న్యాయ వివాదాలను ప్రతిపాదిత పరిష్కారం సమర్థవంతంగా పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని జాన్సన్ అండ్ జాన్సన్ వ్యక్తం చేసింది. కంపెనీ ప్రతిపాదనకు కోర్టు, పిటిషనర్లు ఆమోదం తెలియచేస్తే, అమెరికా చరిత్రలో ఓ ఉత్పత్తికి సంబంధించి అతిపెద్ద పరిహారం కేసుల్లో ఒకటిగా నిలవనుంది. సాధారణంగా పొగాకు ఉత్పత్తుల కంపెనీలకు ఇలాంటి భారీ పరిహార చెల్లింపు వ్యాజ్యాలు ఎదురవుతుంటాయి.



కేన్సర్‌కు దారితీసే ఆస్బెస్టాస్ ఆనవాళ్లు జాన్సన్ అండ్ జాన్సన్ టాల్కమ్ పౌడర్‌లో ఉన్నాయంటూ అమెరి కాలో వేలాది వ్యాజ్యాలు దాఖల య్యాయి. తమ ఉత్పత్తుల్లో హానికా రకాలు లేవంటూనే, అమెరికా కెనడాల్లో 2020 మే నుంచి బేబీ టాల్కమ్ పౌడర్ విక్రయాలను కంపెనీ నిలిపివేసింది. రూ.73వేల కోట్లను ఒకేసారి కాకుండా వచ్చే 25 యేళ్లలో చెల్లించేందుకు జాన్సన్ అండ్ జాన్సన్ సమ్మతి తెలియచేసింది.

# లోకేష్‌ను దద్దమ్మగా భావించే మంగళగిరిలో ఓడించారు

## - మా కుటుంబ చరిత్ర మీ నాన్నను అడుగు తెలుస్తుంది

## - లోకేష్‌పై ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం

అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో బి నారా లోకేష్‌ను దద్దమ్మగా భావించే మంత్రిగా పని చేసినా మంగళగిరి ప్రజలు ఎమ్మెల్యేగా ఓడించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం నగరంలో బళ్లారి సర్కిల్ నుంచి పంగల్ రోడ్డు వరకు జరుగుతున్న అర్బన్ వైండనింగ్ ప్రాజెక్టు టిడిపి హయాంలో తీసుకొచ్చినట్లు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నారా లోకేష్‌కు సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చేసిన విమర్శలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారా లోకేష్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడిన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

మాటలపై స్పందించాల్సిన అవసరం లేనప్పటికీ ప్రజలకు వాస్తవాలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. నారాలోకేష్ దద్దమ్మ.. అజ్ఞాని అని గుర్తించి మంగళగిరి ప్రజలు ఓడించారని చెబుతుంటే జిల్లాలోని నిన్న నారా లోకేష్ వ్యాఖ్యలు చూస్తే అది నిజమేనని అర్థమైందన్నారు. ఎవరో ఏదో చెబితే వాస్తవాలు కూడా తెలుసుకోకుండా మాట్లాడే అజ్ఞానిగా నారా లోకేష్ ఉన్నారని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ వైండనింగ్ ప్రాజెక్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో కేంద్ర మంత్రి నితిన్ గట్కారి సహకారంతో తనకున్న పరిచయాలతో ప్రాజెక్టు వచ్చిందన్నారు. ఇది ఏమి తెలియని నారా లోకేస్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి చెప్పిన మాటలు విని టిడిపి హయంలో వచ్చిందని చెప్పడం మూర్ఖత్వం అన్నారు. అదే విధంగా తనపై ప్రజలకు అందుబాటులో ఉండని, ప్రజా సమస్యలు పరిష్కరించనని నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారని, తాను నిత్యం ప్రజల వద్ద ఉంటా కాబట్టే నాలుగు సార్లు ఎంపిగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర తనకుందని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఎంపి ఎన్నికలు జరిగితే పరిటాల రవి హయాంలోనూ తాను ఎంపిగా గెలుపొందానని, తన చరిత్ర ఏదో.. తన కుటుంబ చరిత్ర ఏదో మీ నాన్న చంద్రబాబునాయుడుని అడిగితే తెలుస్తుందని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చలవ వల్లే అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు వచ్చాయని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో 40 టీఎంసీలను 5 టీఎంసీలకు హంద్రీనీవాను మార్చారని, మూడు సార్లు శంకుస్థాపన చేయడం మినహా చేసింది ఏమీ లేదన్నారు. అయినప్పటికీ లోకేష్ పక్కన ఉన్న దద్దమ్మలు ఏనాడూ చంద్రబాబును అడిగిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. రాజకీయాల్లో కమిట్‌మెంట్ ఉంది కాబట్టే తమ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. అదే విధంగా అనంతపురం నగరంలో అభివృద్ధి పనుల్లో తాను కమీషన్ తీసుకుంటున్నట్లు నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారని, నగరంలో అభివృద్ధి పనులు చేస్తున్నది మీ బంధువులేనని, బార్లు నడుపుతున్నది మీ వారే నని వారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. తాము నిత్యం ప్రజల్లో ఉంటున్నామని సీఎం జగన్‌కు కూడా జ్రల్లో ఆధరణ పెరిగిందని, ఎన్నికల్లో గెలుస్తామన్న ఉబలాటం మీకుంటే మీ ముద్దుల మామయ్యతోపాటు మీ పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించండి ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. రాజకీయ అజ్ఞాని, దద్దమ్మ నారా లోకేష్ కేవలం ఉనికిని చాటుకునేందుకే పాదయాత్రలో ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడని, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు.

# భారతరత్న సిఎన్ఆర్ రావుతోఏపి ఎస్ఆర్ఎం ఆచార్యుల భేటీ

## - వివిధ పరిశోధక ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష


భారతరత్న సీఎన్ఆర్ రావుకు జ్ఞాపికను అందిస్తున్న ప్రొఫెసర్ నారాయణరావు

**మంగళగిరి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావుతో పాటు పలువురు ప్రొఫెసర్లు బుధవారం బెంగళూరులోని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ్ఞభారతరత్న" సీఎన్ఆర్ రావుతో భేటీ అయ్యారు. బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్ సైంటిఫిక్ రీసెర్చ్ (జెఎన్సీఏఎస్ఆర్) కార్యాలయానికి వెళ్ళిన ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లు ఆయనతో సమావేశమై తాము చేపట్టిన మరియు భవిష్యత్ రీసెర్చ్ ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గత ఐదు సంవత్సరాల రీసెర్చ్ ప్రగతిని సీఎన్ఆర్ రావు ప్రశంసించారు. యూనివరి ్సటీని నేషనల్ మిషన్‌తో అనుసంధానం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అందించారు.

దేశ ప్రగతికి దోహదపడే పరిశోధక ప్రాజెక్టులపై దృష్టి సారించాలని పరిశోధక విద్యార్థులకు లేబోరేటరీలు, అవసరమైన నిధులను సమకూర్చాలని సీఎస్ఆర్ రావు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావు దుశ్శాలువాతో శాస్త్రవేత్త సీఎస్ఆర్‌ను రావును సత ్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ భేటీలో ఏపి ఎస్ఆర్ఎం కు చెందిన ప్రొఫెసరు ్ల డాక్టర్ వినోత్ కుమార్, డాక్టర్ అనిల్ సురేష్, డాక్టర్ మారం పార్థసారధి పాల్గొన్నారు.

# చైత్రమాస బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

## - నేడు శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణిమ గిరి ప్రదక్షిణ



## వెండి రథంపై ఊరేగుతున్న శ్రీ స్వామి అమ్మవార్లు

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 5, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు సందర్భంగా పూర్ణాహుతి నిర్వహించడమైనది. అనంతరం ధాన్యకోటోత్సవం, వసంతోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించి, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లిఖార్జున మహా మండపం నుండి పల్లకిపై బయలుదేరిన ఊరేగింపులో దుర్గాఘాట్‌కు అధికారులు, అనధికారులు, యావత్తు ఆలయ సిబ్బంది, అర్చక, వైదిక సిబ్బందితో వసంతోత్సవం నిర్వహిస్తూవేద మంత్రోచ్చారణలు నడుమ పవిత్ర కృష్ణానదీ దుర్గాఘాట్‌లో శ్రీ స్వామి అమ్మవార్లు అవభృత స్నానమాచరించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ గంగా దుర్గామల్లేశ్వర స్వామివార్లు వెండి రథంపై వైభవంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, అర్చక సిబ్బంది, వైదిక సిబ్బంది, అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- నేడు శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖారు ్జన మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



# మంగొల్లులో తమ్ముడిని హత్యచేసిన నిందితుడు రాంబాబు అరెస్ట్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో తోడబుట్టిన తమ్ముడిని పాశవికంగా హత్యచేసిన నిందితుడు మన్నె రాంబాబును పోలీసులు అరెస్ట్‌చేశారు. బుధవారం జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ అడపా నాగమురళి, వత్సవాయి ఎస్‌ఐ అభిమన్యు కేసు వివరాలు వెల్లడించారు. మన్నె రవి అలియాస్ చంటిని అన్న మన్నె రాంబాబు హతమార్చాడు. ఆస్థికి సంబంధించిన గొడవలు జరుగుతున్న నేపథ్యంలో అన్నదమ్ముల మధ్య వివాదం జరుగుతోంది. నిందితుడు రాంబాబు మూడు రోజుల క్రితం తెల్లవారుఝామున వచ్చి తమ్ముడి భార్య అనూష, అడ్డువచ్చిన తల్లి భారతమ్మపై దాడిచేశాడు. తల్లి తలకు బలమైన గాయాలు కాగా స్పృహ కోల్పోయింది. మరదలును కాళ్ళపై ఇష్టవచ్చినట్లు కొట్టి గాయపర్చాడు. అనంతరం నిద్రిస్తున్న తమ్ముడి తల, మెడకు దుప్పటి చుట్టి ఊపిరి ఆడకుండాచేసి హతమార్చాడు. నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే గిరిజన ద్రోహి బోయ, వాల్మికిలను ఎస్టీలుగా గుర్తించడంపై ఆగ్రహం



**సీతంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ్రోయ వాల్మికి కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ జగన్ ప్రభుత్వం తీర్మానం చేయడం, దీనికి గిరిజన ఎంఎల్ఏలు వ్యతిరేకించకపోవడం సరికాదని పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణతో పాటు ఇక్కడ గిరిజన సంఘ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ద్రోహి ఎంఎల్ఏ అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇక్కడ గిరిజన సంఘాలు నినదిస్తూ పోలీసుల ఎదుటే వాగ్వివాదానికి దిగి ఆందోళన చేపట్టారు. గిరిజన ఎంఎల్ఏగా వుండి గిరిజనులకు తీరని అన్యాయం చేశారంటూ ఆరోపించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ డివిజన్ సీతంపేట మండలంలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గిరిజన సంఘ నాయకులు అడ్డుపడతారని ఉద్దేశ్యంతో పోలీసులు ఆదివాసీ, గిరిజన సంఘ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. వేకువజామునుండే గిరిజన సంఘ నాయకులను అదుపులోకి తీసుకుని పాలకొండ, సీతంపేట స్టేషన్లకు తరలించారు. ఈ నేపథ్యంలో బుధవారం సీతంపేట చేరుకున్న పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణను కూడా అదుపులోకి తీసుకొని, వీరిపై బైండోవర్ కేసులు నమోదు చేసేందుకు సీతంపేట ఎస్ఐ నీలకంఠరావు సిద్ధం కావడంతో గిరిజన నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. మేము ధర్నాలు, రస్తారాకోలు చేపట్టడంలేదని మమ్మల్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై ఉద్దేశ్యమేమిటని గిరిజన నాయకులు బిడ్డిక శ్రీను, ఉమామహేశ్వరరావు, జయక్రిష్ణ, నాగేశ్వరరావులతో పాటు పలువురు గిరిజనులు పోలీస్ అధికారులను ప్రశ్నించారు. ఇంతలో పాలకొండ డిఎస్‌పి జివి.క్రిష్ణారావు సీతంపేట స్టేషన్‌కు చేరుకొని జరుగుతున్న పరిస్థితులను పరిశీలించారు. విషయం తెలుసుకున్న పాలకొండ ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి సీతంపేట స్టేషన్‌కు చేరుకొని పోలీసులతో మాట్లాడారు. గిరిజన సంఘ నాయకులను ఎందుకు అదుపులోకి తీసుకున్నారని డిఎస్‌పిను ఎంఎల్ఏ ప్రశ్నించగా మీకు తెలియకుండానే మమ్మల్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారా అని జయక్రిష్ణతో పాటు సంఘనాయకులు ఎంఎల్ఏను ప్రశి ంచారు. ఇంతలో పోలీసులు గిరిజన సంఘ నాయకులను బయటకు వెల్లిపొమ్మని చెప్పడంతో సంఘనాయకులు ఆవేదన చెంది ఎంఎల్ఏతో వాదనపడ్డారు.

అసెంబ్లీలో ఏనాడైన గిరిజన సమస్యలపై మీరు ప్రశ్నించారాని జయక్రిష్ణ ఎంఎల్ఏ ను నిలదీశారు. బోయ, వాల్మికిలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం పెట్టే సందర్భంలో ఒక గిరిజన ఎంఎల్ఏ గావుండి మీరెందుకు అడ్డుపడలేదని ప్రశ్నించారు. ఇప్పుడేమీ తెలియనట్టుగా ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తున్నారా అని ఎద్దేవా చేశారు. అప్పటికే పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు ఒక వైపు జయక్రిష్ణను, మరో వైపు ఎంఎల్‌ను సర్ది చెప్పి పోలీస్‌స్టేషన్ ముందే పంపించి వేశారు. దీంతో గిరిజన సంఘ నాయకులు సీతంపేట బస్టాండ్ ఆవరణలో జై ఆదివాసీ, జై ఆదివాసీ అంటూ. గిరిజన ద్రోహి ఎంఎల్ఏ అంటూ అక్కడనుండి వెనుదిరిగారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ రైళ్లు

**అనంతపురం, ఏప్రిల్ 5:** ఉభయ తెలుగు రా ష్ట్రాల్లోని కర్నూలు-సికింద్రాబాద్ రైలు మార్గంలో కర్నూలు-గద్వాల మధ్య ఇటీవల పూర్తీఅయిన 54 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గంతో వందశాతం విద్యుదీకరణ పూర్తి కావడంతో ఈ మార్గంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ విద్యుత్ విభాగం ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ పి.డి.మిశ్రా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి మార్చి 25న విస్తృత తనిఖీలు నిర్వహించి నూతనంగా నిర్మించిన ఈ రైలు మార్గంపై రైళ్ల రాకపోకలకు పచ్చజెండా ఊపారు. దక్షిణాధి రాష్ట్రాల నుంచి ఉత్తరాధి రాష్ట్రాల మధ్య రైళ్ళ నిర్వహణలో మార్గ మధ్యంలో ఎలాంటి ఆటంకం లేకుండా రైలు బయలుదేరిన స్టేషన్ నుంచి గమ్యస్థానం చేరే స్టేషన్ వరకు ఎక్కడా ఇంజన్ మార్పిడి లేకుండా పూర్తీస్థాయిలో విద్యుత్ ఇంజన్లతోనే రైళ్లను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు సంబంధించిన సికింద్రాబాద్-చెన్నై, సికింద్రాబాద్-తిరువనంతపురం ప్రధాన రైలు మార్గంలో ఈనెల 6 గురువారం నుంచి చెంగల్పట్టు-కాచిగూడ-చెంగల్పట్టు మధ్య తిరిగే నంబర్ 17651/52 ఎగ్నోమ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను విద్యుత్ ఇంజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే కోర్బా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నంబర్ 12252 కోర్బా సూపర్ ఫాస్టు ఎక్ స్ప్రెస్ రైలును, యశ్వంత్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నంబర్ 15024 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలును, లక్నో నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నంబర్ 22684 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 6 గురువారం నుంచి విద్యుత్ రైలు ఇంజన్లతో నడపనున్నారు. వీటితోపాటు ఈనెల 12న బుధవారం హజరత్ నిజాముద్దీన్ నుంచి కొయంబత్తూరుకు బయలుదేరే నంబర్ 12648 కొంగు సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ ఈనెల 9న కొయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నంబర్ 12647 కొంగు సూసర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ ఈనెల 9న కాచీగూడ నుంచి నాగర్‌కోయిల్ వెళ్లే నంబర్ 16353 ఈనెల 8న నాగర్‌కోయిల్ నుంచి కాచిగూడ వెళ్లే నంబర్ 16354 నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్, ఈనెల 7న శుక్రవారం తిరుపతి-హజరత్ నిజాముద్దీన్-తిరుపతిల నుంచి బయలుదేరే నంబర్ 12707/08ఏపీ సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, ఈనెల 7న యశ్వంత్‌పూర్ నుంచి కోర్బా వెళ్లే నంబర్ 12251 కోర్బా ఎక్స్‌ప్రెస్, ఈనెల 11న మంగళవారం గోరఖ్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నంబర్ 15023 ఎక్స్‌ప్రెస్, ఈనెల 5న బుధవారం జైపూర్ నుంచి మైసూర్‌కు బయలుదేరే నంబర్ 12976 జైపూర్ సూపర్‌ఫాస్టు ఎక్స్ ప్రెస్, హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంట వెళ్లే నంబర్ 00762 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈనెల 7న శుక్రవారం కాచీగూడ నుంచి మంగళూరుకు బయలుదేరే నంబర్ 12789 సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్, రేణిగుంట నుంచి హజరత్ నిజాబుద్దీన్ వెళ్లే నంబర్ 00761 దూరంతో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఈనెల 8న మంగళూరు నుంచి కాచీగూడకు వెళ్లే నంబర్ 12790 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈనెల 9న ఆదివారం మధురై నుంచి కాచీగూడకు బయలుదేరే నంబర్ 17616, మధురై ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్ నుంచి జంబల్‌పూర్ వెళ్లే నంబర్ 12193 జంబల్‌పూర్ సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విద్యుత్ ఇంజన్లతో నడపనున్నామన్నారు. ఈనెల 10న సోమవారం, యశ్వంత్‌పూర్ నుంచి లక్నోకు బయలుదేరే నంబర్ 22683 లక్నో సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌కు, ఈనెల 8న శనివారం మైసూర్ నుంచి జైపూర్‌కు బయలుదేరే నంబర్ 12975 జైపూర్ సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్, కాచీగూడ నుంచి మధురైకు బయలుదేరే నంబర్ 17615 మధురై ఎక్స్‌ప్రెస్, జంబర్‌పూర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు బయలుదేరే నంబర్ 12194 జంబల్‌పూర్ సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైళ్లను పూర్తిస్థాయిలో విద్యుత్ ఇంజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# నెల్లూరులో కన్నబిడ్డను హతమార్చిన తల్లి

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండురోజులక్రితం కిడ్నాప్‌కు గురైన 18 నెలల చిన్నారి హారిక కథ విషాదాంతంగా ముగిసింది. వివరాలలోకి వెళితే.. బాలాజీనగర్ పరిధిలోని గుర్రాలమడుగు సెంటర్‌లో నివాసముంటున్న అనూష, మణికంఠ దంపతులకు రెండవ సంతానం 18 నెలల హారికను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారంటు తల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఎస్పీ విజయారావు హారిక కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని నగర డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసు విచారణలో కీలకపాత్ర పోషించిన బాలాజీనగర్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తనదైన శైలిలో కుటుంబసభ్యులను వారి బంధువులను విచారించారు. హారిక తల్లిని విచారించగా తానే నేరానికి పాల్పడినట్లు అంగీకరించడంతో ఆమెను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపారు. విచారణలో పలు విషయాలను వెల్లడించింది. అనూష కొంతకాలంగా తన భర్త మణికంఠకు దూరంగా ఉంటూ ఉన్నత ్విద్యను అభ్యసిస్తుంది. ఈ క్రమంలోనే తనకు ఇద్దరు ఆడపిల్లలవడంతో వారిని పెంచి పెద్దచేయడంలో తనకు ఆర్థిక వసతి లేకపోవడంతో ఈఘాతుకానికి పాల్పడినట్లు ముద్దాయి నేరం అంగీకరించిందని నగర డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు. అనూష తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి నిద్రపోతున్న హారికను తన ఇంటి వెనుకవైపునున్నటువంటి సర్వేపల్లి కాలువలో తానే పడవేశానని చెప్పిన తర్వాత పోలీసులు గజ ఈతగాళ్ళ సాయంతో చిన్నారి హారిక మృతదేహం కోసం గాలించారు. చిన్నారి మృతదేహం గుర్తుపట్టలేని విధంగా దొరికింది.

ముద్దాయి హారికను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ చూపించిన బాలాజీ నగర్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.

# గజ మాల తెగిపడటంతో నారా లోకేష్‌కు తృటిలో తప్పిన ప్రమాదం!

## - మాల ఒకవైపున పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదరి ్శ నారా లోకేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర 61వ రోజు అనంతపురం జిల్లాలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. పాదయాత్ర కూడేరు మండల కేంద్రానికి చేరుకోగా ఆయనకు క్రేన్ సాయంతో గజమాల వేయడానికి పార్టీ శ్రేణులు యత్నించిన సమయంలో క్రేన్ నుండి మాల తెగిపోయింది. మాల ఒకవైపు తెగి నారా లోకేష్ భుజ ం మీదుగా పక్కకు పడగా ఆయనకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఒకరిమీద ప్రేమ.. మరొకరి పాలిట శాపంగా మారిన వైనం

**అమలాపురం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త బ్యూరో:** అమలాపురం డిఎస్పీ వై.మాధవరెడ్డి్డ , అమలాపురం టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.దుర్గా ్గ శేఖర్‌రెడ్డి్డ ల పర్యవేక్షణలో ఏఎంజీ కాలనీలో ఈనెల 4వతేదీ మంగళవారం జరిగిన మహిళ హత్య, మరో మహిళ హత్యాయత్నం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మృతురాలు మన్నే శ్రీదేవి, అమలాపురం పట్టణం, ఏఎంజి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమెకు వివాహం అయ్యి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఆమె భర్త అమలాపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నారు. కామెండి వెంకటరమణ ఇంట్లో శ్రీదేవి సుమారు 15 సంవత్సరాల నుండి ఇంటి పనిచేస్తోంది. ప్రతీరోజూ మద్యాహ్నం 3గంటలకు వచ్చి పని ముగించుకుని తిరిగి సాయంత్రం వెళి ్లపోతుండేది. అయితే కామెండి వెంకటరమణ కుమార్తె వీపు నాగదుర్గ ్గ (నిత్య)కు సుమారు 5నెలల క్రితం స్నాఫ్ చాట్ యాఫ్ ద్వారా నెల్లూకు చెందిన కోట హరికృష్ణతో పరిచయం ఏర్పడింది. వారు ఫోన్‌లో తరచూ మాట్లాడుకుంటారు. స్నేహంగా మెలిగేవారు. అయితే వీపు నాగదుర్గకు వివాహం అయ్యిందని తెలిసి కూడా గత కొద్ది రోజుల నుండి ఆమెను ప్రేమిసు ్తన్నానని హరికృష్ణ వేధించేవాడు. అతనిలో వచ్చిన మార్పును గమనించిన నాగదుర్గ అతనితో ఫోన్ల్లో మాట్లాడటం, స్నాఫ్ చాట్ యాఫ్‌లో చాటింగ్ చెయ్యడం తగ్గించింది. దీంతో హరికృష్ణ ఎన్నిసార్లు నాగదుర్గకు ఫోన్ చేసినా, మేసేజ్ చేసినా రిప్లై ఇవ ్వకపోవడంతో విసుగుచెందాడు. గతంలో నాగదుర్గ తనతో ఫోన్‌లో మాట్లాడినప్పుడు చెపి ్పన అడ్రస్ వివరాలు గుర్తుపెట్టు ్టకున్నాడు. నెల్లూరు నుండి అమలాపురం ఎర్ర వంతెన వద్దకు వచ్చాడు. విత్తనాల కాలువగట్టు రూటులో బస్టాండ్ వద్ద్ద ఉన్న శ్రీదేవి బార్ అండ్ రెస్టారెంట్ వద్ద్ద మద్యం సేవించాడు. నాగదుర్గ తన మాట వినడం లేదు.. తనను పట్టించుకోవట్లేదు అని, తనను అంతం చేయాలనే ఉద్దేశ్యానికి వచ్చాడు. గతంలో నాగదుర్గ్గ చెప్పిన అడ్రస్ ప్రకారం తన ఇంటి వద్దకు వెళ్లాడు. అక్కడ బిలి ్డంగ్ పైన బట్టలు తీసు ్తన్న నాగదుర్గ తల్లి్లి కామెండి వెంకటరమణను గతంలో నాగదుర్గ ఇన్స్టాగ్రామ్ యాఫ్‌లో షేర్ చేసిన ఫోటోలు ఆధారంగా గుర్తుపట్టాడు. ఆమెతో మరో మహిళ మన్నే శ్రీదేవి ఉండటం గమనించాడు.

# దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహావ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్

## మంత్రి మేరుగ నాగార్జున - విజయవాడలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**విజయవాడ, ఏప్రిల్5, ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలకు దిక్సూ చి, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఃంచదగిన మహావ్యక్తి భారత దివంగత మాజీప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని సాంఘిక సంక్షేమశాఖామాత్యులు మేరుగు నాగార్జున అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి మహోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ నగరంలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి మెరుగు నాగార్జున పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్సవ వేదికపై ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మం త్రి నాగార్జున అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మెరుగు నాగార్జున మాట్లాడుత చిన్ననాటి నుంచే అనేక ఒడిదుడుకుల అధిగమించి భారత రాజకీయాలను ఒంటిచేత్తో నడిపించిన ధార్శనీకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని శా ్లఘించారు. కేంద్రమంత్రిః పదవులను సమర్ధవంతంగా నిర్వహించటమేకాకుండా ఆయా శాఖామాత్యులుగా ఉన్న సమయంలో విప్లవాత్మక చర్యలకు నాంది పలికి తన ముద్రవేసాడని గుర్తు చేసుకున్నారు. పేదలకు చదువు విలువ చెప్పి వారికి చదువు ఎంత




ముఖ్యమో అవగాహన కల్పించడంలో ప్రముఖ పాత్ర వహించారన్నరు. నేటి తరం బాబు జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత స్ధానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కరహ్, పూలై, జగ్జీవన్‌రామ్ తదితరల ఆశయాలు, ఆలోచనా విధానాలను అందిపుచ్చుకుని ముఖ్యమం త్రి జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు. విజయవాడ సెంట్రల్ శాసనసభ్యుడు మల్లాది విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కులవివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సమత, సమానత్వం కోసం పోరాడుతునే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న దీశాలి జగ్జీవన్ రామ్ అన్నారు. ఒకే నియోజకవర్గం నుంచి 10 సార్లు పార్లమెంటుకు ఎన్నికైన రాజకీయ నేత జగ్జీవన్ అన్నారు మాజీ మంత్రి వెల్లంపలి ్ల శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఏపీ మాల సంక్షేమ సహకార ఆర్ధిక సంస్ద చైర్మన్ పెదపాటి అమ్మాజీ, ఏపీ ఫైబర్‌నెట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పి.గౌతమ్‌రెడ్డి, ఏపీఐడీసీ చైర్మన్ బండి పుణ్యశీల, ఏపీ కాపు సంక్షేమ, అబివృద్ధి సంస్ద చైర్మన్ అడపా శేషగిరి, జిల్లా గ్రంథాలయ సంస్ద చైర్మన్ టి.జమల పూర్ణమ్మ, విజయవాడ నగర పాలక మండలి డిప్యూటీ చైర్మన్ అవుతు శైలజారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ రలెక్టరు శ్రీవాస్.నుపూర్, అజయ్‌కుమార్, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థినీలు పలు దేశభక్తి గీతాలను ఆలపించారు. వివిధ దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మెగా కపుల్ బేబీషవర్ సెలబ్రేషన్స్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల .. ఈసమాజం బాగుండాలంటూ మాతృత్వం కోసం పిలుపునిచ్చే వ్యక్తుల్లో ఎపుడూ ముందుంటారనే సంగతి తెలిసిందే.. ఈ వారాంతంలో ఆమె తన భర్త గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తో కలిసి దుబాయ్‌లో బేబీ షవర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి దగ్గరి స్నేహితులు, కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.. ఈ వేడుకలోరామ్‌చరణ్, ఉపాసన జంట చూడ ముచ్చటగా ఉంది.. ఉపాసనకు ఎల్లప్పుడూ మద్దతు అందించే ఆమె సోదరి అనుప్పాల కామినేనేని , సింధూరిరెడ్డి ఈ పార్టీని అద్భుతంగా నిర్వహించారు. ఇవి వారికి మరపురాని క్షణాలుగా చెప్పవచ్చు.. ఉపాసన అమ్మమ్మ ఈ వేడుకలో హుందాగా కన్పించి అందరి హృదయాలను దోచుకున్నారు. ఉపాసన, రామ్‌చరణ్‌తో కలిసి జరుపుకున్న ఈ వేడుకలకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇదిలా ఉండాగా, అపోలో హాస్పిటల్స్ సిఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్‌గా, యువర్ లైఫ్ వ్యవస్థాపకురాలిగా, దాతృత్వాని కొనసాగిస్తూనే సమాజంలో బాగుకోసం అచంచలమైన నిబద్ధతను చూపించారు. సమాజంలో సానుకూల ప్రభావాన్ని సృష్టించటానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. రామ్‌చరణ్, ఉపాసన కామినేనికొణిదెల జంట చాలా మందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తున్నారు. త్వరలోనే తల్లిదండ్రులుగా మారబోతున్న వీరి కొత్త ప్రయాణం చాలా గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు.

# 'మ్యూజిక్ స్కూల్' నుంచి లిరికల్ సాంగ్

ఓ అపార్ట్‌మెంట్‌లో కొందరు చిన్న పిల్లలు కలిసి ఫుట్‌బాల్ ఆడుకుంటారు. అంతలో వారి దగ్గరికి వారి ఫ్రెండ్ వస్తుంది. ఈ మమ్మీలంతా ఎపుడూ చదువు చదువనే అంటుంటారు. పాట గీటా టైమ్ వేస్ట్ అంటారు.. అంటూ ఇప్పటి తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తున్నారనే విషయాన్ని పాట రూపంలో చక్కగా పాడింది ..అసలు ఆ అమ్మాయి ఎవరు? ఎపుడూ చదువుకోకుండా అప్పుడప్పుడు ఆటపాటలను నేర్చుకోవాలని ఎందుకు చెబుతుందనే విషయం తెలియాలంటే మే 12న తెలుగు,




హిందీ, తమిళ భాషల్లో రిలీజ్ అవుతున్న మ్యూజిక్ స్కూల్ సినిమాచూడాల్సిందే అంటున్నారు దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల.. ఈసినిమాను హిందీలో పివిఆర్ ,తెలుగులో ఎస్వీసి బ్యానర్‌పై దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై షర్మన్ జోషి, శ్రియాశరన్, షాన్, సుహాసిని మూవీలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో రూపొందింది.. మ్యాస్ట్రో ఇళయ రాజా సంగీతం అందిస్తున్నారు.. పక్కా ప్రమోషనల్ ప్లానింగ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ మూవీనుంచి బుధవారం చదువే..చదువంతా.. అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది.. పాటలో ఇప్పటి విద్యావ్యవస్థ ఎలా ఉంది.. దాని వల్ల పిల్లలపై ఒత్తిడి ఎలా పెరిగిపోతుందనే విషయాలను చక్కగా చెప్పే ప్రయత్నం చేశారు.. ఇందులో మొత్తం 11 పాటలున్నాయి..






# 'ఉస్తాద్ భగత్‌సింగ్': షూటింగ్ స్టార్ట్



గబ్బర్‌సింగ్ వంటి బిగ్గెస్ట్‌బ్లాక్ బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, దర్శకుడు హరీష్‌శంకర్ జోడీ ఇపుడు ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం రెండోసారి చేతులు కలిపారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈసినిమాలో పవన్‌కల్యాణ్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం గత డిసెంబర్‌లో పలువురు సినీప్రముఖుల పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే.. బుధవారం నుంచి ఈసినిమా చిత్రీకరణ మొదలైంది..ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ అనంద్ సాయి రూపొందించిన అద్భుతమైన పోలీసు స్టేషన్ సెట్‌లో మొదటి షెడ్యూల్ జరగనుం ది.. కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్న ఈ షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్‌తోపాటు ఇతర ముఖ్యతారాగణం పాల్గొననుంది.. ఈచిత్రం కోసం అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీ తం అందిస్తున్నారు.. అశుతోష్ రాణా, నవాబ్‌షా, కేజీఎఫ్ అవినాష్ , గౌతమి, నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ నటిస్తు న్నారు.



# పౌరాణిక ప్రణయగాథ 'శాకుంతలం'

అనిర్వచనీయమైన ప్రేమ, భావోద్వేగాల కలబోతగా రూపొందిన అజరామరమైన పౌరాణిక ప్రణయగాథగా రూపొందుతోంది 'శాకుంతలం'మూవీ.. లేడీ కన్నులు, నెమలి నడక, సివంగి నడుము.. మనసుల పరిచయం కంటే మనుషుల పరిచయం గొప్పదా ఏం.. వంటి అద్భుతమైన సంభాషణలు, అంతకుమించి కళ్లు ఆనందంతో విప్పారే సన్నివేశాలు ఇవన్నీ కలబోసిన చిత్రమని ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది.. ప్రతి సన్నివేశాన్ని కుంచెతో బొమ్మ గీసినట్టు అద్భుతంగా తెరకెక్కించారు గుణశేఖర్.. మహాభారతంలోని అద్భుతమైన ప్రేమకథగా మనం చెప్పుకునే దుష్యంత, శకుంతల ప్రేమగాథను మహాకవి కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం కావ్యంగా రాశారు. దీన్ని ఆధారంగా చేసుకుని సిల్వర్ స్క్రీన్‌పై గుణశేకర్ రూపొందించిన విజువల్ వండర్ శాకుంతలం... పాన్‌ఇండియా మూవీగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది.. తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీఎత్తున రిలీజ్ అవుతుంది.. ఇప్పటికే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరూ ఈసినిమాకోసం వెయిట్ చేస్తున్నారు.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. శకుంతలగా సమంత అందం, అమాయకత్వం,, కలగలిపిన నటన, దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ లుక్, వారి మధ్య ప్రేమ సన్నివేశాలు, భావోద్వేగ ప్రయాణం ఎంత హృద్యంగా ఉంటుందనేది ఈట్రైలర్‌లో మరోసారి చక్కగా చూపించారు.. అలాగే యాక్షన్ సన్నివేశాలు కూడ వావ్ అన్పించేలా ఉన్నాయి. దుర్వాస మహర్షి మహామునిగా మోహన్‌బాబు , చిన్ననాటి భరతుడి పాత్రలో అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ ఇలా ప్రతి అంశం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది..శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణటీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గా ఆడియెన్స్‌కు అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి సిద్ధమైంది..



# అసలు పుష్ప ఎక్కడ, ఆసక్తికరంగా...

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా, దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప. పుష్ప సినిమా రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసి ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్. పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ నటించిన తీరు, డైలాగ్ డెలివరీ, వాయిస్ మాడ్యులేషన్, యాటిట్యూడ్ ఇవన్నీ తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. ఇప్పటి వరకు తెలుగు, మలయాళ, ప్రేక్షకులకు మాత్రమే సుపరిచితమైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులందరికీ చేరువయ్యారు. ఈచిత్రం ఇంపాక్ట్ ఎలా ఉందంటే,, క్రికెటర్స్, రాజకీయ నేతలు సినిమాల్లోని డైలాగులు తమదైన శైలిలో చెబుతూ సోషల్‌మీడియాలో హల్‌చల్ చేశారు.. పుష్ప2 చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం గ్లింప్స్‌ను రిసెంట్‌గా యూనిట్ విడుదల చేసింది.. ఈ గ్లింప్స్‌లో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తిరుపతి జైలు నుంచి బుల్లెట్ గాయాలతో తప్పించుకున్న పుష్ప ..అని న్యూస్ విన్పిస్తుంది.. ఆ తర్వాత అసలు పుష్ప ఎక్కడ.. అని ఒక వాయిస్ ఓవర్ విన్పిస్తుంది.. 20 సెకర్ల నిడివిగల ఈ వీడియోను ఆసక్తికరంగా కట్ చేశారు.. ఈ గ్లింప్స్ పూర్తి వీడియోను ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే కానుకగా ఏప్రిల్ 7న సాయంత్రం 4.05 గంటలకు రిలీజ్ చేయనున్నారు..

# అశోక్ గల్లా యాక్షన్ ప్యాక్డ్ అవతార్

'హీరో' మూవీతో సినీ అరంగేట్రం చేసి అందరినీ అలరించిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు , సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా.. ప్రస్తుతం తన రెండవ ప్రాజెక్టు అశోక్ గల్లా2 చేస్తున్నారు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు.. లలితాంబిక ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. కె.సాగర్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. అశోక్ గల్లా పుట్టినరోజు



సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలిపారు. అశోక్‌ని యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ వీడియోలో రగ్గడ్‌గా , చివర్లో తన మీసాలతో మెలితిప్పినట్టు అశోక్ గల్లా కన్పించారు. దర్శకుడు అర్జున్ జంధ్యాల మాస్ డైరెక్టర్ బోయపాటికి శిష్యుడు.. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో బోయపాటి మార్క్ గమనించవచ్చు... టాప్ టెక్నీషియన్లు ఈసినిమాకు పనిచేస్తున్నారు.. ఇటీవల వచ్చిన ధమాకా చిత్రానికి బ్లాక్‌బస్టర్ సంగీతం అందించిన బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

# ఏప్రిల్ 7న 'మీటర్లు' బ్లాస్ట్ అవుతాయి: కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్... నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైనర్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో కిరణ్‌అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం హై ఓల్టేజ్‌తో స్టార్ట్ అయ్యిందన్నారు. ఎక్కడా రాజీపడకుండా చెర్రీగారు నిర్మించారని అన్నారు. నవీన్‌గారికి, రవిగారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అతుల్య రవి చాలా బాగా పెర్ఫార్మ్ చేసిందన్నారు.. రమేష్ కూడ నన్ను చాలా డిఫరెంట్‌గా చూపించారన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఏది కావాలో అవన్నీ ఇందులో ఉంటాయన్నారు. సినిమా అవుట్ అండ్ అవుట్ మీటర్‌లో ఉంటుందన్నారు. సినిమా హై ఓల్టేజ్ ఎనర్జిటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు. ఏప్రిల్ 7న మీటర్లు బ్లాస్ట్ అవుతాయన్నారు. ప్రముఖ




దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, ప్రతి దర్శకుడికి మంచి బ్యానర్ నుంచి రావాలన ఇకల ఉంటుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్, నవీన్గఆరు, రవిగారు, చెర్రీగారు వెనుక ఉండటం రమేష్ అదృష్టం అన్నారు. కార్యక్రమంలో బుచ్చిబాబు సానా,నవీన్ యెర్నేని, నిర్మాత చెర్రీ, అతుల్య రవి, దర్శకుడు రమేష్‌కదూరి, సప్తగిరి, గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.

# 'ధూమ్ ధామ్ దుమారం'

జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ధూమ్ ధామ్ దుమారం'.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరా బాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తన వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ రాజు.బి. యాదవ్ మాట్లాడుతూ, శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో కొమురవెల్లిలో ఈనెలలో టెంపుల్, ఇతర పరిసర ప్రాంతాల్లో ఫైట్, సీన్స్ ఫ్యామిలీ సెంటిమెంట్ సీన్స్ చిత్రీకరణ జరుపు తామని అన్నారు. మల్లిక్‌బాబు హీరోగా, ఇషాను హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో రాజు.బి. యాదవ్, లక్ష్మీరావు



హైమావతి, ఎం.సుబ్బ రాజు, కెవిస్ దేవి, నరసింహ, నవల్ కిశోర్ అగర్వాల్, మహేష్ గుడుగుంట్ల తదితరులు నటిస్తున్నారు.



# ధోనీ,యువీలకు ఎంసిసి లైఫ్‌టైమ్ సభ్యత్వం!

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ దోనీకి అరుదైన గౌరవం దక్కింది. క్రికెట్‌నిబంధనలు రూపొందించే మెల్‌బోర్న్ క్రికెట్‌క్లబ్(ఎంసిసి) ధోనీకి జీవితకాల సభ్యత్వం ఇచ్చింది. ఒక్క ధోనీకే కాకుండా భారత్‌నుంచి మరో నలుగురుక్రికెటర్లుకు ఈ గౌరవం దక్కింది. ఎంసిసి బుధవారం 19 మందికి ఈ జీవితకాల సభ్యత్వాన్ని ఇచ్చింది. ఇందులో ఎనిమిది టెస్టుదేశాలనుంచి మాజీ క్రికెటర్లకు అవకాశం లభించగా ఒక్కభారత్‌నుంచే ఐదుగురు ఉన్నారు. లండన్‌కేంద్రంగాపనిచేసే ఎంసిసి భారత్‌ఋంచి దోనీతోపాటు యువరాజ్‌సింగ్, సురేశ్‌రైనా,మిథాలిరాజ్, జులన్‌గోస్వామిలకు ఈ లైఫ్‌టైమ్ సభ్యత్వం ఇచ్చింది. 2011 వన్డేప్రపంచకప్, 2007 టి20 ప్రపంచకప్‌లో కెప్టెన్‌గా భారత్ జట్టును ధోనీ విజేతగా నిలిపాడు. అలాగే ఈరెండు మెగాటోర్నీల్లో యువరాజ్‌సింగ్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. ఇక సురేశ్‌రైనా 13 ఏళ్ల వన్డేకెరీర్‌లో 5500 పరుగులుచేసాడు. భారత మహిళా జట్టు కెప్టెన్‌గా సుదీర్ఘకాలం కొనసాగిన మిథాలిరాజ్ 211 ఇన్నింగ్స్‌లో 7805 పరుగులుచేసింది. మరోవైపు ఫాస్ట్‌బౌలర్ ఝులన్‌గోస్వామి వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. ఆమె 204 వన్డేల్లో 255 వికెట్లుతీసింది. ఈ ఇద్దరూ ప్రస్తుతం క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకీ రిటైర్మెంట్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌తోపాటు ఇంగ్లండ్‌నుంచి కూడా ఐదుగురు మాజీ ప్లేయర్లకి లైఫ్‌టైమ్ సభ్యత్వం గౌరవం లభించింది. ఆస్ట్రేలియా బంగ్లాదేశ్,న్యూజిలాండ్; పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌నుంచి కూడా మాజీ క్రికెటర్లు ఈ లిస్టులో ఉన్నారు.




# ఆరెంజ్‌క్యాప్ రేసులో తిలక్‌వర్మ!

**ముంబయి:** ఐపిఎల్ 2023 ఆరెంజ్‌క్యాప్ రేసులో తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మ నిలిచాడు. గత మార్చి 31నుంచి ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లు జరుగుతుండగా ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ముగిసాయి. టోర్నీలోని పదిజట్లుకూడా కనీసం ఒక్కమ్యాచ్‌ని ఆడేసాయి. ఈరోజు రాజస్థాన్ రాయల్స్,పంజాబ్‌కింగ్స్ మధ్య గౌహతి వేదికగా 8వ మ్యాచ్ జరగబోతోంది. ఐపిఎల్ 2023లో ఇప్పటివరకూ అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌జాబితాలో చెన్నై సూపర్‌కింగ్స్



ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ 149 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఆతడు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనే ఈపరుగులుచేయగా లక్నో సూపర్‌ఘెయింట్స్ ఓపెనర్ కైల్ మేయర్స్‌కూడా రెండు మ్యాచ్‌ల్లో 126 పరుగులుచేసి రెండోస్థానంలో ఉన్నాడు. ఇక ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ రెండుమ్యాచ్‌ల్లోకలిపి93 పరుగులుచేయగాముంబయి ఇండియన్స్ ఆడుతున్న తిలక్‌వర్మ ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు ఆడిన ఒక్కమ్యాచ్‌లోనే 84,82 పరుగులతో టాప్5లో కొనసాగుతున్నారు. హైదరాబాదీ అయిన తిలక్‌వర్మ గత ఆదివారం రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో చివరివరకూ ఒంటరిపోరాటంచేసి ఆ84 పరుగులు చేసాడు. ఐపిఎల్‌లో ఈ 20 ఏళ్ల తిలక్‌కి ఇదే బెస్ట్ స్కోరు. మరోవైపు అదే మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ 82 పరుగులుచేసాడు. 2021లోరుతురాజ్‌గైక్వాడ్ 635 పరుగులతో ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# కెకెఆర్ జట్టుకు అయ్యర్‌ప్లేస్‌లో జేసన్‌రాయ్



**కోల్‌కత్తా:** వెన్నునొప్పితో బాధపడుతున్న కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ త్వరలోనే శస్త్రచికిత్సకువెళుతున్నాడు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ టైటిల్ కప్‌నేపథ్యంలో సర్జరీనికూడా వాయిదావేసుకోవాలని భావించినా నొప్పి వేధిస్తుండటంతో అయ్యర్ మనసు శస్త్రచికిత్సకే వెళ్లింది. సర్జరీ జరిగితే కనీసం మూడునెలలపాటు అయ్యర్ ఆటకు దూరం కావాలి. ఆపరేషన్ లేకుంటే ఐపిఎల్ రెండో అర్థభాగంనుంచి అందుబాటులో ఉంటాడని భావించారు. కానీ సర్జరీ కారణంగ ఆమొత్తం ఐపిఎల్‌కు దూరం అయ్యాడు. దీనితో కోల్‌కత్తాఫ్రాంచైజీ యాజమన్యాం అయ్యర్‌ఖు రీప్లేస్‌మెంట్‌ప్రకటించింది. ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్ జేసన్‌రాయ్‌ని అయ్యర్‌స్థానంలో తీసుకుంది. గత ఏడాది డిసెంబరులోజరిగిన వేలంలో 1.5 కోట్ల ధరతో వేలంలోకి వచ్చిన రాయ్‌ని ఫ్రాంచైజీలు కొనుగోలుచేయలేదు. పంజాబ్, గుజరాత్‌లు కూడా జేసన్‌రాయ్‌కోసం ప్రయత్నించాయి. దీనితో వారితోపోటీపడి కోల్‌కత్తా ఆతడిని 2.8 కోట్లకు దక్కించుకుంది. 2017,2018 సీజన్‌లలో ఆడిన రాయ్ 2021 సీజన్‌లో హైదరాబాద్‌కు ఆడాడు. ఆసీజన్‌లో ఐదు మ్యాచ్లఉ ఆడిన ఇంగ్లీష్‌క్రికెటర్ ఒక అర్థశతకం కూడా చేసాడు. 150పరుగులుపూర్తి చేసాడు. 64 టి20ల్లో 137కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 1522 పరుగులుచేసాడు.ప్రస్తుతం కెకెఆర్‌జట్టుకు నితీష్‌రాణా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అలాగే అయ్యర్‌కూడా ఎన్‌సిఎల్‌లో శిక్షణలో ఉన్నాడు. సీజన్‌లో కోల్‌కత్తా ఓటమితో ప్రారంభించింది. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓడిన కోల్‌కత్తా గురువారం రాయల్‌ఛాలెంజర్స్‌తో పోటీపడుతున్నది

# సాయికి మంచి భవిష్యత్తు ఉంది..

## జీటీ జట్టులో సాయిసుదర్శన్‌పై కెప్టెన్ హార్దిక్ పాండ్యా

**అహ్మదాబాద్:** ఢిల్లీకేపిటల్‌తోజరిగిన మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్‌తో అందరి దృష్టిలో పడిన గుజరాత్ ఆటగాడు సాయిసుదర్శన్. టాప్ ఆర్డర్ విఫలం అయినా భారీ షాట్లు ఆడుతూ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. ఈ తమిళనాడు కుర్రాడు 48 బంతుల్లో అజేయంగా 62 పరుగులుచేసి తన సత్తాచూపించాడు. ఆతడి ఆటతీరును కెప్టెన్ హార్దిక్ పాండ్య మెచ్చుకున్నాడు. ఆతడు ఇలాగే ఆడితే టీమిండియాలోభాగమయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనావేసాడు. సాయి చాలా అద్భుతంగా ఆడుతున్నాడు. ఆతడికి సహాయక సిబ్బందికి ఆక్రెడిట్ దక్కుతుంది.

ఆతడు గత 15 రోజుల్లోచేసిన బ్యాటింగ్‌ప్రదర్శన ఆతడి కష్టానికి ప్రతిఫలం. ఆతడు ఇలాగేముందుకెళితే నా అంచనా ప్రకారం మరో రెండేళ్లలోఫ్రాంచైజీక్రికెట్‌లో గొప్పగా ఏదైనా చేసేస్తాడని టీమిండియాకూ ఎంపికయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని హార్దిక్ అన్నాడు. తొలిమ్యాచ్‌లో ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన సాయి చెన్నైపై ఛేదనలో 22 పరుగులుచేసాడు. ఇక రెండో మ్యాచ్‌లో అలవోకగా షాట్లు ఆడి తన సత్తా చూపించాడు. సుదర్శన్‌ను వేలంలో గుజరాత్‌కనీసంధర రూ.20 లక్షలకే సొంతంచేసుకుంది.

# పురుషుల టి20లో మహిళా అంపైర్!



**ఆక్లాండ్:** క్రికెట్‌లో ఇక మహిళా అంపైర్ల హవా మొదలయింది. మహిళాక్రికెట్‌మ్యాచ్‌లలో కూడా ఇప్పటివరకూ పురుష అంపైర్లే ఉంటున్నారు. కిమ్‌కాటన్ ఇపుడు పురుషుల క్రికెట్‌మ ఆచ్‌ల్లో పూర్తిస్థాయి మహిళా అంపైర్‌గా ఆమెచరిత్ర సృష్టించారు. డ్యునెడిన్‌లో న్యూజిలాండ్ శ్రీలంకలమధ్య జరిగిన రెండో టి20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో ఆమె అరంగేట్రంచేసారు. తోటి ఫీల్డ్ అంపైర్ వేన్‌నైట్స్‌తోకలిసి గ్రౌండ్‌లో కనిపించారు. 48ఏళ్ల కిమ్‌కాటన్ న్యూజిలాండ్ దేశస్థురాలు. 2018నుంచి తన కెరీర్‌లో 54 టి20 ఇంటర్నేషనల్స్, 24 వన్డే ఇంటర్నేషనల్స్‌ల్లో టివి అంపైర్ ఫీల్డ్ అంపైర్‌గాపనిచేసినప్పటికీ అవన్నీ మహిళాక్రికెట్‌మ్యాచ్‌లే. తొలిసారిగా 2020 హామిల్టన్‌లో భారత్ కివీస్‌జట్లమధ్య జరిగిన పురుషులక్రికెట్‌మ్యాచ్‌లో ఆమె మొదటిసారి టివి అంపైర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఇపుడు తాజాగా కివీస్‌శ్రీలంకలమధ్య జరిగినరెండో టి20 ఇంటర్నేషనల్‌లో ఫీల్డ్ అంపైర్‌గా గ్రౌండ్‌లో అడుగుపెట్టారు. ఈమ్యాచ్‌లో కివీస్‌ఘనవిజయం సాధించింది. తొమ్మిది వికెట్ల తేడాతో శ్రీలంకను మట్టికరిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 19 ఓవర్లలో 141పరుగులకు ఆలౌట్ అయింది.

# ముంబయి ఇండియన్స్‌కు ప్లేఆఫ్స్‌కూడా కష్టమే!

## జట్టులో చాలా లోపాలున్నాయ్: టామ్‌మూడీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ను పరాజయంతో ప్రారంభించిన ముంబయి ఇండియన్స్ ఫైనల్‌కు చేరకుండానే ఇంటిదారిపడుతుందని హైదరాబాద్‌మాజీ కోచ్ టామ్ మూడీ అన్నాడు. ముంబయి ఇండియన్స్ జట్టులో చాలా లోపాలున్నాయని ఆ జట్టు ప్లే ఆఫ్స్‌చేరినా గొప్పేనని అన్నాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగలూరుతో జరిగిన తొలిమ్యాచ్‌లో సమిష్టిగా విఫలమైన ముంబయి ఇండియన్స్ 7ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. ఈ ఓటమిపై ఛానల్ ఇంటర్వ్యూలో టామ్‌మూడీ మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ ఆటతీరుపై విమర్శలు వచ్చాయి. ఈ తరహా ప్రదర్శననే కొనసాగిస్తే ఈసారి కూడా రోహిత్‌సేన ఫైనల్‌చేరదన్నాడు. ముంబయి జట్టు పేలవప్రదర్శన ఆందోళనకు గురిచేసే అంశం ఐపిఎల్‌ప్రారంభానికి ముందు కూడా ముంబై ఇండియన్స్‌పై ఇదే చెప్పానని అన్నాడు. ముంబయి ఇండియన్స్ కాంబినేషన్‌లో సమతుల్యత



లేదని జట్టులో మెరుగ్గా బౌలింగ్‌చేసే దేశీయ, అంతర్జాతీయ ఆటగాళ్ల కరువయ్యారని,ఇక విదేశీ ఆటగాళ్ల పరంగాకూడా వారికి కాంబినేషన్ సెట్‌కావడంలేదని టామ్‌మూడీ చెప్పాడు. 16ఏళ్ల లీగ్‌చరిత్రలో అత్యధికంగా ఐదుసార్లు టైటిల్‌గెలిచిన ముంబయి ఇండియన్స్ ఐపిఎల్ 2020 మెగా వేలం తర్వాత బలహీనంగా మారింది. కొత్తగా రెండు జట్లు రావడంతోముంబయి తయారుచేసుకున్న కోర్‌టీమ్ చెల్లాచెదురైంది. జట్టులో సీనియర్లు పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతుండటం విజయావకాశాలను దెబ్బతీస్తోందని టామ్‌మూడీ అన్నాడు.

# యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభంపై జెపి మోర్గాన్ కలవరం

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ఆర్థిక మందగమనం ఒకటి. 2008 తరహా మాంద్యం తప్పదని కొందరు విశ్లేషకులు చెబుతుండగా, భయపడాల్సిన పని లేదని మరి కొందరు ఆర్థికవేత్తలు అభయమిస్తున్నారు. కానీ ఆయా దేశాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాళా తీయడం చూస్తుండే మాత్రం పరిస్థితి చేయిదాటిందని భావించకతప్పడం లేదు. ఈ నేపథ్యంలో జెపి మోర్గాన్ చేజ్ అండ్ కో సిఇఒ లేఖ మార్కెట్ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. జెపి మోర్గాన్ చేజ్అండ్‌కో సిఇఒ జామీ డిమోన్ వాటాదారులకు ఇటీవల ఒక లేఖ రాశారు. యుఎస్‌లో కొనసాగుతున్న బ్యాంకింగ్ సంక్షోభం, దాని దీర్ఘకాలిక ప్రభావాల గురించి అందులో ఆందోళన వ్యక్త చేశారు. 43 పేజీలతో కూడిన ఈ లేఖలో బ్యాంకుల పనితీరు, నియంత్రణ, భౌగోళిక రాజకీయాలతో సహా అనేక అంశాల గురించి ప్రస్తావించారు. ప్రస్తుత సంక్షోభం ఇంకా ముగియలేదని, రాబోయే సంవత్సరాల్లో దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కొన్నేళ్ల క్రితం మాదిరిగానే ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులు ఎదుర్కొంటోందని డిమోన్ తెలిపారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు, క్రెడిట్ స్యూయిల వైఫల్యాలను




యుబిఎస్ ద్వారా గత నెలలో గట్టెక్కించిన తర్వాత బ్యాంకింగ్ రంగం కొత్త తరహా సంక్షోభంలోకి మళ్లిందన్నారు. ఇది 2008 తరహా మాంద్యం పెద్ద బ్యాంకులు, రుణదాతలు, బీమా సంస్థలను తీవ్రంగా నష్టపరిచినట్లు జెపి మోర్గాన్ చేజ్అండ్ కో సిఇఒ పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంలో కొన్ని ఆర్థిక సంస్థలు, తక్కువ సమస్యలు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తద్వారా వీటిని పరిష్కరించడం అంత కష్టమేమీ కాదన్నారు. అయితే బ్యాంకులతో పోటీపడుతూ రుణాలు, క్రెడిట్ కార్డులు, జారీచేస్తున్న బ్యాంకింగేతర సంస్థల విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులకు అవసరమైనప్పుడు రుణాలు అందించడానికి వెనకడుగు వేయడాన్ని ప్రశ్నించారు.

# కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద సిండికేట్ రుణం


**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ అతిపెద్ద సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని అనుబంధ జియో ఇన్ఫోకామ్‌లు 5 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.41 వేల కోట్లు విదేశీ రుణాలను సేకరించింది. ఇది భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద సిండికేట్ రుణమని వ్యాపార వర్గాలు వెల్లడించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గత వారం 55 బ్యాంకుల నుంచి 3 బిలియన్ డాలర్లు అంటే 24,600 కోట్ల రూపాయల రుణాలను సేకరించగా, జియో 18 బ్యాంకుల నుంచి మరో 2 బిలి యన్ డాలర్లు అంటే 16,400 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది. జియో తన రుణాల ద్వారా దేశంలో 5జి నెట్‌వర్క్




అభివృద్ధికి, మూలధన వ్యయం కోసం వాటిని ఉపయో గించనుంది. మరోవైపు రిలయన్స్ సంస్థ గత కొన్నేళ్ల నుంచి నిధుల సమీకరణ విషయంలో సిండికేటెడ్ రుణ మార్కెట్లో క్రియాశీలకంగా లేదు. ఈ క్రమంలోనే బడా కంపెనీకి రుణా లివ్వడానికి సిండికేట్ మార్కెట్ సానుకూలంగా ఉండడంతో మూలధన వ్యయం కోసం నిధులు సేకరించాలని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఆర్ఐఎల్‌కు రుణాలిచ్చిన 55 విదేశీ బ్యాంకుల్లో బ్యాంకు ఆఫ్ అమెరికా, హెచ్ఎస్‌బిసి, సిటి, ఎస్ఎంబిసి వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలున్నాయి. వీటిలో సుమారు 20తైవాన్ బ్యాంకులున్నాయి. జియో కూడా 5జి వ్యాపారంలో మరింత వేగంగా విస్తరించేందుకు భారీస్థాయిలో ఖర్చు చేస్తోంది. అందుకే కొత్తగా తీసుకున్న రుణాల ద్వారా నెట్‌వర్క్ విస్తరణ, రిటైల్ వ్యాపార వృద్ధిని వాడనున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# రూ.70వేలకు చేరువగా గోల్డ్!

**ముంబై, ఏప్రిల్ 5:** దేశీయ మార్కెట్లలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఈ క్రమంలో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల క్రూడాయిల్ ధరలు పెరగడంతో ఒక్కసారిగా డాలర్ పుంజుకుంది. అలా డాలర్ బలపడడంతో బంగారం స్వల్పంగా తగ్గింది. అయితే మళ్లీ బంగారం ధరలు పెరుగుదలను ప్రారంభించాయి. పెరుగుతున్న ఆర్థిక ఒడుదుడుకుల మధ్య బంగారం ధరలు రికార్డుస్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాము ధర రూ.6,033గా ఉంది. అంటే 10 గ్రాముల ధర రూ.60వేల మార్కును దాటింది. అయితే యేడాది చివరి నాటికి 10 గ్రాముల గోల్డ్ ధర రూ.70వేలకు చేరుకోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోలో 5-10 శాతాన్ని బంగారం కోసం వెచ్చించాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభంతో పాటు బ్యాంకులు కుప్పకూలడంతో ఇన్వెస్టర్లు తమ డబ్బును ప్రధానంగా బంగారం వైపు మళ్లిస్తున్నారు.



దీంతో అమెరికా ఆర్థికం సంక్షోభంలోకి జారుకుంటుందా లేదా అనే అంశాలతో సంబంధం లేకుండా బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఫెడ్ పాలసీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని వారు అంటున్నారు. గతంలోని పరిణామాలను గమనిస్తే వడ్డీరేట్ల పెంపు ఉన్నప్పుడు బంగారం ధరలు సవరణను చూశాయి. అలాగే రేట్ల పెంపు నిలిపివేత లేదా తగ్గించడం వంటి నిర్ణయాలను సెంట్రల్ బ్యాంకులు ప్రకటిస్తున్నప్పుడు గోల్డ్ ధరలు పెరుగుతూ వచ్చాయి. ఈ యేడాది కూడా అదే ధోరణి కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రధాన నగరాల్లో 10 గ్రాములకు 22 క్యారెట్ల బంగారం ధరలను పరిశీలించి నట్లయితే చెన్నైలో రూ.56,010, 24 క్యారెట్లు రూ.61,100, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.55,460, ముంబైలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ. 60.340, బెంగళూరులో 22 క్యారెట్లు రూ.55,360, 24 క్యారెట్లు రూ.60,390, హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విజయవాడలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు రూ.60,340, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.55,310, 24 క్యారెట్లు 60,340 రూపాయలుగా ఉన్నాయి.

# వాణిజ్యం

# సేవల రంగం వృద్ధి మందగమనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఈ యేడాది మార్చిలో సేవల రంగ సూచి వృద్ధి స్వల్పంగా తగ్గింది. ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరిన తర్వాత గత నెలలో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ 57.8 పాయింట్లకు చేరింది. ఫిబ్రవరిలో ఇది 59.4 పాయింట్లుగా నమోదైంది. అయితే సానుకూల డిమాండ్‌తో పాటు కొత్త వ్యాపార ఆర్డర్లు, ఇన్‌పుట్ ఖర్చులున్నప్పటికీ, ఉత్పత్తి ఊపందుకోవడం సేవల పిఎంఐ బలమైన వృద్ధికి కారణమని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. దానివల్ల వరుసగా 20వ నెలలో సేవల రంగం కీలకమైన 50 పాయింట్ల స్థాయి ఎగువనే ఉంది. పిఎంఐ సూచి 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. అంతర్జాతీయంగా భారత సేవలకు ఉన్న డిమాండ్ కారణంగా కొత్త




వ్యాపార ఆర్డర్లు కీలక మద్దతిచ్చాయని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేషన్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. ఇక సేవలరంగంలో ఉద్యోగాలు గత నెలలో నెమ్మదించాయి. నిర్వహణ సామర్థ్యాలపై ఒత్తిడి లేకపోవడం, వృద్ధి నమ్మదించడం వల్ల ఈ రంగంలో నియామక కార్యకలాపాలు తగ్గాయని డి లిమా పేర్కొన్నారు.

## కిరాణా వృద్ధికి అంబానీ కొత్త అస్త్రం..

**ముంబై, ఏప్రిల్ 5:** ఏ వ్యాపారమైనా విజయవంతంగా ముందుకు సాగాలంటే దానిని నడిపించే నాయకుడు సరైనవాడై ఉండాలి. ఈక్రమంలో ఇప్పటికే ఇషా అంబానీ నేతిలో వేగంగా ముందుకు సాగుతున్న రిలయన్స్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యానికిదన్నుగా నిలిచేందుకు మరో ఆయుధం లాంటి నాయకుడిని ముఖేష్ అంబానీ జోడిస్తున్నారు. దేశంలో గుజరాత్‌కు చెందిన అమూల్ బ్రాండ్ పాల వ్యాపారంలో ఎంత ప్రసిద్ధి చెందిందో మనందరికీ తెలిసిందే. దీనిని రిటైల్‌చేస్తున్న గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కి సారథ్యం వహించిన మాజీ ఎండి ఆర్ఎస్ సోధిని రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంబానీ ఎంపిక చేసినట్లు సమాచారం. ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ కిరాణా వ్యాపారంలో పండ్లు, కూరగాయల విభాగంపై సోధీ ఎక్కువగా దృష్టిసారిస్తారని అంతర్గత సమాచారం ప్రకారం తెలుస్తోంది.



అమూల్ బ్రాండ్ విక్రయాలను పెంచడంలో ఆయన 41 యేళ్ల శ్రమించారు. రిలయన్స్ తన సొంత ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్న తరుణంలో ఈ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీనికి ముందు శీతల పానీయాల వ్యాపారంలో కాంపాకోలాను అంబానీ సొంతం చేసుకుంది. ఈ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రంగంలో ప్రఖ్యాత వెటరన్ కోకాకోలా ఇండియా మాజీ ఛైర్మన్ టి కృష్ణకుమార్‌ను కంపెనీ రిలయన్స్ వెంటర్స్ లిమిటెడ్ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నియమించుకుంది.

## రుణాల వ్యాపారంలోకి ఫోన్ పే!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** డిజిటల్ చెల్లింపుల రంగంలో సంచలనాలు సృష్టించిన ఫోన్ పే దానిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తోంది. ఇప్పటికే యుపిఐ పేమెంట్స్ మార్కెట్లో గుర్తింపు పొందిన సంస్థ షాపింగ్ యాప్‌ను ప్రారంభించింది. ఇప్పుడు దేశీయ రుణాల వ్యాపార మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు చూస్తోంది. వ్యాపార విస్తరణ ప్రణాళిల్లో భాగంగా కొత్త క్రెడిట్ మోడల్‌లను పరీక్షించడానికి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలనే ఆలోచనలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ వెల్లడించారు. డిజిటల్ లెండింగ్ విభాగంలో కంపెనీ రానున్న కాలంలో ప్రత్యర్థి పేటిఎంకు పోటీదారుగా నిలిచేందుకు ఈ నిర్ణయం దోహదపడనుంది. దీనికి ముందు కంపెనీ పిన్‌కోడ్ పేరుతో ఇ-కామర్స్ ఆటను ప్రారంభించింది. దేశంలోని డిజిటల్ లెండింగ్ విభాగంలో




అనేక మంది ప్లేయర్లు ఉన్నప్పటికీ, డిమాండ్ కూడా అదే స్థాయిలో అత్యధికంగా ఉందని కంపెనీ గుర్తించింది. డిజిటల్ రుణాల వ్యాపార ప్రయత్నాల కోసం కంపెనీ యేడాది ప్రారంభంలో ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. దేశంలో అత్యుత్తమ ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీగా కొనసాగుతున్న ఫోన్ పే ప్రస్తుతం 12 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిజిటల్ చెల్లింపు సంస్థలు పేటిఎం, భారత్ పే వంటివి ఇప్పటికే కస్టమర్లకు రుణాలను అందిస్తూ వ్యాపారంలో ముందంజలో ఉన్నాయి. పైగా వీటి నుంచి భారీగా ఆదాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇన్నాళ్లుగా ఈ విభాగంలో ఫోన్ పే అడుగుపెట్టకుండా దూరంగా ఉంది. లాభాల బాటలో ప్రయాణించాలని నిర్ణయించిన కంపెనీ రుణ వ్యాపారంలోకి అడుగుపెట్టేందుకు జెస్ట్‌మనీని కొనుగోలుచేసే ఆలోచనపై కసరత్తు చేస్తోంది. జెస్ట్‌మనీ ప్రస్తుతం దేశీయ మార్కెట్లో బై నౌ పే లేటర్ విభాగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14